సండే మాగజైన్ 'గత వారంకోట్లలో వెలుగులు'
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
21-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 142 పేజీలు: 12 వెల: 6.50

37కు పెరిగిన కల్తీ మద్యం మృతులు 5లో

65శాతం రిజర్వేషన్లు రద్దు చేసిన పాట్నా హైకోర్టు

# ప్రజా రాజధానికి ఇక శ్రీకారం



గురువారం ఉద్దండ రాయుని పాలెంలో అమరావతి రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రాంతంలో ప్రణమిల్లిన సిఎం చంద్రబాబు

## అమరావతిలో విస్తృతంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించిన సిఎం చంద్రబాబు

## ఉద్దండరాయునిపాలెంలో నాడు భూమిపూజ జరిగిన చోట సాష్టాంగ నమస్కారం చేసిన సిఎం

## చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన మహిళలు

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతి ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించారు.గత ప్రభుత్వ హయాంలో అమరావతి ప్రాంతంలో ఆగిన నిర్మాణాలను ఆయన పరిశీలించారు.రాజధాని ప్రాంతం ప్రస్తుతం ఎటువంటి అధ్వాన్న పరిస్థితుల్లో ఉందో అడిగి తెలుసుకున్నారు. అమరావతి నిర్మాణాల పరిశీలనలో భాగంగా గురువారం ఆయన ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరారు. తొలుత ఆయన గత ప్రభుత్వ కాలంలో కూల్చివేతకు గురైన శిథిలాలను పరిశీలించారు.అక్కడ నుంచి గతంలో ఉద్దండ రాయుని పాలెంలో ప్రధాని నరేంద్రమోడీ అమరావతి రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని సందర్శించారు. ఆ ప్రదేశంలో ఆయన >>2



గురువారం అసెంబ్లీ ప్రోటెం స్పీకరుగా గోరంట్ల బుచ్చయ్య చౌదరిచేత ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జస్టిస్ నజీర్

# ప్రోటెం స్పీకరుగా గోరంట్ల

## ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ ప్రోటెం స్పీకరుగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణస్వీకారం చేసారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, నిమ్మల రామా నాయుడు, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎస్ రాజు,సుంకర్ విజయ్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి గోరెంట్ల బుచ్చయ్య చౌదరి ఎన్నికయ్యారు.

తెలుగుదేశం ఆవిర్భావం నుంచి రాజకీయాల్లో బుచ్చయ్య కొనసాగుతూ ఏడు సార్లకుపైగా ఎమ్మేల్యేగా విజయం సాధించారు. సీని >>2



## లోక్‌సభ ప్రోటెం స్పీకర్‌గా

# మెహతాబ్

## నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము


**న్యూఢిల్లీ,జూన్ 20:** లోక్‌సభ తాత్కాలిక స్పీకర్‌గా ఒడిశాకు చెందిన సీనియర్ పార్ల మెంటు సభ్యుడు భర్తృహరి మెహతాబ్ నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మెహతాబ్‌ను ప్రోటెం స్పీకర్‌గా నిమమిస్తున్నట్లు నోటిఫికేషన్ జారీచేయడం, ఆ తర్వాత మెహతాబ్‌తో ప్రోటెం స్పీకర్‌గా ప్రమాణం చేయించారు. 18వ లోక్‌సభలో కొత్తగా ఎన్నికయిన పార్లమెంటు సభ్యులతో మెహతాబ్‌ప్రమాణం చేయిస్తారు. అనంతరం జరిగే స్పీకర్, డిప్యూటి స్పీకర్ ఎన్నికలకూడా ఆయన పర్యవేక్షణలోనే జరుగుతాయి. ఈనెల 24నుంచి జులై 3వరకూ జరిగే ప్రత్యేక సమా వేశాలు ఆయన అధ్యక్షతనే జరుగుతాయని అంచనా. ఒడిశాలోని కటక్ నియోజకవర్గం నుంచి వరుసగా ఏడుసార్లు మెహతాబ్ ఎంపిగా ఎన్నికయ్యారు. కొత్త లోక్‌సభలో సభ్యుల ప్రమాణం చేయించేందుకు మెహ తాబ్‌కు సహకరించేందుకు ఛైర్‌పర్సన్ల ప్యానల్‌ను కూడా నియమించారు. కాంగ్రెస్ నేత కె.సురేష్, డిఎంకె నేత టిఆర్‌బాలు, బిజెపి సభ్యులు రాధామోహన్‌సింగ్, ఫగ్గన్ సింగ్‌కులస్తే, టిఎంసి నేత సుదీప్ బందోపా ధ్యాయ్‌లు నియమితులయ్యారు. మెహతాబ్ బిజుజనతాదళ్‌ను వీడి లోక్‌సభ ఎన్నికలకు ముందే బిజెపిలో చేరి >>2

# ఎపి అంటే అమరావతి, పోలవరం

## ● ఆ రెండు సంపద సృష్టి కేంద్రాలు ● ఒక వక్తి మూర్ఖత్వంతో రాష్ట్రానికి తీరని నష్టం ● రాజధాని పనులపై శ్వేతపత్రం విడుదల చేస్తాం ● నాలుగు గంటలు అమరావతిలో పర్యటించిన చంద్రబాబు

**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి అమరావతి, పోలవరం సంపద సృష్టించే కేంద్రాలని, గత పాలకుల మూర్ఖత్వం వల్ల రెండూ విధ్వంసానికి గురయ్యాయని సిఎం చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారాజధాని అమరావతిని అపహాస్యం చేసి విధ్వంసం సృష్టిం చారని చంద్రబాబు అన్నారు. గురువారం అమరా వతి రాజధానిలో సిఎం పర్యటించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన, విధ్వంసాలకు గురైన నిర్మాణాలు, శిథిలాలను పరిశీలించారు. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చిన ఉండవల్లిలోని ప్రజావేదిక శిథిలాలను మొదట పరిశీలించారు. అక్కడి నుంచి బయలుదేరి ఉద్ధండ రాయునిపాలెంలో ప్రధాని మోడీ చేతులమీదుగా నాడు రాజధానికి భూమిపూజ జరిగిన వేదిక వద్ద మోకాళ్లపై సిఎం చంద్రబాబు ప్రణమిల్లారు. అక్కడి నుంచి బయలుదేరి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మించిన గృహాలన పరిశీలించారు. తర్వాత ఆలిండియా సర్వీసెస్ న్యాయమూర్తుల కోసం నిరినమంచిన భవన సముదాయాలను పరిశీలించారు. అనంతరం మంత్రులు నివాస గృహాలు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, నాల్గవ తరగతి ఉద్యోగుల కోసం నిర్మించిన అపార్ట్‌మెంట్లను పరిశీ లించారు. ప్రతి నిర్మాణం లోపలికి వెళ్లి అయా ఫ్లాట్స్ విస్తీర్ణం, ఫ్లాట్‌లో ఉన్న సౌకర్యాలు, డిజైన్ల గురించి అధికారులతో మాట్లాడారు. అనంతరం సీడ్ యాక్సిస్ రోడ్‌లో ఉన్న సిఆర్‌డిఏ భవనం వద్ద మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు మాట్లాడారు.

**ఎ.. అంటే అమరావతి, పి.. అంటే పోలవరం:** రాజధాని కోసం భూమిలిచ్చిన రైతులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని సిఎం చంద్రబాబు అన్నారు. అనేక సవాళ్లను, కేసులను అధిగమించి 1,631 రోజులు ఆందోళనలు చేశాం న్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభుత్వం మారటంతో అభివృద్ధి జరుగుతుందన్న నమ్మంతో రైతులు ఆందోళలను విరమించారన్నారు. రాజధాని కోసం రైతులు చేసిన పోరాటం, భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఎపి అనే పదంలో ఏ అంటే అమరావతి, పి..అంటే పోలవరం అని అన్నారు. అమరావతి ప్రజారాజధాని అని. తెలుగువారికి చిరునామాగా ఉంటుందన్నారు. 5కోట్ల మంది ప్రజలకు దశ, దిశను నిర్దేశిస్తుంద న్నారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గర్వంగా పనులు చేసుకోవచ్చన్నారు. కానీ రాజధానిని జగన్ అతలాకుతలం చేశార న్నారు. దక్షిణ భారతదేశంలో ఎక్కువ నీళ్లు ఉండే నది గోదావరి అన్నారు. పోలవరం నిర్మాణం జరిగి నదులు అనుసంధానం చేస్తే ప్రతిఎకరాలకు నీళ్లివ్వ వచ్చని అన్నారు. విభజన అనంతరం రాజధాని కట్టుకోవటానికి ఆర్థిక తోడ్పాటు, పోలవరం పూర్తి చేసుకునేందుకు కేంద్ర వెసులుబాటు కల్పించింద న్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రక టించి, అమరావతి రాజధానికి ఆర్థికసాయం చేసేం దుకు కేంద్రం ముందుకు వచ్చిందని తెలిపారు.



అమరావతి ప్లాన్ చూపిస్తున్న సిఎం చంద్రబాబు

**పోలవరం-అమరావతి వ్యక్తిగత అంశాలు కాదు:** ప్రజలు 'కూటమి'కి ఏకపక్షంగా ఓట్లు వేశారని, రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద విజయం ఎపుడూ రాలేదన్నారు. ఒక వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి పనికిరాడని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. రాజ >>2



# నేడు యోగా డే

## డాల్‌లేక్ తీరంలో యోగాలో పాల్గొననున్న ప్రధాని మోడీ

**శ్రీనగర్, జూన్ 20:** ప్రపంచ యోగా దినో త్సవం రోజున ప్రధాని నరేంద్రమోడీ జమ్ముకాశ్మీర్‌లోని డాల్ సరస్సు ఒడ్డున ఈసారి యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. సుమారు నాలుగువేలమందికిపైగా ఈ యోగా కార్యక్ర మంలో పాల్గొంటారని అధికారులు చెపుతు న్నారు. జమ్ముకాశ్మీర్‌లోని షేర్ ఇ కాశ్మీర్ ఇంట ర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (ఎస్‌కె ఐసిసి)లో కూడా ఈ కార్యక్రమం ఏర్పాటుచేసారు. మనకోసం, మనసమాజంకోసం యోగా అన్న థీమ్‌తో ఈసారి యోగాడేను నిర్వహిస్తున్నారు. ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ ప్రతి గ్రామ్‌ప్రధాన్‌కు లేఖరాస్తూ క్షేత్రస్థాయిలో ప్రపంచ యోగా కార్యక్రమంలో పాల్గొనేలాచేసి యోగాపట్ల వారిలో అవగాహణ పెంచాలన్నారు. నగరంలో అంతర్జా తీయ యోగా దినోత్సవాన్ని నిర్వహి >>2

# గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం



## సమగ్ర అవగాహనతో ముందుకు..

## ప్రతి శాఖపై అధ్యయనం చేస్తున్నా

## మంచినీటి వ్యవస్థ మరింత బలోపేతం

## అధికారులతో సమీక్షలో డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్ చట్టాలు.రాజ్యాంగ పరంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిర్దేశించిన ప్రతి అంశంపై సమగ్ర అవగాహనతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. పాలనాపరమైన వ్యవహారాలకు తాను కొత్త అయినప్పటికి ప్రతి మంత్రిత్వశాఖపైన అధ్యయనం చేస్తానన్నారు.ఇందుకు అధికారులు సహకరించాల న్నారు. ప్రభుత్వం మంచి చేస్తే ప్రజలు ఎక్కువగా గుర్తుపెట్టుకునేది అధికారులనే అన్నారు. విజయవాడలోని ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో పవన్ అధికారులతో విస్తృత స్ధాయిలో సమావేశాలు నిర్వహించారు.గురువారం ఆయన తన పరిధిలోని మంత్రిత్వశాఖ అధికారులతో పలు అంశాలపై కులంకషంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల దగ్గర తాను విద్యార్ధిగా అన్ని విషయాలు తెలుసు కుంటానన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే ఈ రాష్ట్రమైన సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు.గ్రామాలన్ని కనీస మౌలిక వసతులతో పట్టణాలకు దీటుగా ఉండాలన్నారు. అధికారులతో ఆయన తన ఆలోచనలు పంచు కుంటూ మంచి ప్రణాళికలతో గ్రామీణ వ్యవస్థ పూర్తి స్ధాయిలో అభివృద్ధిచేయాలన్నారు. పంచా యతీరాజ్ చట్టాలు, అదే సందర్భంలో అటవీ చట్టా లపైన ఒక అవగాహన మనకుండాలన్నారు.తనకు వీటిపై జిజ్ఞాస ఎక్కువగానే ఉందన్నారు.గ్రామాల్లో మంచినీటి వ్యవస్థ ఇప్పటికి తగిన స్థితిలో లేదన్నారు. ఈ వ్యవస్థను బలోపేతం చేసే దిశలో మన అడుగులుండాలన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయివేయించి వాటి ద్వారా రక్షిత మంచినీటిని అందించాలన్నారు.అన్ని గ్రామ పంచాయతీలకు అంటే ప్రతి గ్రామానికి,గ్రామానికి మధ్య అనుసంధాన రోడ్లు ఉండాలన్నారు. గ్రామీణరోడ్లుఅభివృద్ధి సక్రమంగా ఉంటేనే >>2



# పోలవరం ప్రాజెక్ట్‌పై శ్వేత పత్రం విడుదల చేస్తాం

## - మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పోలవరంతో సహా అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో భారీ అవినీతి జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల మంత్రిగా నిమ్మల రామానా యుడు ఆరోపించారు.పోలవరంపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు.గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య బాధ్యతలు స్వీకరించారు. కాలువలు డ్రైన్లలో తూటు కాడ తొలగింపు డీసీల్టేషన్ పనులకు సంబంధించిన దస్త్రంపై తొలి సంతకంచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టును పదేళ్లకు వెనక్కి నెట్టిందని ఆరోపించారు సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి క్షేత్ర స్థాయి పర్యటనగా పోలవరం సందర్శించారంటే పోలవరం ప్రాజెక్టుకు ఎంతటి ప్రాధాన్యతను ఇస్తున్నారో తెలుస్తోందని పేర్కొ న్నారు. పోలవరం ప్రాజెక్టులో గత ప్రభుత్వం చేసిన అవినీతిపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తాం. రాష్ట్రంలోని రైతాంగానికి తక్షణ ఉపశ మనం కలిగించేందుకు వీలుగా వివిధ ఏటిగట్లు పటిష్టీకరణ షట్టర్లు గేట్లు వంటివాటి భరమ్మత్తుల నిర్వహణకు అధికారులకు ఆదేశాలిచ్చామని మంత్రి రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలో పోలవరం సహా ఇతర ఎత్తి పోతల పథకాలను ముఖ్యమైన నీటి పారుదల ప్రాజెక్టులు అన్నింటినీ ప్రాధాన్యతా ప్రకారం సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# కేజ్రీవాల్‌కు బెయిలు

## లిక్కర్ స్కాంలో ఢిల్లీ సిఎంకు లక్ష పూచికత్తుతో బెయిలిచ్చిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, జూన్ 20:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ వెకేషన్ కోర్టు బెయిల్ మంజూరుచేసింది. కేజ్రీవాల్ తరపున వాద నలు వినిపించిన న్యాయవాది ఇడి ఈ కేసులో ఆయన దోషి అని చెప్పేందుకు ఎటు వంటి ఆధారాలను చూపించలేక పోయిందని తెలి పారు. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు కావడంతో ఆప్‌శ్రేణుల్లో భారీ ఎత్తున సంబ రాలు పెరిగాయి. శుక్రవారం ఆయన బెయిల్ ఉత్తర్వులు అందాక జైలునుంచి విడుదలవు తారు. లక్షరూపాయల పూచీకత్తుతో బెయిల్ మంజూరుచేస్తున్నట్లు న్యాయ >>2

# మళ్లీ కదిలిన జగన్ ఆస్తుల కేసు



## చార్జిషీట్ల వారీగా పునర్విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్20:** జగన్ అక్రమాస్తుల కేసులపై సిబిఐ కోర్టులో విచారణ మళ్లీ మొదటికొచ్చింది. డిశ్చార్జి పిటీషన్లపై వాదనలు పూర్తికాగా తీర్పు వెలువరించాల్సి ఉండగా సిబిఐ కోర్టు న్యాయమూర్తి బదిలీ అయ్యి వెళ్లిపోయారు. దీంతో డిశ్చార్జ్ పిటిషన్ల విచారన మళ్లీ మొదటికి వచ్చింది. చార్జిషీట్ల వారీగా డిశ్చార్జి పిటీషన్లపై సిబిఐ కోర్టు శుక్రవారం నుంచి విచారణ జరుపనుంది. సిబిఐ, ఇడి కేసుల్లో జగన్ సహా 130 పిటీషన్లు పదేళ్లుగా విచారణ కొనసాగుతోంది. సిబిఐ కోర్టులో పెండింగ్‌లో ఉన్న డిశ్చార్జి పిటీషన్లను పరిష్క రించేందుకు గతంలో గడువు విధించినా ప్రయోజనం లేకపోయింది. జగన్ అక్రమాస్తుల కేసులో పెండింగ్‌లో ఉన్న 130కు పైగా డిశ్చార్జి పిటీషన్లపై వాదనలు పూర్తి అయినా తీర్పు వెలువడలేదు. తీర్పు వెలువరించాల్సిన సమయంలో సిబిఐ కోర్టు న్యాయమూర్తి బదిలీ అయ్యారు. దీంతో డిశ్చార్జి పిటీషన్లపై విచారణ >>2

## పిన్నెల్లి ముందస్తు బెయిల్‌పై

# హైకోర్టు తీర్పు రిజర్వు

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీకి చెందిన మాచర్ల మాజీ ఎంఎల్‌ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం వాదనలు ముగిసాయి.తరువాత తీర్పును రిజర్వు చేసినట్లు న్యాయస్థానం ప్రకటించింది.గత నెలలో పాల్వా యిగేట్ పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి ఇవిఎంలు ధ్వంసం చేయడంతోసహా పలు నేరాలకు పాల్పడ్డా రంటూ పోలీసులు ఇసి ఆదేశాలను అనుసరించి కేసులు నమోదు చేసారు.10 సెక్షన్లతో ఆయనపై కేసులు నమోదు చేసినట్లు ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు.ఈ క్రమంలో పిన్నెల్లిఈ కేసుల్లో తనకుముందస్తు బెయిల్ కావా లంటూ హైకోర్టు ఆశ్రయించారు. ఈ కేసులను విచారించిన హైకోర్టు ఆయా కేసులకు సంబంధించి పిన్నెల్లికి అరెస్ట్‌నుంచి తాత్కాలిక రక్షణను కల్పిస్తూ కొన్ని షరతులతో మధ్యంతర ఆదేశాలు ఇచ్చింది. అయితే తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.గతంలో ఆయనను అరెస్ట్ చేయవద్దంటూ ఇచ్చిన ఉత్తర్వులను తీర్పువెలువడే దాకా కొనసాగించాలని ఆదేశించింది.



చంద్రబాబు అమరావతి పర్యటనలో ఆయనకు తమ సమస్యలను వివరిస్తున్న మహిళలు

# అమరావతి, పోలవరం

>> కీయాలకు పనికిరాని వ్యక్తి, అర్హతలేని వ్యక్తి సిఎం అయితే రాష్ట్రం ఎంత నష్టపోతుందో గత ఐదేళ్లలో చూశామన్నారు. పోలవరం, అమరావతి ప్రాజెక్టులు వ్యక్తిగత అంశానికి సంబంధించినవి కావని, వ్యక్తికి, వర్గానికి, ప్రాంతానికి పరిమితమైనవి కావన్నారు. వాటి ద్వారా సంపద సృష్టి జరిగి ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పెరుగుతాయన్నారు. ప్రజల్ని సాధికారతవైపు నిలబెట్టవచ్చన్నారు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం పూర్తయితే రాయలసీమ రతనాలసీమ అవుతుందన్నారు. గత ప్రభుత్వం పోలవరంను గోదావరిలో కలిపిందన్నారు. పోలవరానికి శాపంగా మారిన వ్యక్తి పట్ల, మూర్ఖత్వం వల్ల ఖర్చుకూడా రెట్టింపు అయ్యిందన్నారు.

**త్వరలో శ్వేతపత్రం విడుదల:**

రాజధానిలో ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయని, పైగా ఇష్టానుసారంగా విధ్వంసం చేశారని సిఎం చంద్రబాబు అన్నారు. పైపులు, ఇసుక దొంగతనం చేయటంతోపాటు రోడ్లను తవ్వుకు పోయారన్నారు. ఒక్క భవనాన్ని కూడా పూర్తిచేయలేదన్నారు. రోడ్ల నిర్మాణాలన్నీ సగంలో ఆగిపోయాయని తెలిపారు. కొన్ని భవనాలు 80శాతానికి పైగా పూర్తయ్యాయని తెలిపారు. ఐఎఎస్, ఐపిఎస్, జడ్జిల భవనాలు, మంత్రుల భవనాలు, గెజిటెడ్ అధికారుల, నాన్ గెజిటెడ్ అధికారుల భవనాల నిర్మాణం ప్రారంభించామన్నారు.

ఆ పనులన్నీ అర్ధాంతరంగా నిలిపేశారన్నారు. శ్వేతపత్రం విడుదలచేసి రాజధాని ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు వివరాలన్నీ చెబుతామని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రజల్లో కూడా గత ప్రభుత్వం విధ్వంసంపై చర్చ జరగాలన్నారు. ఏం చేయాలనే దానిపై అధ్యయనం చేయాల్సి ఉంటుందన్నారు.

**తెలుగుజాతి గర్వంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి:**

తెలుగుజాతి గర్వంగా, గౌరవంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి అని చంద్రబాబు అన్నారు. విశాఖను ఆర్థిక రాజధానిగా, కర్నూలును ఆధునిక నగరంగా తయారుచేయాలనుకున్నామని అన్నారు. కేంద్ర 12 విద్యా సంస్థలను ఇచ్చింది, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, మంగళగిరిలో ఎయిమ్స్, విశాఖలో ఐఐఎం, తాడేపల్లిలో నిట్, ఒంగోలులో ఐఐటి, విజయనగరంలో గిరిజన యూనివర్సిటీ, ఇలా ప్రాంతాల వారీగా నెలకొల్పామన్నారు. కానీ గత ప్రభుత్వం ఏదీ జరగనివ్వలేదన్నారు. ముందుకు సాగనివ్వలేదన్నారు. రాజధానిపై ఇష్టారీతిన బురదజల్లారన్నారు. నిత్యం విష్మప్రచారం చేశారన్నారు. బ్రాండ్ దెబ్బతీయటానికి ప్రయత్నించారన్నారు. ఇన్సైడర్ ట్రేడింగ్ అన్నారనితెలిపారు. స్విస్ ఛాలెంజ్లో మోసం అన్నారని తెలిపారు. సింగపూర్ కన్సార్షియంపైనా విషం చిమ్మి తరిమేశారన్నారు. రాష్ట్రానికి మధ్యలో ఉండేలా ఎక్కడైనా రాజధాని పెట్టండని శివరామకృష్ణ కమిటీ నివేదికలో చెప్పిందన్నారు. దానికి అనుగుణంగానే 12 పార్లమెంట్ స్థానాలు ఒకవైపు, మరో 12 పార్లమెంట్ స్థానాలు ఇంకోవైపు ఉండేలా చూసి గుంటూరు సెంట్రల్గా అమరావతిని రాజధానిగా గుర్తించినట్టు చంద్రబాబుతెలిపారు.

# రాజధానికి ఇక శ్రీకారం

>> ప్రణమిల్లారు. భావోద్వేగంతో మోకాళ్లపై కూర్చొని నమస్కరించారు. గతంలో అక్కడ సేకరించిన మట్టికి పూజలు చేశారు. రాజధాని ప్రాంతంలో సీఎం హోదాలో పర్యటనకు వచ్చిన క్రమంలో పెద్దఎత్తున అమరావతి ప్రాంత రైతులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. జై చంద్రన్న, జై చంద్రబాబు, జై అమరావతి అంటూ నినాదాలతో మారు మోగించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు, అసంపూర్తిగా మిగిలిన అఖిల భారత సర్వీసు అధికారులు, మంత్రులు, న్యాయమూర్తులు గృహసముదాయాలను చంద్రబాబు పరిశీలించారు. సిఎం చంద్రబాబును అనుసరించి పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు దూళిపాళ్ల నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. అమరావతి ప్రాంతంలో పర్యటన సందర్భంగా రాజధాని శంకుస్థాపన ప్రాంతానికి వెళ్లిన చంద్రబాబు ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు. గొప్ప సంకల్పంతో నిర్మించ తలపెట్టిన అతిరథ, మహారథులను ఆహ్వానించిన చోట ప్రస్తుతం పాడుబడిన ప్రాంతంగా మారిన పరిస్థితిని చూసానన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన మట్టి భద్రపరిచిన ప్రాంతంలో ఆయన మోకరిల్లారు. ప్రజలందరికి వందనం చేశారు. అభివృద్ధికి చిరునామా నిలవాల్సిన ప్రాంతం, దారుణ పరిస్థితుల్లో ఉండటంపై తీవ్ర ఆవేదన వ్యక్తమైంది. అనంతరం శంకు స్థాపన జరిగిన చోటుకు వెళ్లి శిలా ఫలకాలను పరిశీలించారు. సిఎం చంద్రబాబు అమరావతి ప్రాంత పర్యటనకు వస్తున్నారని తెలియడంతో పెద్ద సంఖ్యలో మహిళలు, రైతులు ఆయనకు స్వాగతం చెప్పారు. పలు అంశాలను ఆయనకు వివరించారు. మహిళా రైతులకు ఈ సందర్భంగా చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. మీ సుదీర్ఘ ఉద్యమ ఫలితమే తిరిగి ప్రజా రాజధానిని నిర్మించుకుంటున్నామన్నారు.

# గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం

>> కదా రవాణా సదుపాయం మెరుగుపడుతుంది. తగినట్లు దారులు లేనందునే ఇంకా పేద ప్రజలు తమ కుటుంబాల్లో వైద్య అవసరతలున్న వారిని మంచాలపైన, ఇతర రీతుల్లో మోసుకుని వస్తున్నారన్నారు. ఇంకా శివారు గ్రామాలకు తగిన రహదారి లేదు. గ్రామాల్లో విద్యుత్తు సరఫరా వ్యవస్థ బాగుండాలన్నారు. గ్రామాలోల నూతన టెక్నాలజీ. అంతర్జాల వ్యవస్థలు మెరుగైన స్థితిలో ఉండాలన్నారు. మనం చేసే ప్రతిపనిని నిర్దేశిత చట్టాలకు అనుగుణంగా, వాటిని దృష్టిలో ఉంచుకొని పాలన ముందుకు సాగాలని. చట్టాల స్ఫూర్తిని అందిపుచ్చుకొని పనిచేద్దామన్నారు. ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు చోటుండ కూడదన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఉపాధి పనులు పరిధిలో చెల్లింపులు ఆగకూడదన్నారు.

అంతేకాకుండా వివిధ అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండకూడదన్నారు. విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై మరింత ఆసక్తి కలిగించడానికి అధికారులు తగిన విధంగా ప్రదర్శనలు, పోటీలు నిర్వహించాలన్నారు. నేను ఐఎఎస్ అధికారులు, గ్రూప్ సర్వీసుల్లో ఉన్న వారితోనే కాదు, అన్ని స్థాయిల సిబ్బంది కలవిడిగా ఉంటాను. అన్ని అంశాలు తెలుసుకుంటానన్నారు.

# జగన్ ఆస్తుల కేసు

>> మళ్లీ మొదటికి వచ్చింది. గత ఏడాది నవంబరు నుంచి ఒక్కదానిలోనూ తీర్పు వెలువడలేదు. మరోవైపు వైఎస్ జగన్మోహన్రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ ఎందుకు జాప్యం అవుతోందంటూ గతంలో సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ క్రమంలో విచారణ ఎందుకు జాప్యం అవుతుందో కారణాలు చెప్పాలని సిబిఐని ఆదేశించింది. నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది. రాజకీయ కారణాలతో ట్రయల్ ఆలస్యం కాకూడదని ధర్మాసనం పేర్కొంది. అయితే ఆ సమయంలో ట్రయల్ సవ్యంగానే జరుగుతోందని ధర్మాసనానికి సిబిఐ తెలిపింది. సవ్యంగా జరుగుతుందని చెప్పడం కాదని, అఫిడవిట్ ఎందుకు ఫైల్ చేయలేదో చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న వైఎస్ జగన్మోహన్రెడ్డి, విజయసాయిరెడ్డి, ధర్మాన ప్రసాదరావు, మోపిదేవి వెంకటరమణ, గీతారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఐఎఎస్ శ్రీలక్ష్మీ, మాజీ ఐఎఎస్ అధికారులు మన్మోహన్సింగ్, బిపి ఆచార్య, శామ్యూల్, జి.వెంకట్రామిరెడ్డి పలువురు పారిశ్రామికవేత్తలు దాదాపు 130కు పైగా డిశ్చార్జి పిటీషన్లను దాఖలు చేశారు. 2013వ సంవత్సరం నుంచిదాఖలైన డిశ్చార్జి పిటీషన్లపై విచారణ ఇప్పటి వరకు పూర్తి కాలేదు.



గురువారం ఉండవల్లిలో చంద్రబాబును కలిసిన పురందేశ్వరి, బిజెపి ఎంపి, ఎమ్మెల్యేలు

# చంద్రబాబుతో బిజెపి ఎంపి, ఎమ్మెల్యేల భేటీ

**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో ఎపి బిజెపి ఎంపిలు, ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. గురువారం రాత్రి ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో ఆయన్ని కలివారు. సమావేశంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, ఇతర ఎంపీలు, ఎమ్మెల్యేలు చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని చంద్రబాబు సత్కరించారు.

## స్టూడియోల నిర్మాణానికి సహకరిస్తాం: మంత్రి దుర్గేష్

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో చలనచిత్రరంగ అభివృద్ధికి పూర్తి చర్యలను ఒక నిర్మాణాత్మక కార్యచరణతో చేపడుతున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫిశాఖల మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సినిమా స్టూడియోలు. రికార్డింగ్ థియెటర్లు నిర్మించేందుకు ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం అవసరమైన రాయితీలు కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలో చలనచిత్రాల చిత్రీకరణకు మంచి లోకేషన్స్ ఉన్నాయన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కందుల దుర్గేష్ గురువారం తనకు సచివాలయం రెండో బ్లాక్లో కేటాయించిన చాంబర్లో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్కు ధన్యవాదాలు తెలిపారు. ఏపీలో ఎకో టూరిజం. టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం వంటి వాటిని విస్తృతంగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

పర్యాటక ప్రాంతాలుగా విరాజిల్లాల్సిన ప్రాంతాలను గత ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఎవ్వరైన స్టూడియోలు కట్టుకుంటామని ప్రభుత్వ వారికి స్థలం,. ఇతరంశాల్లో సహకరిస్తోందన్నారు.

## ప్రోటెం స్పీకరుగా గోరంట్ల

>> యర్ ఎమ్మెల్యే కావడంతో ఆయనే ప్రొటెం స్పీకరుగా ఎంపికయ్యారు. బుచ్చయ్య ఈ ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవిని లేదా స్పీకరు పదవిని ఆశించారు. అయితే పార్టీ ఆయనకు ఆ అవకాశం ఇవ్వలేదు. సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఆయన ప్రశాంతంగా ఉన్నారు. ఈ నెల21న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో సిఎం చంద్రబాబుతో ఆయన ఎంఎల్ఏల్లో మొట్టమొదటి వారిగా ప్రమాణం చేయిస్తారు.

# నేటి నుంచి అసెంబ్లీ

## రెండు రోజులు సమావేశాలు

**విజయవాడ, జూన్20, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు 21,22 తేదిల్లో జరుగుతున్నాయి. సమావేశాల ప్రారంభం రోజున ఇప్పటికే ప్రోటెం స్పీకరుగా ఎంపికైన బుచ్చయ్య చౌదరి సభను నిర్వహిస్తారు. సభ్యులందరి చేత ఆయన ప్రమాణ స్వీకారం చేయిస్తారు. మొత్తం 175 మంది సభ్యులున్న శాసనసభలో 164 మంది తెలుగుదేశం, జన సేన, బిజెపిలతో కూడిన సభ్యులున్నారు. వైకాంగ్రెస్ పార్టీకి 11 మంది సభ్యులున్నారు. శాసనసభా నిబంధనలను అనుసరించి కనీసం 18మంది ఎంఎల్ఏలుంటేగాని విపక్ష పార్టీలకు ప్రతిపక్షహోదా లభించదు.

అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ప్రతిపక్షహోదా లభించే అవకాశం ఉంది. ఇక సభలో సభ్యుల ప్రమాణ స్వీకారం తరువాత స్పీకరు, డిప్యూటీ స్పీకరు ఎన్నిక జరుగుతుంది. ఇప్పటికే కూటమి స్పీకరు పదవికి అయ్యన్న పాత్రుడిని ప్రకటించింది. డిప్యూటి స్పీకరు అంశం ఈ రాత్రికి తెలవచ్చు. ఈ రెండు పదవులు ఏకగ్రీవంగానే జరుగుతాయి. సంఖ్యాబలం రీత్యా పటిష్టంగా ఉన్న అధికార కూటమి బలపర్చే అభ్యర్థులే స్పీకరు. డిప్యూటీ స్పీకరుగా ఎన్నికయ్యే పూర్తి అవకాశాలున్నాయి.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:20/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 133324
2nd Prize Rs.7000/- 38408
3rd Prize Rs.3500/-
28914 33760 34220 43477 44843
45610 57156 81265 83992 94857
4th Prize Rs.200/-
0927 1127 2521 4819 5224 7306 8103
8849 8917 9414
5th Prize Rs.100/-
0052 0767 1113 1571 2997 3090 6175
7207 8560 9311
6th Prize Rs.50/-
0223 1191 2380 5221 6588 7663 9073
0354 1301 2611 5321 6599 7749 9450
0380 1331 2665 5453 6756 7892 9495
0387 1408 2834 5565 6764 7935 9563
0514 1441 2971 5572 6876 8011 9672
0543 1471 3063 5619 6928 8104 9722
0601 1613 3141 5672 6944 8137 9723
0655 1760 3159 5821 6998 8228 9866
0712 1799 3405 5895 7084 8383 9932
0766 1856 3634 5979 7255 8602 9934
0812 1888 4090 5982 7351 8708
0920 2048 4674 6159 7407 8711
0945 2180 4779 6283 7447 8750
0999 2214 4890 6443 7450 8859
1188 2347 5048 6517 7587 8874

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 316452
2nd Prize Rs.7000/- 03983
3rd Prize Rs.3500/-
19510 20440 22332 30101 38145
46669 55087 75539 90630 99886
4th Prize Rs.200/-
0634 0838 1054 2573 6294 6324 6501
6781 8860 9976
5th Prize Rs.100/-
0892 1640 2569 3029 3356 3667 3733
3911 6886 8575
6th Prize Rs.50/-
0106 1646 2907 4576 6401 7461 8834
0219 1673 2917 4655 6430 7503 8889
0274 1805 2951 4690 6507 7529 8891
0340 1885 2976 4725 6602 7566 9031
0633 1978 3067 4737 6775 7773 9418
0658 2075 3240 4937 6793 7791 9423
0669 2168 3259 5148 6871 8009 9543
0817 2226 3512 5461 6948 8166 9603
0822 2372 3593 5574 7047 8355 9828
0988 2469 3702 5776 7058 8380 9957
0997 2478 3868 5809 7103 8402
1299 2510 3926 5820 7137 8555
1405 2719 3953 5859 7226 8742
1532 2806 3989 5922 7298 8770
1602 2837 4311 6089 7321 8824

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:20/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 452815
2nd Prize Rs.7000/- 16392
3rd Prize Rs.3500/-
32969 35739 35954 51026 51454
58990 76068 79916 81831 85919
4th Prize Rs.200/-
0706 1829 4703 6469 6968 7031 7376
7848 8196 8751
5th Prize Rs.100/-
0833 1923 3265 4561 4575 5640 6507
8416 9769 9872
6th Prize Rs.50/-
0035 1975 3275 4563 6344 8228 9121
0346 1988 3433 5006 6564 8476 9263
0675 2217 3465 5072 6755 8534 9287
0773 2371 3511 5225 6898 8570 9509
0849 2377 3581 5240 6938 8572 9717
0864 2433 3665 5381 6989 8635 9867
0880 2710 3765 5441 7067 8662 9873
0993 2833 3914 5490 7075 8682 9877
1181 2839 3933 5546 7080 8742 9909
1552 3006 3968 5827 7128 8816 9944
1578 3038 4094 5848 7213 8831
1604 3074 4255 5855 7666 8870
1654 3123 4292 5901 7764 8981
1676 3219 4335 5956 7843 9040
1716 3221 4464 6158 8014 9089

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 861348
2nd Prize Rs.7000/- 49315
3rd Prize Rs.3500/-
10973 12349 12839 23515 37372
44002 74584 89840 92800 94747
4th Prize Rs.200/-
0672 1521 1698 2029 2109 5882 6223
6358 6672 9243
5th Prize Rs.100/-
0549 1460 1518 2336 3378 3925 5784
6935 8856 8861
6th Prize Rs.50/-
0151 1864 3215 4677 6076 8141 9233
0168 2105 3326 4709 6228 8266 9241
0360 2167 3519 4738 6417 8278 9330
0620 2199 3667 4868 6444 8516 9338
0774 2321 3725 4923 6977 8535 9359
0918 2650 3893 5097 7047 8601 9715
0959 2680 3998 5156 7060 8656 9731
0982 2774 4009 5200 7090 8792 9902
1108 2815 4010 5506 7384 8877 9938
1166 2844 4102 5526 7468 8885 9948
1462 2893 4190 5682 7524 8998
1499 3001 4215 5812 7849 9014
1541 3050 4329 5902 7895 9052
1598 3055 4394 5981 7917 9080
1800 3203 4632 6019 7924 9180

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:20/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 593169
2nd Prize Rs.7000/- 16705
3rd Prize Rs.3500/-
32666 46175 51238 51559 64615
74194 78522 86918 87084 97251
4th Prize Rs.200/-
2740 3524 3658 4031 4722 4892 5627
6430 7258 9540
5th Prize Rs.100/-
2014 3014 4633 4924 5064 5071 5165
8852 8950 9348
6th Prize Rs.50/-
0006 1588 2875 4522 6013 7513 9003
0014 1692 2996 4531 6060 7514 9028
0152 1706 3069 4568 6237 7530 9036
0371 1851 3091 4821 6580 7583 9229
0419 1920 3207 4909 6714 7729 9245
0594 1934 3254 4925 6754 7865 9461
0611 2027 3324 4948 6755 8201 9527
0766 2131 3331 5110 6853 8346 9654
1142 2181 3361 5304 6854 8417 9872
1182 2262 3637 5390 6920 8543 9878
1189 2399 3778 5525 6945 8565
1229 2472 4009 5678 7030 8753
1457 2496 4022 5723 7199 8820
1533 2549 4468 5772 7418 8957
1542 2697 4504 5835 7469 8985

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 262980
2nd Prize Rs.7000/- 14840
3rd Prize Rs.3500/-
08796 15130 29361 29691 31317
32843 48990 72199 84948 85314
4th Prize Rs.200/-
1598 1739 1980 2578 3200 6644 8257
8713 9534 9573
5th Prize Rs.100/-
0128 1238 2536 3098 3545 4429 6078
6760 7199 9941
6th Prize Rs.50/-
0030 2306 3664 5721 6447 7895 9330
0188 2512 3792 5828 6558 7935 9373
0255 2565 3833 5844 6633 8014 9519
0368 2664 3889 5861 6676 8097 9604
0385 2826 3991 5866 6735 8189 9607
0405 2964 4010 5897 6750 8267 9613
0468 3003 4066 5949 6882 8459 9741
0479 3037 4071 6005 6908 8461 9806
0738 3091 4308 6025 6925 8546 9964
1004 3094 4612 6042 7107 8643 9991
1234 3239 4643 6060 7216 8655
1239 3327 4814 6213 7370 9082
1856 3422 4969 6237 7548 9113
2170 3532 5159 6246 7564 9125
2269 3594 5430 6290 7843 9171

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:20/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 739619
2nd Prize Rs.7000/- 52118
3rd Prize Rs.3500/-
09089 10110 42643 56320 72671
72916 74525 75080 89464 92920
4th Prize Rs.200/-
1942 1957 2727 4373 4997 5781 7782
8354 8417 8699
5th Prize Rs.100/-
0400 1501 3049 3817 4419 4438 4566
6760 8957 9819
6th Prize Rs.50/-
0052 2078 3658 4350 6233 7702 9174
0063 2092 3744 4554 6337 7774 9279
0093 2272 3840 4563 6395 7894 9349
0191 2485 3945 4578 6486 7937 9665
0202 2659 4009 4624 6727 7943 9729
0272 2720 4041 4668 7146 8043 9782
0301 2812 4092 4790 7184 8168 9845
1136 2855 4097 4901 7307 8192 9880
1185 2874 4143 5102 7330 8361 9918
1199 3164 4188 5506 7366 8694 9978
1288 3229 4230 5949 7370 8790
1644 3470 4243 5950 7417 8801
1754 3513 4268 5967 7548 8902
1866 3550 4286 6009 7583 8990
1875 3651 4336 6158 7662 9156

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 173947
2nd Prize Rs.7000/- 98235
3rd Prize Rs.3500/-
08223 09109 28121 31048 34374
36704 47287 50808 89307 97066
4th Prize Rs.200/-
0519 0522 0605 1381 2291 2704 4744
5059 7566 9241
5th Prize Rs.100/-
0737 0975 2186 2317 2671 2683 6407
6922 7504 7630
6th Prize Rs.50/-
0085 1194 3208 4469 6501 7879 9057
0102 1260 3313 4707 6568 7885 9059
0142 1471 3389 4709 6571 7975 9073
0254 1493 3594 4735 6630 8099 9161
0297 1558 3687 4818 6763 8179 9246
0304 1735 3771 4840 6834 8241 9290
0531 2351 3779 5112 6890 8305 9324
0676 2519 3831 5123 6963 8341 9534
0946 2530 3978 5511 7227 8388 9698
0961 2596 4076 5581 7355 8536 9971
0976 2744 4099 5769 7459 8666
1017 2812 4152 5938 7542 8667
1099 2957 4256 6181 7546 8878
1138 3083 4357 6258 7589 8924
1179 3140 4426 6322 7871 9045

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:20/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 924614
2nd Prize Rs.7000/- 45915
3rd Prize Rs.3500/-
17116 17940 33996 48493 55299
55642 58187 60664 90648 92747
4th Prize Rs.200/-
0049 1488 2244 2636 3388 5328 6676
7847 8180 9273
5th Prize Rs.100/-
0260 1830 3074 3448 3664 3958 4322
5150 7097 8015
6th Prize Rs.50/-
0192 1726 2926 4195 6152 7886 9132
0266 1816 2949 4295 6241 7991 9176
0274 1835 3198 4421 6549 8104 9215
0394 2010 3253 4547 6558 8156 9471
0421 2126 3333 4832 6722 8275 9654
0558 2257 3381 5023 6725 8534 9658
0622 2262 3504 5035 6799 8627 9738
0656 2291 3655 5107 6829 8687 9796
1064 2406 3837 5273 7173 8707 9912
1100 2482 3960 5279 7205 8721 9922
1385 2529 4001 5536 7297 8811
1546 2657 4019 5630 7567 8853
1550 2688 4055 5958 7636 8892
1554 2796 4125 5987 7683 8915
1685 2916 4157 6083 7762 9070

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 842765
2nd Prize Rs.7000/- 67390
3rd Prize Rs.3500/-
00015 07112 20642 43363 56200
70975 73590 75265 76461 98487
4th Prize Rs.200/-
2352 3036 3935 4103 5388 5572 5644
8996 9299 9307
5th Prize Rs.100/-
0682 2589 2983 4514 5610 5840 6526
7011 8029 8367
6th Prize Rs.50/-
0034 1606 3538 5233 6809 7675 9172
0291 1616 3549 5349 6840 7765 9200
0353 1864 3555 5438 6951 8012 9263
0400 2008 3798 5587 7072 8014 9395
0433 2014 4032 5606 7136 8334 9513
0603 2027 4091 5656 7146 8588 9533
0635 2234 4124 5832 7168 8611 9701
0741 2399 4643 5887 7221 8631 9766
0777 2476 4674 5935 7272 8749 9802
0812 2832 4713 5948 7422 8791 9878
0967 2977 4726 6090 7443 8861
1046 3059 5012 6236 7548 8950
1090 3365 5146 6479 7551 9048
1283 3372 5157 6696 7659 9067
1551 3391 5213 6746 7670 9143

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:20/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 574501
2nd Prize Rs.7000/- 41547
3rd Prize Rs.3500/-
17557 28529 39713 52120 52687
63515 63816 74918 85103 96647
4th Prize Rs.200/-
2003 5495 5510 6459 6948 7457 8306
8364 8501 9998
5th Prize Rs.100/-
0166 0379 2147 3324 3844 4363 5524
7611 8274 8616
6th Prize Rs.50/-
0113 1050 2453 3949 5700 6730 8717
0342 1075 2510 3979 5716 6858 8764
0370 1195 2578 4164 5734 7119 8852
0395 1393 2579 4236 5907 7304 8920
0429 1411 2738 4290 5935 7536 9195
0500 1507 2983 4393 5972 7589 9511
0569 1603 3002 4669 6183 7690 9518
0607 1652 3352 4842 6237 7700 9533
0644 1855 3357 4907 6259 7934 9735
0716 1894 3591 4988 6341 8056 9770
0731 1914 3704 5088 6365 8073
0822 2186 3736 5094 6479 8278
0840 2238 3803 5163 6540 8325
0876 2252 3837 5176 6579 8586
0926 2363 3933 5505 6602 8674

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 816826
2nd Prize Rs.7000/- 62149
3rd Prize Rs.3500/-
16288 27551 38584 49101 51892
62799 73165 73741 84752 95358
4th Prize Rs.200/-
0100 0151 2198 2928 3584 4261 5973
6558 7840 9295
5th Prize Rs.100/-
0875 0956 1296 1879 3520 5011 5589
7021 8043 9542
6th Prize Rs.50/-
0090 1525 2947 4867 6216 7648 9338
0113 1632 3226 4977 6400 7741 9377
0284 1646 3288 5049 6436 7910 9393
0297 1673 3367 5162 6480 8040 9501
0469 1705 3535 5477 6548 8218 9565
0678 1999 3638 5497 6798 8272 9573
0727 2175 3658 5505 6963 8362 9599
0844 2473 3912 5543 7008 8379 9780
0891 2730 3933 5583 7034 8590 9893
1006 2755 3973 5638 7222 8632 9967
1121 2771 4052 5707 7240 9055
1271 2796 4141 5838 7249 9070
1433 2798 4543 6067 7563 9313
1441 2860 4625 6086 7567 9326
1447 2875 4849 6185 7583 9330

## ముద్రగడ పేరు మార్పుపై ఎపి ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్

**విజయవాడ, జూన్20, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పేరు మార్పుపై ఎపి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ను ఓడించకపోతే తన పేరు మార్చుకుంటానని ఎన్నికల సమయంలో ముద్రగడ సవాల్ విసిరారు. పవన్ గెలిచిన నేపథ్యంలో తన పేరును మార్చుకుంటానని.. గెజిట్దరఖాస్తు పెట్టుకుంటానని తెలిపారు. దరఖాస్తు చేసుకున్నందున పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

# నేడు యోగా డే

>> స్తుండటంతో శ్రీనగర్ యంత్రాంగం మొత్తం అప్రమత్తం అయింది. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్సిన్హా ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా జమ్ముకాశ్మీర్లో పర్యటిస్తుండటంతో భారీ భద్రతా ఏర్పాట్లుచేసారు. లోక్సభ ఎన్నికల సమయంలో ఒకసారి శ్రీనగర్కు వచ్చిన ప్రధాని ఇపుడు రెండోసారి వచ్చినట్లవుతుంది. మూడోసారి బాధ్యతలు స్వీకరించాక మొదటిసారి అవుతుంది. బిజెపి ఈ ఎన్నికల్లో ఐదుస్థానాల్లో రెండు గెలుచుకుంది. ఈ రెండూ కూడా జమ్ము ప్రాంతంలోనే ఉన్నాయి. ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా జమ్ముకాశ్మీర్ పోలీసులు తాత్కాలికంగా రెడ్జోన్గా డిక్లేర్చేసారు. డ్రోన్లు, క్వాడ్కాప్టర్లు ఎగురవేతపై నిషేధం ప్రకటించారు. శుక్రవారం యోగా కార్యక్రమం ముగిసేంతవరకూ ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. దాల్సరస్సు తీరప్రాంతంలోనే ఉన్న కన్వెన్షన్ సెంటర్యోగా కార్యక్రమానికి కేంద్రం కావడం సంతోషంగా ఉందని, 1500 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలుచేయడం సంతోషంగా ఉందని మోడీ చెప్పారు. శ్రీనగర్లోజరిగే యోగా కార్యక్రమంలోనే తాను పాల్గొంటానని మోడీ ప్రకటించారు.

# లోక్సభ ప్రోటెం స్పీకర్గా మెహతాబ్

>> పోటీచేసి మళ్లీగెలిచారు. బిజెడిలో సుదీర్ఘకాలం కొనసాగిన భర్తృహరి ఏడుసార్లు పార్లమెంటుసభ్యునిగా లోక్సభలో వ్యవహరించారు. సీనియర్ పార్లమెంటేరియన్ కావడం ఇటీవలే ఒడిశాలో బిజెపి మంచి ఫలితాలు సాధించి ప్రభుత్వం ఏర్పాటుచేయడం వంటి పరిణామాల క్రమంలో మెహతాబ్ను ప్రొటెం స్పీకర్గా ఎంపికచేయడం కూడా ఆ రాష్ట్రానికి ప్రాధాన్యత నిచ్చినట్లు కనిపిస్తోంది. కాగా లోక్సభ స్పీకర్ ఎన్నిక ఈనెల 26వ తేదీ జరుగుతుంది. కొత్తగా ఎన్నికయిన సభ్యులు 24,25 తేదీల్లో ప్రమాణం చేస్తారు. ప్రొటెమ్స్పీకర్గా మెహతాబ్ నియామకం జరిగినట్లు పార్లమెంటు వ్యవహారాల మంత్రి కిరణ్రిజిజు వెల్లడించారు.

# కేజ్రీవాల్కు బెయిలు

>> మూర్తి ప్రకటించారు. ఈ మొత్తం కేసులో ఇడి ఆమ్ ఆద్మీపార్టీ చీఫ్ను కేంద్రంగా చేసుకుని కేసులో ఇరికించిందని, అందులోనూ ఈ కేసులో అప్రూవర్లుగా మారిన నిందితుల వాంగ్మూలాలను ఆధారంగాచేసుకుని ఇడి ఈకేసును ముందుకు నడిపిందని కేజ్రీవాల్ న్యాయవాది ఆరోపించారు. ముందు నిందితులుగా నమోదయిన వ్యక్తులు తర్వాత అప్రూవర్లుగా మారి సాక్ష్యాలు చెప్పినంత మాత్రాన వారు సాధుపుంగవులు కాలేరని వాదించారు. ఎవరినైతే అరెస్టుచేసారో వారంతా అప్రూవర్లుగా మారితే వారికి బెయిల్ వస్తుందన్న ఆశలు చూపించి కేజ్రీవాల్ పేరును ఛార్జిషీటులో చేర్చారని కేజ్రీవాల్ న్యాయవాది వాదనలు వినిపించారు. అంతేకాకుండా ఈకేసునుంచి వారికి విముక్తి లభిస్తుందన్న హామీ కూడా ఇచ్చారన్నారు. వాదనలు విన్న తర్వాత కోర్టు బెయిల్ తీర్పును రిజర్వుచేసింది. చివరకు గురువారం బెయిల్ మంజూరుచేస్తున్నట్లు న్యాయమూర్తి నియాయ్ బిందు ప్రకటించారు. కొంతమంది నిందితులుగా నమోదయిన వ్యక్తులు ఇచ్చిన వాంగ్మూలాలు కేసు విచారణలో ప్రాసిక్యూషన్ విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సౌత్గ్రూప్నుంచి వందకోట్ల కుంభకోణం జరిగిందనడానికి ఆధారాలు లేవని సాక్ష్యాలు లేవని ఇవన్నీ కేవలం ప్రకటనలు మాత్రమేనని, ఎలాంటి సాక్ష్యాలు లేవని ముఖ్యమంత్రి న్యాయవాది తెలిపారు. అంతే కాకుండా తెలంగాణనుంచి ఈ సౌత్గ్రూప్ లాబీ తీవ్రస్థాయిలోపనిచేసిందని, దేశ రాజధానిలో లిక్కర్ లైసెన్సులు సాధించేందుకు ఈ లాబీ తీవ్రంగాపనిచేసిందని కూడా ఇడి ఆరోపణలు చేసింది. అయితే ఇవి కేవలం ప్రకటనలు మాత్రమేనని వీటిని ఆధారాలుగాచూపించలేకపోయిందని అందుకే బెయిల్ మంజూరుచేసిందని కేజ్రీవాల్ న్యాయవాది మీడియాకు తెలిపారు. బెయిల్ బాండ్పై సంతకంచేసేందుకు 48 గంటలపాటు స్టేవిధించాలని ఇడి న్యాయస్థానాన్ని కోరింది. దీనివల్ల తీర్పుపై హైకోర్టులో సవాల్చేసేందుకు వీలు కలుగుతుందని తెలిపింది. అయినాకూడా ఇడి వాదనను కోర్టు తోసిపుచ్చింది. చివరకు సత్యమే గెలిచిందని ఆప్ మంత్రి అతిషీ పేర్కొన్నారు. ఆప్శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. శుక్రవారం జైలునుంచి విడుదలయ్యే కేజ్రీవాల్ను ర్యాలీగా తీసుకురావాలని ఇప్పటినుంచే ఆప్శ్రేణులు ప్రయత్నాలు ప్రారంభించాయి.

## వారం - వర్జ్యం

తేది : 21-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి ఉ.7.32,
జ్యేష్ఠ, సా.6.18,
వర్జ్యం రా.2.10-3.45,
దు.ఉ.8.20-9.13, 2) మ.12.43-1.36,
శుభ సమయం : ఉ.9.15-9.40,
సా.5.30-6.20
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృషభం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ఆరోగ్య, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**మిథునం:** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. బాకీలు వసూలవుతాయి. పనులలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఋణ బాధలు తొలగుతాయి.

**సింహం:** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. అనుకోని అతిథుల కలయిక ఆహ్వానాలు

**కన్య :** ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**తుల :** వివాహ, ఉద్యోగ యత్నాలలో పురోగతి సాధిస్తారు. ఆర్థిక లాభాలు అందుతాయి.

**వృశ్చికం:** దూరప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సోదరులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించు కుంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ముందంజ వుంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**మకరం:** కొత్త పెట్టుబడులకు అనుకూలమైనకాలం. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** మిత్రుల సహకారంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై ఊరట చెందుతారు. నూతన వస్తు, వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

21-6Pg3exHMNWJQE.qxd:21-6Pg3exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1



## పదవీ విరమణ తరువాత ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రాజీనామా చేయాలి

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వరంగ శాఖల్లో పదవి విరమణ చేసిన తరువాత ఎక్స్‌టెన్షన్‌పై అదే విభాగాల్లో పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారు. వారంతా వెంటనే తమ పదవులకు రాజీనామా చేసివెళ్ళి పోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఆ మేరకు ఆయన అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలుజేసారు. వీరందరిని విధులనుంచి తొలిగించాలని సాధారణ పరిపాలన విభాగం(జీఏడీ) నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి సీఎస్ ఆదేశాలు జారీ చేసారు. ఏయే డిపార్ట్‌మెంట్‌లో పదవి విరమణ తరువాత ఎంత మంది ఉద్యోగులు తిరిగి పనిచేస్తున్నారో వారి జాబితాను తమకు పంపించాలన్నారు. ఆయా ఉద్యోగులు రాజీనామాలు చేసి ఈ నెల 24వ తేదీనాటికి జీఏడీ పంపించాలన్నారు. ఈ రాజీనామాలన్ని వెంటనే ఆమోదించబడతాయని స్పష్టం చేసారు. ఆయా విభాగాల్లో ఎవ్వరైన ఉద్యోగి రిటైర్ అయితే ఎక్స్‌టెన్షన్‌కు సంబంధించిన కొత్త ప్రభుత్వం తరువాత నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇప్పటికే పలు విభాగాల్లో ఎక్స్‌టెన్షన్‌పై ఉన్నతాధికారులు తమకు తాము రాజీనామా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అటువంటి వారిని రాజీనామా చేయాలని ఉత్తర్వులు చేసింది.

## నగరంలో భారీ అగ్ని ప్రమాదం

### 14 ఇండ్లు దగ్ధం, దివ్యాంగ బాలిక మృతి స్పందించిన మంత్రి నారాయణ, బాధితులకు ఆర్థిక సహాయం



**నెల్లూరు క్రైం, జూన్ 20, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని రంగనాయకులపేట రైల్వే గేటు సమీపంలో ఉన్న బర్మా సెల్ గుంట ప్రాంతంలో గురువారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మధ్యాహ్నం సమయంలో ఒక ఇంట్లో ఏర్పడిన మంటలు బాధితులు తేరుకునే లోపే పక్క పక్కన ప్రమాదంలో 14 ఇల్లు అందులోని సామాన్లు పూర్తిగా బుగ్గిపాలైంది. ఈ ప్రమాదంలో అందరూ తప్పించుకోగా 13 ఏళ్ల దివ్యాంగ బాలిక మంటల్లో చిక్కుకుని మరణించింది. ఈ సంఘటనతో బాలిక కుటుంబ సభ్యులతో పాటు స్థానికులకు సైతం విషాదంలో ముంచి వేసింది. మరికొందరు గాయాల పాలయ్యారు. అత్యంత నిరుపేదలు నివసించే ఆ ప్రాంతంలో ఎక్కువగా పూరి గుడిసెలే ఉన్నాయి. అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందనే పూర్తి ఆధారాలు అందలేదు. అయితే ఒక ఇంట్లో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ వల్లనే మంటలు వచ్చి ఇతర ఇళ్లకు ఉంచాయని అధికారులు ప్రాథమిక నివారణకు వచ్చారు. అయితే ఈ అగ్ని ప్రమాదంలో కొన్ని ఇళ్లలో ఉన్న గ్యాస్ సిలిండర్లు పేలాయని, ప్రమాదం మరింత పెరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అగ్ని ప్రమాద సంఘటన సమాచారం అందిన వవెంటనే జిల్లా అగ్ని మాపక సిబ్బంది, నవాబుపేట పోలీస్ స్టేషన్ సిఐ బాబి, ఇతర సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని తీవ్ర స్థాయిలో వ్యాపించిన మంటలను అదుపు లోకి తీసు కొచ్చారు. ఈ అగ్ని ప్రమాద సంఘటనలో ఇళ్లతో పాటు ఇంట్లో ఉన్న ఇతర సామాన్లు, నగదు పూర్తిగా మంటల్లో కాలిపోయి బూడిదపడడంతో బాధితులు కట్టుబట్టలతో మిగలడం అత్యంత బాధాకరం. రోజు కూలీ పనులు చేసుకుని బతికే వారు ఇక్కడ గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. ఒక్కసారిగా ఎగిసి పడిన మంటల వలన ఇంట్లోని వస్తువులను బయటికి తీసుకొచ్చే సమయం లేక తమ కష్టార్జితం మంటలు బూడిదవుతుంటే విషాద వదనంతో నిలబడి చూస్తున్నారు తప్ప ఏమిచేయలేక పోయారు. నెల్లూరు నగరంలో భారీ అగ్ని ప్రమాదంపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో దివ్యాంగురాలు మృతి చెందడం పై నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల్ని అన్ని విధాలా ఆదు కుంటామని మంత్రి నారాయణ తెలిపారు. తక్షణ సహాయం కింద బాధితులకి తన సొంత నిధుల కింద ప్రతి ఇంటికి రూ. 15 వేలు అందచేస్తున్నట్లు నారాయణ ప్రకటించారు. చనిపోయిన దివ్యాంగురాలికి రూ. 50 వేలు అందజేశారు. సంఘటన గురించి తెలుసుకున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ హరినారాయణలు ప్రమాద స్థలంకు చేరుకుని బాధితులను పరామర్శించారు. అనంతరం మంత్రి నారాయణ ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని అబ్దుల్ అజీజ్ బాధిత కుటుం బాలకు అందజేశారు. కలెక్టర్ హరినారాయణ మాట్లాడుతూ అగ్ని ప్రమాద సంఘటన బాధాకరమని, ఈ సంఘటనలో కోల్పోయిన వారికి, మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా త్వరలోనే తగిన సహాయం అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, టిడిపి మహిళా నేత తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి, మామిడాల మధు, ఇక్బాల్, కువ్వారపు బాలాజీ, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## తిరుమల సమాచారం

### ముత్యపుకవచంలో మలయప్ప అభయం



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులైన శ్రీదేవిభూదేవిసమేత మలయప్పకు జరుగుతున్న జ్యేష్టాబిషేకాల్లో గురువారం మధ్యాహ్నం ముత్యపుకవచంలో అమ్మవార్లు స్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం సంపంగి ప్రాకారంలోని కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం, అభిదేయక అబిషేకం నిర్వహించారు. సాయంత్రం ముత్యపు కవచంలో ఉభయనాంచారులతో స్వామివారు దర్శనం ఇచ్చారు. ఏడాదిలో ఒకసారి మాత్రమే ముత్యపుకవచం ధరించి అభయమివ్వడం ప్రాధాన్యత. ఈ కార్యక్రమంలో పెద్దజీయం స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి ,భక్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ఇఒ శ్యామలరావు ఆగ్రహం

### - సంబంధిత ఇన్‌స్పెక్టర్‌కు షోకాజ్ నోటీసు



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ తిరుమలలో భాగంగా పుణ్యక్షేత్రం సప్తగిరులపై పారిశుధ్యం రోజురోజుకూ అధ్వాన్నంగా తయారైందనడానికి స్వయంగా టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు తనిఖీల్లో గుర్తించడం ఆయనకు ఆగ్రహం తెప్పించింది. టిటిడి నూతన ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామల రావు నాలుగురోజులుగా వరుసగా కొండపై సుడిగాలిపర్యటన చేస్తూ అన్ని విభాగాలపై పట్టు పెంచుకుంటున్నారు. గురువారం ఉదయం తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీతో క్యూలైన్లు నారాయణగిరి ఉద్యానవనాల వరకు వ్యాపిస్తే సౌకర్యాలపై, పారివుధ్యంపై క్యూలైన్లను తనిఖీ చేశారు. జెఇఒలు వీర బ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహ కిశోర్,సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, సిపివిర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి తనిఖీల్లో క్యూలైన్లలో ఆధ్వాన్న పారిశుధ్యం కనుగొన్నారు.

షెడ్ల ప్రాంతంలో చెత్తచెదారం పడి అపరిశుభ్రంగా వుండటంతో పారిశుధ్యం లోపించిందని గుర్తించారు. వెంటనే సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు షోకాజ్ నోటీసు జారీచేయాలని ఆదేశించారు. వరుస తనిఖీలతో హడలిపోతున్న క్రిందిస్థాయి సిబ్బంది గురువారం నాటి పరిస్థితితో నెలాఖరులోపు ఎవరిపై వేటు పడుతుందనేది సర్వత్రా ఆందోళనకరంగా మారింది.

## నా సర్వస్వం భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు: సిఎం చంద్రబాబు పోస్ట్

**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు తన సతీమణి నారా భువనేశ్వరికి గురువారం జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'ఎల్లప్పుడూ మద్దతుగా, బలంగా, చీకటి రోజుల్లో కూడా ఎల్లపుడూ నవ్వుతూ ఉంటుంది' అని పేర్కొన్నారు. ప్రజలకుసేవ చేయాలనే నా అభిరుచిని కొనసాగించేందుకు ఎల్లప్పుడూ ఆమెకు 100 శాతం మద్దతు నిస్తానని తెలిపారు. నా సర్వస్వం భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు' అంటూ సిఎం చంద్రబాబు నాయుడు చేసిన పోస్ట్ వైరల్‌గామారింది.

## టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు



**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' బృందం ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు, సేవలు అందిస్తూ, పేదలకు అండగా ఉంటూ ముందుకు సాగుతున్న భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రజలంతా చైతన్యం పొందారని నిజాన్ని గెలిపించారని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో 'నిజం గెలవాలి' కోఆర్డినేటర్, శాసన మండలి సభ్యుడు అనురాధ, కో కోఆర్డినేటర్ వాలంటీర్ల ఇన్‌చార్జి రవి నాయుడు, మీడియా కోఆరినడనేటర్ జస్వంత్ కాసరనేని, టీం సభ్యులు శ్రీధర్, రంజిత్, బాబి, విజయ్, పత్తిపాటి శ్రీనివాస్, ప్రణీత్, వంశీతోపాటు టిడిపి రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి రమణ, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మం చౌదరి, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్య ప్రకాష్ తదితరులున్నారు.

## రెవెన్యూ సేవల్లో ప్రజల భాగస్వామ్యం పెంపొందించి వారికి చేరువ చేస్తాం

### - మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనగాని సత్యప్రసాద్



**విజయవాడ జూన్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రెవెన్యూ శాఖ సేవలు విషయంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి రెవెన్యూ శాఖను మరింత చేరువ చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు అనగాని సత్యప్రనాద్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో వేదపండితుల ఆశీర్వచనాల మధ్య రాష్ట్ర రెవెన్యూ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందించే వివిధ రకాల సేవలను మరింత పారదర్శకంగా అమలు చేసి రాష్ట్ర రెవెన్యూ శాఖను దేశినికే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేయనున్నట్టు తెలిపారు. ప్రస్తుతం భూముల రీసర్వేలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేగాక రెవెన్యూ శాఖలో జవాబు దారీ తనాన్ని పెంపొందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్రం త్వరలో రెవెన్యూ సిబ్బందికి శిక్షణకై ప్రత్యేక అకాడమీని ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. వివిధ రకాల సర్టిఫికెట్లకై ప్రజలు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుంగా నిర్ణీత కాలవ్యవధిలో సర్టిఫికెట్ల జారీకి తగిన కార్యచరణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. భూరికార్డుల్లో ఎవరికి వారు నచ్చిన విధంగా మార్పులు చేర్పులకు అవకాశం లేకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీలో రెవెన్యూ రికార్డుల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కోర్టు కేసుల సమర్ధ నిర్వహణకు అన్లైన్ రెవెన్యూ కోర్టు విధానాన్ని తీసుకు రానున్నట్టు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెవెర్యూ శాఖ ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు సకాలంలో అందించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. అంతకు ముందు రాష్ట్ర ఇంధశాఖ మంత్రి గొట్టి పాటి రవి కుమార్ ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి. సాయిప్రసాద్ అజయ్ జైన్ రెవెన్యూ శాఖకు చెందిన ప్రభాకర్ రెడ్డి స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన రవికుమార్ ఎపి రెవన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇంకా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని మంత్రకి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జులైలో షార్ నుంచి ఎస్ఎస్ఎల్‌వి-డి3 రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), జూన్ 20 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు తక్కువ ఖర్చు, ఎక్కువ ఆదాయం లక్ష్యంగా రూపొందించిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ వచ్చే నెలలో రివ్వున దూసుకెళ్లనుంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇది ఇస్రో రూపొందించిన రాకెట్లలో 6వ రకం రాకెట్. గతంలో రెండుమార్లు ఈ తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. 2022 ఆగస్టులో మొదటి ప్రయోగం విఫలం కాగా, 2023 ఫిబ్రవరిలో జరిగిన రెండవ ప్రయోగం విజయవంతమైంది. అప్పట్లో మూడు ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. ఇప్పుడు మూడవ రాకెట్‌ను అభివృద్ధి కారకంగా నిర్మించారు. ఇకపై కమర్షియల్ రాకెట్లను నిర్మించి ప్రయోగించనున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఎస్ఎస్ఎల్‌వి-డి3 రాకెట్‌ను నిర్మించి సిద్ధంగా ఉంచారు. శ్రీహరికోట నుంచి త్వరలో జరగనున్న రాకెట్ ప్రయోగాలలో ఇది మొదట్లో ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.



ఇస్రో ప్రయోగించనున్న ఎస్ఎస్ఎల్‌వి-డి3 రాకెట్

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పవన్

**అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి ప్రజాక్షేత్రంలో స్థానిక సంస్థల ప్రతినిదిగా, చట్ట సభల సభ్యురాలిగా, గవర్నర్‌గా, మన దేశ రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఎదిగిన క్రమం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ద్రౌపది ముర్ముకు సంపూర్ణ ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇవ్వాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిచెందాలి

### - చంద్రబాబుకు మరింతశక్తిని ప్రసాదించాలని వేడుకున్నా: మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మంచిపరిపాలన సాగించే శక్తిని ప్రసాదించాలని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. గత ఐదేళ్ళలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, కుంటు పడిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రానికి అంతా మంచి జరుగుతుందని అన్నారు. గనులు, ఎక్సైజ్‌శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన తొలిసారిగా కుటుంబంతో కలసి గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## గురుదక్షిణామూర్తికి భక్తిశ్రద్ధలతో పూజలు

### - విశేషసంఖ్యలో హాజరైన భక్తులు



**శ్రీకాళహస్తి,జూన్ 20 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళుకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడషాభిషేకాలు, పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో కర్నాల వీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివార దేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయ దారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతే కాక గురు వారం షోడ షాభిషేకాలు నిర్వ హించారు. ఉద యం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించారు.

## చంద్రన్న పాలనలోనే కార్మికుల సంక్షేమం సాధ్యం

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి - వాసంశెట్టి సుభాష్

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రన్న పాలలోనే కార్మికుల హక్కుక పరిరక్షణ మరియు వారి సంక్షేమం అనేది సాధ్యమవుతుందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ మరియు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రిగా వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం ఉదయం 7.50 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాక్ లో రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ మరియు ఇన్స్యూరెన్సు మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గత ప్రభుత్వంలో హయాంలో అమల్లోవున్న వైయస్సార్ బీమా పథకం పేరును చంద్రన్న బీమా పథకంగా మార్చే ఫైల్ పై తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించి ఇసుక పాలసీ విధానం వల్ల నిర్మాణ రంగం కుదేలు అయిందని ఫలితంగా భవన నిర్మాణ కార్మికులకు పనుల్లేక ఎన్నో సమస్యలను ఎదుర్కోవడం జరిగిందన్నారు. కార్మికుల సంక్షేమం విషమంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు. నవరత్నాల పథకాలు అమలు పేరుతో కార్మికుల సంక్షేమానికి సంబంధించిన 13 రకాల పథకాల అమలును గత ప్రభుత్వం నిలుపుదల చేసిందన్నారు. కార్మిక శాఖకు సెస్సు రూపేణా వచ్చిన రూ.3000 కోట్ల పూర్తిగా పక్కదారి పట్టించడం జరిగిందన్నారు. కార్మిక బీమా పథకం కింద గతంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు హయాంలో రూ.2.55 కోట్ల బీమా సొమ్మును చెల్లిస్తే, గత ప్రభుత్వ హయాంలో కేవలం రూ.1.25 కోట్లను మాత్రమే చెల్లించడం జరిగిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి తిరుపతి మరియు విజయవాడలో వున్న ఈ ఎస్ ఐ ఆసుపత్రులను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, 238 పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నా భర్తీ చేయకుండా ఈ ఎస్ ఐ ఆసుపత్రులను గాలికి వదిలేసిందని విమర్శించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో కూడా గత ప్రభుత్వం పూర్తిగా అశ్రద్ధ వహించిందని, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు తమ ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై ఉన్న గట్టి నమ్మకంతో కార్మిక శాఖ మంత్రి బాధ్యతలు తనకు అప్పగించారని, నమ్మకం ఒమ్ముకాకుండా చేస్తానన్నారు.


**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** INDOSTAR

నమోదిత కార్యాలయం - కార్యాలయం: యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ అవెన్యూ, అంథేరీ ఘట్కోపర్ లింక్ రోడ్, ఛాకలా, అంథేరీ (ఈస్ట్), ముంబై-400093

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా పరిగణించడమైనది.
అందువలన ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇవ్వునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతోసహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే IHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/ అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/రుణఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | కాకినాడ LNLEALAP-12230038950 | తోట అయ్యప్ప వర ప్రసాద్ (రుణగ్రహీత) తోట అనంతలక్ష్మి (సహ-రుణగ్రహీత) | 14-జూన్-2024 | రూ.840529/- (రూపాయలు ఎనిమిది లక్షల నలభై వేల ఐదు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) | ప్రస్తుతం కాకినాడ జిల్లా పూర్వపు తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ప్రాంతం, SRO-బిక్కవోలు బిక్కవోలు మండలం వద్ద ఉన్న S.No.-354/3, బ్లాక్ సం.13, ఇ.సం.13.319 కలిగిన ఆస్తి మొత్తం అదంతా. సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు: మేడిశెట్టి మంగ యొక్క ఇంటి గోడ 20.00 అడుగులు, పడమర: కొప్పిశెట్టి వీర గైకాలు యొక్క ఇంటి గోడ 39.00 అడుగులు, ఉత్తరం: తాళ్ల కాంతం స్థలం, ఇల్లు 39.00 అడుగులు, దక్షిణం: వీధి 21.00 అడుగలు. |

ప్రదేశం : కాకినాడ, A.P.
తేది : 21.06.2024
సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** INDOSTAR

నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, ఛాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

**స్వాధీనతా ప్రకటన (నిబంధన 8(1) మరియు (2))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందుతో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపుయిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీన స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNKKN0HL-02210016026 | 1. నాగేశ్వరరావు తలపంటి 2. నాగమణి తలపంటి | రూ.6,47,678/- (రూపాయలు ఆరులక్షల నలభై ఏడు వేల ఆరువందల డెబ్బై ఎనిమిది మాత్రమే) తేదీ: 17-అక్టోబరు-2022 | 18-06-2024 | భౌతికంగా స్వాధీనం |

ఆస్తి కలిగివున్న వివరాలు : సర్వే నం: 686/11, ఇం.నం.11-26/3, ఇం.నం:1 దగ్గర, వార్డ్ నం: 1, ఎ.వి.నగరం రెవిన్యూ గ్రామం, కె.పెరుమ్మాలపురం గ్రామ పంచాయత్, తొండంగి మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 533448

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNKKN0HL-07190011009 | 1. కన్నయ్య భారతాల 2. జ్యోతి భారతాల | రూ.6,35,874/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల డెబ్బై నాలుగు మాత్రమే) తేదీ: 11-మార్చి-2022 | 18-06-2024 | భౌతికంగా స్వాధీనం |

ఆస్తి కలిగివున్న వివరాలు : ఇం.నం.4-100 దగ్గర సవవరం గ్రామం మరియు గ్రామ పంచాయత్, కాకినాడ గ్రామీణ మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఇండియా, ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి 533005.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేదీ : 21.06.2024
సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

శ్రమతో సంపాదించిన సంపదను అనుభవించడమంత మాధుర్యం మరొకటి లేదు.

-థామస్ జెఫర్‌సన్

# ఆదాయం మత్తులో ప్రభుత్వాలు!

రాజకీయాలకు అతీతంగా మహాత్మాగాంధీని అందరూ గౌరవించేవారే, ఆదరించేవారే, ఆరాధించేవారే. ఆయన జయంతులు, వర్ధంతులు క్రమం తప్పకుండా చేసుకుంటూనే ఉన్నాం. ఆయన ఇచ్చిన సందేశాలను పదేపదే వల్లిస్తూనే ఉంటాం. కానీ మహాత్ముడు జాతికి ఇచ్చిన అమృత సందేశం మద్యనిషేధాన్ని మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. మనం ఆదాయం ఆశలోపడి మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. మానవజాతిని పట్టి పీడిస్తున్న మద్యం రక్కసిని పారద్రోలేవిషయంలో ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. దాదాపు అందరూ ఆతానులోని ముక్కలేనని రుజువు చేసుకుంటున్నారు. మద్యనిషేధం అనేది అధికార పార్టీలో ఉన్నవారిని ఇబ్బందిపెట్టేందుకు ఒక నినాదంగా ఉపయోగించుకుంటున్నారు. ఇలా మద్యనిషేధంపై ప్రజలను కూడగట్టి ఉద్యమం చేసినవారే అధికారంలోకిరాగానే ఏరుదాటాక తెప్పతగలేసినట్లు వ్యవహరిస్తున్నారు. మద్యం అనేది ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయాల్లో ఒకటిగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో సంపూర్ణ మద్యనిషేధం విధించడం సాధ్యం కాదనేది ఆర్థిక నిపుణుల వాదన. అది నిజమే కావొచ్చు. ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యాన్ని ప్రాణాలను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. మద్యంవల్ల జరుగుతున్న కష్టనష్టాలను పరిశీలిస్తే ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలను మనసుపెట్టి చూస్తే ఎంతటి కఠిన దురదృష్టపు పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నామో స్పష్టమవుతుంది. తాజాగా నిన్న బుధవారం తమిళనాడు కల్లకుర్చి జిల్లాలో కరుమాపురం గ్రామంలో కల్తీసారా తాగి ముప్పైఏడు మందికిపైగా మరణించగా మరో నలభైమంది వరకు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అందులో ఇరవైమంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యవర్గాలే వెల్లడిస్తున్నాయి. సారా తాగగానే వాంతులు, విరేచనాలు మొదలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. అధికారికంగా అందిన సమాచారం మేరకు దాదాపు వందమందికిపైగా అస్వస్థతకు గురైనట్లు చెప్తున్నారు. వీరంతా రోజువారీ దినసరి కూలీలే. అందులోనూ మహిళలు కూడా ఉన్నారు. సంఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సిబి సిఐడికి దర్యాప్తునకు ఆదేశించారు. ఇప్పటికీ ఈసారా విక్రయించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనున్న రెండువందల లీటర్ల కల్తీ సారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీలో మోతాదుకు మించి మిథినాల్‌ను వాడడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని ప్రాథమిక దర్యాప్తులో చెప్తున్నారు. గురువారం చెన్నైలో జరిగిన ఆ రాష్ట్ర శాసనసభలో ఈ విషయంపై అధికార విపక్షాల మధ్య వాగ్వివాదాలు చోటు చేసుకొని గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఒక్క తమిళనాడులోనే కాదు తెలుగురాష్ట్రాలతోసహా దేశంలోని అనేక ప్రాంతాల్లో కల్తీ మద్యం, కొన్ని రాష్ట్రాల్లో నిషేధించిన సారా కూడా విజృంభిస్తున్నది. మద్యం కారణంగా భారత్‌లో సంవత్సరానికి రెండు లక్షల అరవై వేల మందికిపైగా అసువులు బాస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐదేళ్ల క్రితమే ప్రకటించింది. ఇక ఈమహమ్మారి కారణంగా రోగాలు, దాని మూలంగా చోటుచేసుకునే రహదారి ప్రమాదాలు, ఆత్మహత్యలు, హత్యలు వంటివాటితో భారతదేశంలో యేటా ఐదు లక్షల మందికిపైగా అసువులు బాస్తున్నారని అంతర్జాతీయ వ్యాధి బారా (జీబీడీఆర్) గతంలోనే వెల్లడించింది. అధికశాతం నేరాలు ఈ మద్యం మత్తులోనే జరుగుతున్నాయి. మానవ సంబంధాలు, మమతానురాగాలను కూడా మద్యం తుంచివేస్తున్నది. మద్యంమత్తులో తల్లిదండ్రులను చంపుతున్న కుమారులు, చివరకు కన్నకూతురిపైనే అత్యాచారానికి, హత్యకు తెగబడుతున్న తండ్రులను చూస్తున్నాం. ఇంకొన్నిసార్లు భార్యపై కసి తీర్చుకునేందుకు సొంత కొడుకులనే నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకువెళ్లి మద్యంమత్తులో గొంతుకోసి మట్టుపెట్టిన సంఘటనలు కూడా జరుగుతున్నాయి. ఆ మధ్య హైదరాబాద్‌లో మరొక కిరాతకుడు మద్యం అలవాటు విడిచిపెట్టమని వేడుకున్నందుకు భార్యనే చంపి మూలనపడి ఉన్న కారులో మూటకట్టిపడేశాడు. వారి ఏకైక కుమార్తె అనాథగా మారిపోయింది. ఒకటికాదు, రెండు కాదు. ఈమద్యం రక్కసివల్ల వేలాది కుటుంబాలు చిద్రమైపోయాయి. ఇంకాపోతున్నాయి. ఇక నేరాల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిపోతున్నది. మహిళలపై అత్యాచారాలకు, హత్యలకు అంతేలేకుండాపోతున్నది. తొంభై శాతంపైగా ఈ నేరాల్లో నిందితులు మద్యం మత్తులో ఉన్నవారే. అంతెందుకు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో దోషులందరూ పూర్తిగా మత్తులోఉన్నవారే. ఇక చాలా రోడ్డుప్రమాదాలకు మూలకారణం మద్యంమత్తేనని చెప్పొచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలం పూర్తి నిషేధం అమలు చేసిన సందర్భంలో నేరాలతోపాటు ప్రమాదాలు కూడా తగ్గినట్లుఅధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా పదిహేనువేల మందికిపైగా ఈ ప్రమాదాల్లో మరణిస్తున్నారు. మరో యాభై, అరవైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. వారిలో కొందరు శాశ్వత వికలాంగులుగా మారి కుటుంబానికి భారమై మంచానికే పరిమితమై జీవచ్ఛవంలా జీవనం సాగిస్తున్నారు. ఇక మద్యంవల్ల మామూలు వ్యాధులే కాదు. ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో లక్షలాది మంది అల్లాడుతున్నారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్ లిక్కరే. ఇదే నిరుపేదల ఆరోగ్యాన్ని కాటేస్తున్నది. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. మద్యంతో చితికిపోతున్న లక్షలాది కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి.

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

శారీరకంగా గానీ, మానసికంగా గానీ, నైతికంగా గానీ, ఆధ్యాత్మికంగా కానీ ఏ విధంగా కూడా బలహీనత పనికిరాదు.



సోక్రటీస్

# ఆధ్యాత్మిక వ్యాయామ ప్రక్రియ 'యోగా'

**యోగా సాధన వలన శారీరక, మానసిక ఆరోగ్యం సమకూరడమే కాకుండా మంచి ఆలోచనలతో ఆరోగ్యవంతమైన ప్రపంచం సాకారం కాగలదు. ముఖ్యంగా బాల్యదశలో ఉన్న విద్యార్థులంతా యోగాభ్యాసం ద్వారా శారీరక పటుత్వాన్ని, మానసిక వికాసాన్ని పెంపొందించుకుని చక్కని ఆరోగ్యంతో విద్యాబుద్ధులు నేర్చుకుని భారతీయ సమాజాన్ని ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దాలి. యోగాను విద్యార్థులందరికీ తప్పని సరిచేయాలి. ఏకాగ్రత వలన బుద్ధి వికసిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. సక్రమంగా ఆలోచించే తత్వం అలవడుతుంది. నేటి ప్రపంచంలో నెలకొన్న అశాంతి, అలజడులకు మూలకారణం మనశ్శాంతి లేకపోవడం, మానసిక ప్రశాంతత పలుసమస్యల పరిష్కారానికి ఉత్తమ మార్గం. యోగా ప్రక్రియ మానసిక ప్రశాంతత చేకూర్చడమే కాకుండా సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు దోహదపడుతుందని చెప్పడంలో అతిశయోక్తిలేదు.**



సుంకవల్లి సత్తిరాజు

క్రమశిక్షణతో శరీరాన్ని, మనసును ఐక్యం చేసే ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక, వ్యాయామ ప్రక్రియ 'యోగా'. శ్వాస, ధ్యాస, ఏకాగ్రత, క్రమశిక్షణ వంటి ముఖ్యమైన అంశాలు యోగాలో ఇమిడి ఉంటాయి. మానసిక ప్రశాంతత వలన శారీరక వ్యాయామం వలన మనిషి ఆరోగ్యవంతుడిగా తయారవుతాడు. శారీరక దృఢత్వం కలిగి ఉన్నా, మానసిక ఆరోగ్యం సరిగా లేకపోతే మనిషి జీవితం సక్రమంగా సాగదు. ఎంత ధనమున్నా, ఆరోగ్యం లేకపోతే దానివలన ఫలితముండదు. అందుకే మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యమని విశదీకరించారు. ఒకవైపు కాలుష్యంతో సతమతమవుతుంటే, మరోవైపు కల్తీ ఆహార పదార్థాలతో ఆరోగ్యం చెడగొట్టుకుంటూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నాం. బిజి జీవితాలతో సరైన నిద్రలేకుండా, పెరిగిన అవసరాలను తీర్చేక్రమంలో పరుగులు పెడుతూ మానసిక ప్రశాంతత కోల్పోయి అనారోగ్యం పాలవుతూ, ఔషధాలతో జీవితాలను నెట్టుకొస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో సంపూర్ణ ఆరోగ్యం కోసం అన్వేషణ సాగించవలసిన అవసరం ఏర్పడింది. ఇలాంటి అన్వేషణలో 'యోగా' మనకు ఆరోగ్య ప్రదాయినిలా అగుపించింది. భారతదేశం ప్రపంచానికందించిన ఒక వరం 'యోగా భ్యాసం'. క్రీ.పూ 2700 సంవత్సరాల నాటి 'యోగా' సుదీర్ఘకాలం ప్రచుర్యానికి నోచుకోలేదు. యోగాను విమర్శించిన వారి నోళ్లు మూతబడ్డాయి. ఎన్నో ప్రయత్నాలతో, ఎన్నో పరిశీలనలతో పరిశోధనలతో భారతీయ యోగా అంతర్జాతీయ హోదా సంపాదించింది. పాశ్చాత్య దేశాలన్నీ యోగా ప్రాధాన్యత గుర్తించాయి. భారతీయ ఆయుర్వేద శాస్త్రాన్ని అవహేళన చేసినవారు, కొవిడ్ సమయంలో పాటించిన నిబంధనలు భారతీయ ఆయుర్వేదానికున్న ప్రాధాన్యతను చాటి చెప్పాయి. నిర్లక్ష్యానికి అవహేళనకు గురైన యోగాభ్యాస ప్రక్రియకూడా కాలక్రమంలో విశేష ప్రాధాన్యత సంతరించుకున్నది. నిష్ణాతులైన వైద్యులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు యోగాను ఆచరిస్తుంటే ఇంకా కొంత మంది యోగా గురించి అపోహలు సృష్టించడం సముచితం కాదు. భారతదేశం పురాతనకాలంలోనే విజ్ఞానంతో వికసించిన దేశం. భౌతిక, గణితం, ఖగోళ రసాయన, జీవశాస్త్రాలను ఆకళింపు చేసుకుని అత్యంత మేధాశక్తితో అలరించింది. కళా, సాంస్కృతిక రంగాల్లో భారతీయులు తమదైన ముద్ర వేసి ప్రశంసనీయమైన పాత్ర పోషించారు. వ్యాయామ విద్యలో భారతీయులు ప్రతిభ అమోఘం. ఆధునిక రూపం సంతరించుకున్న నేటి మానవ ప్రపంచంలో ఎన్నో సౌకర్యాలు పెరిగాయి. ప్రజల జీవన ప్రమాణాలు కూడా గతంతో పోల్చి చూస్తే చాలావరకు మెరుగుగానే కనిపిస్తున్నాయి. అయితే ఇదే సందర్భంలో గతకాలం నాటి జీవనశైలి కాలగర్భంలో కలిసిపోకుండా కాపాడుకోవలసిన బాధ్యత భారతీయుల భుజస్కంధాలపై ఉంది. వర్తమానంలో ఆలోచనలు అపసవ్యంగా మారి అనుచిత, అవాంఛనీయ ధోరణులు మానవ మస్తిష్కాలను పట్టి పీడిస్తున్నాయి. ఆకాశహర్మ్యాల్లో విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడినా, ఎన్నో హోదాలు గడించినా వారు అనుభవించే సుఖసౌఖ్యాల పరదాల వెనుక ఎన్నోకథలు దాగి ఉన్నాయి. కోట్లు గడించినా, మానసిక ప్రశాంతత మృగ్యమైపోయింది. విలాసాలను ఖరీదు పెట్టి కొనవచ్చునేమో కానీ మానసిక ప్రశాంతత మార్కెట్‌లో దొరకే వస్తువు కాదు. ధనమున్నా సుఖం లేని జీవితాలు ఒకవైపు, గుప్పెడు మెతుకులు తిన్నా జీర్ణించుకోలేని




అనారోగ్య పరిస్థితులు మరోవైపు. పేదరికంతో పట్టెడన్నం లేక పరితపించే బాధాతప్త హృదయాలు మరోవైపు. కష్టాలకు కృంగిపోయి, ఆర్థిక బాధలతో అలసిపోయి, మానసికంగా నలిగిపోయే వారికి ఆర్థిక పరిపుష్టి అవసరం. ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నా ఇసుమంత ప్రశాంతత లేకుండా భారంగా గడిపే వారు నేటి వ్యవస్థలో చాలా మందిని చూస్తున్నాం. కాలంతో పరుగెడుతూ సంపాదన కోసం అష్టకష్టాలు పడుతూ ఆరోగ్యాలను చెడగొట్టుకుని, మానసిక ప్రశాంతత కోసం అలమటిస్తూ అన్నీఉన్నా ఏమీలేని అభాగ్యులుగా జీవితాలు నెట్టుకొచ్చే వారు ఎంతో మంది మన కళ్లెదుట కనిపిస్తున్నారు. ప్రజలు శారీరక శ్రమ లేకుండా మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటేనే నిజమైన ఆరోగ్యవంతులుగా చెలామణి కాగలరు. శరీరం, మనసును ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుకోవడంలోనే నిజమైన సౌఖ్యం సిద్ధిస్తుంది. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఆవిర్భవిస్తుంది. అనారోగ్యంతో అలమటించే ప్రజల వలన ఏ దేశమూ అభివృద్ధి చెందలేదు. భారతీయ సాంప్రదాయాల్లోనే ఆరోగ్య సూత్రాలు మిళితమై ఉన్నాయి. వ్యాయామం, శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందిస్తుందనడంలో ఎలాంటి సంశయం లేదు. మనసును, శరీరాన్ని ఒకేచోట కేంద్రీకరించి, అనవసరమైన గందరగోళాన్ని చెరిపేసి, మానసిక ప్రశాంతత చేకూర్చవచ్చనే సత్యాన్ని భారతదేశం 'యోగా' రూపంలో నిరూపించింది. ఆధ్యాత్మిక రూపంలో కనిపించే ఒక అరుదైన, అమూల్యమైన వ్యాయామ ప్రక్రియ యోగా. పూర్వకాలం మునులకు మాత్రమే పరిమితమైన 'యోగా' నేడు ప్రపంచమంతా విస్తరించింది. భారతీయుల ప్రాచీన ఆధ్యాత్మిక వ్యాయామ ప్రక్రియ నేటి ఆధునిక ప్రపంచానికి అత్యంత అవసరమైన ఆరోగ్యనియమంగా మారడం భారతీయులకు గర్వకారణం. నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతీ వ్యక్తి ఏదో ఒక రూపంలో ఔషధాలతో జీవితం నెట్టుకొస్తున్నాడు. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. శారీరక ఆరోగ్యం చెడిపోవడంతోపాటు పలు రకాల మానసిక ఒత్తిళ్లతో యవ్వనంలోనే వృద్ధాప్యం దాపురిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల నుండి కాపాడి శారీరక, మానసిక పటిష్టతకు దోహదం చేస్తూ సహజ సిద్ధమైన ఆరోగ్య ప్రదాయినిగా యోగా అవతరించింది. భారతదేశంలో జన్మించి ప్రపంచమంతటికీ ఆచరణీయంగా మారి విశేష ప్రాచుర్యం పొందిన యోగా అంతర్జాతీయ గుర్తింపు పొందడం, జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం శతాబ్దాల నిర్లక్ష్యానికి గురైన భారతీయ ప్రాచీన ఆరోగ్య ప్రక్రియ యోగాకు దక్కిన అరుదైనగౌరవం. వేలాది సంవత్సరాల చరిత్రగల భారతీయ యోగా ప్రక్రియ కేవలం వ్యాయామ కళ మాత్రమే కాదు. భౌతిక, మానసిక వికాసంతో మేధస్సును వికసింపచేసి పరిపూర్ణమైన జీవన సారాన్ని రంగరించి, ఉన్నతమైన వ్యక్తిత్వంగా మలచడానికి యోగా ఎంతగానో ఉపకరిస్తుంది. విద్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లోను అన్ని రంగాల్లోనూ యోగాను ప్రవేశపెట్టాలి. భారతీయ జీవన విధానంలో సకల ఆరోగ్యప్రదాయినిగా ఒదిగిపోయి, ఆరోగ్యమంటే యోగా అనే తరహాలో ఆరోగ్యానికి పర్యాయరూపం సంతరించుకున్న యోగాను ప్రపంచమంతటా మరింత విస్తరింపచేయాలి. పాశ్చాత్య పోకడలపై మోజు తగ్గించుకుని భారతీయ జీవనశైలిని అలవరచుకోవడం అత్యుత్తమం. యోగా సాధన వలన శారీరక, మానసిక ఆరోగ్యం సమకూరడమే కాకుండా మంచి ఆలోచనలతో ఆరోగ్యవంతమైన ప్రపంచం సాకారం కాగలదు. ముఖ్యంగా బాల్యదశలో ఉన్న విద్యార్థులంతా యోగాభ్యాసం ద్వారా శారీరక పటుత్వాన్ని, మానసిక వికాసాన్ని పెంపొందించుకుని చక్కని ఆరోగ్యంతో విద్యాబుద్ధులు నేర్చుకునిభారతీయసమాజాన్ని ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దాలి. యోగాను విద్యార్థులందరికీ తప్పని సరిచేయాలి. ఏకాగ్రత వలన బుద్ధి వికసిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. సక్రమంగా ఆలోచించే తత్వం అలవడుతుంది. నేటి ప్రపంచంలోనెలకొన్న అశాంతి, అలజడులకు మూలకారణం మనశ్శాంతి లేకపోవడం, మానసిక ప్రశాంతత పలుసమస్యల పరిష్కారానికి ఉత్తమ మార్గం. యోగా ప్రక్రియ మానసిక ప్రశాంతత చేకూర్చడమే కాకుండా సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు దోహదపడుతుందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. •

# యువతపై సోషల్ మీడియా ప్రభావం

**కొలను వెంకటేశ్వర రెడ్డి**

ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వాడకం మన నిత్య జీవితంలో ఒక అవసరంగా ఏర్పడింది. ఈ సోషల్ మీడియా ద్వారా ప్రపంచంలో ఏ మూలన ఏమి జరుగుతున్నా వివిధ అంశాలను, ముఖ్యంగా యువతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు మన కమ్యూనికేషన్, మన అభిప్రాయాన్ని వ్యక్తపరచడానికి, సమాచారాన్ని ప్రతీ ఒక్కరికీ తెలియచేసే అవకాశాలను పెంచుతుంది. కాని కొన్ని సందర్భాల్లో అవి మానసిక ఆరోగ్యానికి కూడా ప్రమాదాన్ని కలిగిస్తాయి. ఇటీవల ఒక కథనం ప్రకారం 2024లో భారతదేశంలో సోషల్ మీడియా వాడకం గణనీయంగా పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా వినియోగంలో భారతదేశంలోనే సుమారు 462 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారు. అనగా దాదాపు 32.2 శాతానికి సమానం. ఈ రోజు మనం యువత మానసిక ఆరోగ్యంపై సోషల్ మీడియా ప్రభావాన్ని, అనుకూలతలను, ప్రతికూల ప్రభావాలను గురించి తెలుసుకుందాం. కమ్యూనికేషన్, కనెక్టివిటీ, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు భారతీయ యువత చదువుల రీత్యా చాలా దూరం ఉన్నప్పటికీ కుటుంబం, స్నేహితులతో కనెక్ట్ అవ్వడానికి సహాయపడతాయి. లింక్డ్‌ఇన్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్‌లో సహాయపడతాయి. ఈ ప్లాట్‌ఫారమ్స్ ద్వారా మనం అధ్యయనం చేస్తున్న రంగంలో అనుభవజ్ఞులైన వారి సలహాలు సూచనలు వారి అభిప్రాయాలు తెలుసుకోవచ్చు. సోషల్ మీడియా విద్యాపరమైన కంటెంట్, ట్యుటోరియల్‌లు, ఆన్‌లైన్ కోర్సులకు సులభమైన ప్రాప్యతను అందిస్తుంది. ఉదాహరణకు యూట్యూబ్ ద్వారా మనకి అవసరమైన కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఒక మంచి వేదిక. విద్యార్థులు అసైన్‌మెంట్‌లు, ప్రాజెక్టులలో సహ



కరించడానికి గూగుల్ క్లాస్‌రూమ్, ఫేస్‌బుక్ గ్రూప్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తారు. తరచుగా గణనీయమైన ఫాలోయింగ్‌లను పొందుతున్నారు. డబ్బు సంపాదన కూడా ఉంది. సామాజిక, రాజకీయ, పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి సోషల్ మీడియా ఒక శక్తివంతమైన సాధనం. భారతీయ యువతలో గణనీయమైన ఫాలోయింగ్ కలిగి ఉన్నాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు యువ వ్యాపారవేత్తలకు ఉత్పత్తులు, సేవలను విక్రయించడానికి మార్కెట్‌ను అందిస్తాయి. లింక్డ్‌ఇన్ వంటి సైట్‌లు, అప్‌వర్క్ వంటి ప్రత్యేక ప్లాట్‌ఫారమ్‌లు యువతకు ఫ్రీలాన్స్‌వర్క్, పనిచేసే అవకాశాలను కనుగొనడంలో సహాయపడతాయి. తోటివారి ఒత్తిడి, పోకడల కారణంగా సోషల్ మీడియా ఫ్యాషన్, జీవనశైలి ఎంపికలు, వ్యక్తిగత ఆకాంక్షలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. సోషల్ మీడియా భారతీయ యువతకు అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ దాని ఉపయోగంతో అనేక ముఖ్యమైన ప్రతికూలతలు, సవాళ్లు కూడా ఉన్నాయి. సోషల్ మీడియాను రోజు మూడు గంటలకన్నా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఆందోళన, డిప్రెషన్ భావాలకు దారితీయవచ్చు. అలాగే ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులవల్ల తీవ్రమైన మానసికక్షోభకి గురవుతున్నారు. సోషల్ మీడియా వాడకం కూడా ఒక వ్యసనంగా మారి రోజువారీ కార్యకలాపాలకు, బాధ్యతలపై ప్రభావితం చూపిస్తుంది. సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడపడం వల్ల విద్యార్థులు చదువులు, ఉద్యోగస్తుల పని, ఇతర ముఖ్యమైన కార్యకలాపాల నుండి దృష్టితగ్గిపోతుంది. తద్వారా వాయిదా వేయడం నిర్లక్ష్యానికి దారితీస్తుంది. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం గోప్యతా ఉల్లంఘనలకుదారి తీయవచ్చు. యువతను లక్ష్యంగా చేసుకుని దొంగతనం, హ్యాకింగ్, ఫిషింగ్ స్కామ్‌లు వంటి సైబర్ నేరాలప్రమాదం ఎక్కువగాఉంది. ఈ మీడియాద్వారా తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతుంది. ఇది అపోహలకు, కొన్నిసార్లు ప్రమాదకరమైన చర్యలకు దారి తీస్తుంది. •

# ప్రజావాక్కు



## సిబ్బంది కొరతతో ప్రమాదాలు

**పశ్చిమ** బెంగాల్‌లోని రంగపాణి రైల్వేస్టేషన్ సమీపంలో మరో ఘోరరైలు ప్రమాదం జరిగినది. డౌన్ కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌నుగూడ్స్ రైలువెనుక నుండిఢీకొట్టడంతో చాలా మంది మరణించారు. భద్రతా ప్రమాణాల పట్ల సరైన శ్రద్ధ, చిత్తశుద్ధి కనపరచడం లేదనడానికి ఈ ప్రమాదం ఒక నిదర్శనం. దీనికి సంబంధించిన అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. గూడ్స్‌రైలు నిర్దేశించిన వేగం కంటే అధిక వేగంతో నడపడానికి ఎందుకు అనుమతించబడినది. అసలు రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పై వెళ్లడానికి బాధ్యులు ఎవరు? మానవ తప్పిదం లేకుండా ప్రమాదాలు జరగవు. లోకోపైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్‌లు దాదాపు ఇరవై వేల పోస్టులు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నట్టు తెలుస్తున్నది. మానవ వనరుల కొరతతో రైలు డ్రైవర్లు ఎక్కువ షిఫ్టుల్లో పనిచేయడానికి దారితీస్తున్నది. ఫలితంగా ఘోరమైనప్రమాదాలు జరుగుతున్నాయి. రైల్వేలోని అన్ని విభాగాల్లో ఖాళీలనువెనువెంటనే శాఖాపరంగానేభర్తీ చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## పొరుగుదేశాలతో మైత్రి అవసరం

**ఒకప్పుడు**అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక అఖండ భారతావనిలో ఒకభాగమే. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు మతపరంగా మనదేశం నుంచి విడిపోయాయి. పొరుగు దేశాలతో మైత్రి చాలా అవసరం. ఎక్కడో ఉన్న అమెరికా, రష్యా దేశాలతో మైత్రితో మెలగి మన పొరుగుదేశాలతో శత్రుత్వం ఎందుకు? మనదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనం. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతునిస్తూ యుద్ధాలకు కారణమవుతుంది. రష్యా, ఉక్రెయిన్‌ను నాశనం చేస్తుంది. అటువంటి దేశాలతో మనకు మైత్రి అవసరమా? పొరుగు దేశాలతో కూడా సయోధ్యగా ఉండాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## ప్రజలపై పన్నుల భారం

**రాష్ట్రంలో** సంక్షేమ పథకాలతో ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయ పార్టీలు పోటాపోటీగా జనాకర్షక పథకాలను ప్రకటించాయి. ఏ ప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి అన్నది నీతి ఆయోగ్ మూల సిద్ధాంతం. అయితే ఈ పథకాల భారం పన్నుల రూపంలో మధ్యతరగతి వారిపై భారం పెరుగు తూపోతోంది.

-కె.నారాయణ, హైదరాబాద్

## వృక్షాలను కాపాడుకోవాలి

**మనిషి** ప్రకృతి వనరులను అడ్డూఅదుపు లేకుండా కొల్లగొడుతున్న వైనంబాధాకరం. మితిమీరిన అభివృద్ధి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. ఈకాలుష్యంవల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం క్షయమవడం, అడవులు క్షీణించడం, వందలాదిగా జంతు, వృక్షజాతులు నశించిపోవడంతోపర్యావరణం హానికరంగా మారుతోంది. తాజాగా 2018 నుంచి2022 వరకు ఈ మూడేళ్లలోదాదాపు 60లక్షలచెట్లు వ్యవసాయభూముల నుంచి అదృశ్యమయ్యాయని శాటిలైట్ మ్యాపింగ్ అధ్యయనం తెలిపింది. అభివృద్ధి పేరుతో సాగిస్తున్న జీవనయానం మనిషిని పతనపుటంచులలో నిలబెట్టింది. వందేళ్లక్రితం భారత భూభాగంలో 40శాతంగా ఉన్న అడవులు క్రమేణా అంతరించిపోతున్నాయి. నరికివేతకు గురవుతున్న వృక్షాలను కాపాడుకోవాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ఆదర్శపాఠశాలల సమస్యలు పరిష్కరించండి

**ఆదర్శ పాఠశాలలు** 164పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఆదర్శ పాఠశాలలు ప్రారంభం 2013 నుండి శాశ్వత సిబ్బందికు సర్వీసు నిబంధనలు లేకపోవడం వలన అనేక న్యాయమైన హక్కులను, ఆర్థిక ప్రయోజనాలను కోల్పోతున్నారు. సర్వీసు ప్రయోజనాలుదీర్ఘకాలికంగా పెండింగ్‌లోఉన్నాయి. ప్రభుత్వం, మంత్రి మండలిలో విద్యావ్యవస్థకు సంబంధించిన అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల అంశాన్ని కూడా చేర్చి సమస్యలకు పరిష్కారం చూపించాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

## పిల్లలను బడిబాట పట్టించాలి

**మన రాష్ట్రంలో** ఇటీవల ప్రారంభమైన బడులలో బడిఈడు వచ్చినా పాఠశాలలో చేరని విద్యార్థులను గుర్తించిఅందరి సహకారంతో వారిని చేర్పించే కార్యక్రమం చాలా అవసరం. కాస్త ఆర్థిక పరిస్థితి బాగున్న కుటుంబాల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోకూడా పరిస్థితులను మెలవించుకొని స్వయం కృషి పట్టుదలతో ఉన్నత ఫలితాలు పొందడం సాధ్యమే. ఉపాధ్యాయుల కొరత లేకుండా బోధనేతర విధులు తగ్గించి విద్యార్థులను తృప్తి చేసే విధంగా బోధన జరగాలి. తరగతిలో క్రమశిక్షణ అధిగమిస్తూ ఏకాగ్రతను భంగపరిచే వారిపై ప్రధానోపాధ్యాయులు చర్య అనివార్యం. ఈ విధంగా కృషి చేస్తే ప్రభుత్వ పాఠశాలలో ఖచ్చితంగా ప్రవేశాలు పెరుగుతాయి. ఆ దిశలో విద్యాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే ఈ లక్ష్యం సాధ్యమే.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

# రాజకీయ పార్టీలకు ఓటు నేర్పిన పాఠాలు

**ఎస్.ఎ.సంపత్ కుమార్**

పార్లమెంట్ ఎన్నికలలో తమకు ఎదురేలేదని విర్రవీగిన పార్టీలకు ఈ ఫలితాలు అనేక గుణపాఠాలు నేర్పాయి. మాకు అన్ని సీట్లు, ఇన్ని సీట్లు అంటూ జబ్బలు చరుచుకున్న పార్టీలకు ఎన్నికల ఫలితాలు దిమ్మతిరిగి షాక్‌ను ఇచ్చాయి. జాతీయ స్థాయిలో, రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఫలితాలు రాజకీయ విశ్లేషకులు, సర్వే సంస్థలు సైతం ఊహించని విధంగా ఫలితాలు వెలువడ్డాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలు విలక్షణమైన తీర్పును ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఓటర్లు తమ పరిణతిని ప్రదర్శించారు. ఎగ్జిట్ పోల్స్ అందించడంలో తమకు ఎదురేలేదని చెప్పుకున్న సర్వే సంస్థలు ఇచ్చిన సర్వేలు తలకిందులయ్యాయి. తమకు సొంతంగా 370 సీట్లు, ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటుతాయని బిజెపి నాయకులు ప్రగల్భాలు పలికారు. ఔర్ ఏక్‌బార్ చార్ సౌ బార్, ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో బిజెపి ఎన్నికల ప్రచారం చేసింది. కానీ బిజెపి కేవలం 241సీట్లు మాత్రమే సాధించింది. ఎన్డీయే 293 సీట్లనే గెలవడం బిజెపి శ్రేణులను దిగ్భ్రాంతికి గురి చేసింది. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 272 సీట్లు అవసరం. కానీ సొంతంగా బిజెపి మెజార్టీ అవసరమైన సీట్లు సాధించలేక చతికిలపబడింది. చివరకు తన మిత్రపక్షాలతో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితిని ప్రజలు కల్పించారు. తమకు ఎదురే లేదని విర్రవీగిన బిజెపికి చెందిన 13 మంది కేంద్రమంత్రులు ఓటమి పాలయ్యారు. 400కుపైగా సీట్లు సాధించాలన్న బిజెపి కలలు కల్లలయ్యాయి. కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా రావని బిజెపి ప్రచారం చేసింది. కానీ కాంగ్రెస్ తన మిత్రపక్షాలతో కలుపుకుని ఇండియా కూటమితో 233 స్థానాలు గెలిచి బిజెపికి షాక్ ఇచ్చింది. పార్లమెంట్‌లో బలమైన ప్రతిపక్షంగా అవతరించింది. 2019 ఎన్నికల్లో ఎన్డీయే 353 గెలుచుకోగా, ప్రస్తుతం 293 స్థానాలకు దిగజారిపోయింది. దీనితో ఎన్డీయే 60స్థానాలను కోల్పోయినట్లయింది. అదే ఇండియా కూటమి 2019లో 91 సీట్లు గెలుచుకోగా, ప్రస్తుతం 233 స్థానాలు సాధించి తన బలాన్ని గణనీయంగా పెంచుకున్నది. గతంతో పోలిస్తే ఇండియా కూటమికి 142 సీట్ల ఆధిక్యం లభించింది. అదే విధంగా రాష్ట్రంలో తన పార్టీ తప్ప వేరే పార్టీలు ఉండకూడదని కెసిఆర్ భావించారు. తాను శాశ్వతంగా తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉంటానని ఆయన భావించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన కెసిఆర్‌కు పార్లమెంట్ ఎన్నికలు శరాఘాతంగా పరిణమించాయి.




రాష్ట్రంలో మరే పార్టీ ఉండకూడదని ఆయన అనుకుంటే ఆయన పార్టీనే లేకుండా చేసే పరిస్థితిని ప్రజలు కల్పించారు. తనపై తీవ్ర విమర్శల దాడి చేస్తున్న రేవంత్‌ను అరెస్టు చేసి జైలుకు పంపిస్తే ఆయనకు రాజకీయ భవిష్యత్తు ఉండదని కెసిఆర్ తలపోశారు. కానీ ఆయనే కెసిఆర్‌ను ఓడించి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవటం విధివిచిత్రం కాదా! రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రెండు జాతీయపార్టీలకు సమానంగా చెరో 8సీట్లను ఇచ్చి ఓటర్లు సమన్యాయం చేశారు. ఈరాష్ట్రానికి తాను మహారాజునని, ఈ రాష్ట్రం తనకు జాగీరు అని, ఈ రాష్ట్రానికి తాను శాశ్వత ముఖ్యమంత్రినని అనుకున్న కెసిఆర్‌కు ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లోసున్నాకు సరిపెట్టారు. పార్లమెంట్ ఎన్నికలతోపాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక, పట్టభద్రులు, ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో బిఆర్ఎస్ సిట్టింగ్ సీట్లు కోల్పోవడంతో బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయారు. ఈ ఓటమితో లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ప్రాతినిధ్యమే లేకుండాపోయింది. నిన్నటివరకు అధికారం చెలాయించిన బిఆర్ఎస్ ఏకంగా ఏడు స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. 14 చోట్ల మూడవ స్థానానికి ఆ పార్టీ పరిమితమైంది. హైదరాబాద్‌లో 4వస్థానానికి ఆ పార్టీ దిగజారిపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్లలో సగంకూడా ఆ పార్టీ తెచ్చుకోలేకపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లలో 37.35 శాతంతో 87.53 లక్షలఓట్లు ఆ పార్టీ సాధించింది. కానీ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో 16.68శాతంతో దాదాపు 36.38లక్షల ఓట్లకే ఆ పార్టీ పరిమితమైంది. కొద్దినెలల వ్యవధిలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ 60శాతం ఓట్లు కోల్పోయింది. పార్లమెంట్‌లో తమ గొంతుకను వినిపించడం కోసం గెలిపించాలని ప్రచారం చేసిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గొంతుకే లేకుండా చేశారు. ఆంధ్రాలో తాను 30 యేళ్ల అధికారంలో కొనసాగుతానని జగన్ ప్రగల్భాలు పలికారు. వైనాట్ 175 అనే నినాదం ఇచ్చారు. తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఆయన నరకం చూపించారు. ప్రతిపక్ష నాయకులపై పగబట్టి వారినందరినీ జైళ్లకు పంపారు. తెలుగుదేశం హయాంలో పనిచేసిన అధికారులను సైతం వదలకుండా వారిపై కక్షసాధింపు చర్యలకు దిగారు. చంద్రబాబును జైలుకు పంపితే ఆ పార్టీ ఖతం అవుతుందని ఆయన భావించారు. కానీ ఈఎన్నికల్లో వైనాట్ 175 అని పలికిన జగన్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారు. కేవలం నాలుగు పార్లమెంట్, 11 అసెంబ్లీ స్థానాల్లో మాత్రమే గెలిపించి అడ్రస్‌లు గల్లంతు చేశారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు వైఎస్ఆర్ పార్టీకి కోలుకోలేని దెబ్బగా పరిణమించింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యమే లేకుండా చేశారు. అయినా తనకే ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తారనే భ్రమలో ఆయన చివరివరకు గడిపారు. కెసిఆర్, జగన్‌ది గురుశిష్యులబంధం. గురుశిష్యులిద్దరూ ఒకేతరహా పాలన చేశారు. ఒకే ఫలితాన్ని పొందారు. ఇప్పుడు వారిని ఓదార్చే వారే కరవయ్యారు. అధికారం ఉన్నదనే అహంభావంతో ఆకాశంలో విహరిస్తున్న నేతలను ప్రజలు నేలపైకి దింపారు. ఎంత ఎత్తుకు ఎగిరినా చివరకు నేలపైకి దిగాలనే సత్యాన్ని ప్రజలు ఓటు ద్వారా గుర్తు చేశారు. •

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

21-6pg5.qxd:21-6pg5.qxd 1/1/02 5:47 AM Page 1



# 37కు పెరిగిన కల్తీమద్యం మృతులు

## 55 మందికి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స

## మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం

## ఇద్దరు మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు: సిఎం స్టాలిన్



**చెన్నై,జూన్ 20:** రాష్ట్రంలోని కాళ్లకురిచి జిల్లాలో కల్తీమద్యం సేవించడంద్వారా మృతిచెందిన వారి సంఖ్య 37కి పెరిగింది. వీరుకాకుండా మరో 55 మందిపరిస్థితి విషమించడంతో వారంతా ఆసుపత్రుల్లో చికిత్సలుపొందుతున్నారు. వారిలో 18 మందిని పుదుచ్చేరిలోని జిప్‌మర్‌కు తరలించగా మరో ఆరుగురిని సేలమ్‌లోని వైద్య కళాశాలకు తరలించారు. బాధితుల్లో ఎక్కువ శాతం కరుణాపురం ప్రాంతానికి చెందినవారు. తన కొడుకు తీవ్రంగా కడుపునొప్పి వస్తోందని చెప్పాడని, కళ్లుతెరవడానికి కూడా కష్టంగానే కనిపించాడని సారాసేవించినట్లు చెప్పాడన్నది. తొలుత ఆసుపత్రిలో చేర్చుకోడానికి నిరాకరించారని, తాగి ఉన్నందున కష్టం అవుతుందన్నారని ఆమె వాపోయింది. రాష్ట్రప్రభుత్వం అన్ని మద్యం షాపులను మూసేయించాలని ఆమెడిమాండ్‌చేసింది. ఈకల్తీ సారాకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసారు. కల్తీమద్యం వల్లనే ఈ మరణాలు సంభవించినట్లు కూడా సీనియర్‌పోలీసు అధికారి ధృవీకరించారు. అయితే మృతులు కచ్చితంగా ఏది సేవించారనేది కూడా నిర్ధారణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు వ్యక్తులు సరఫరాచేసిన కల్తీ సరుకును సేవించడంవల్లనే మృతిచెందినట్లు సీనియర్ అదికారి తెలిపారు. ప్యాకెట్లలో ఉన్న సారాను 26 మంది వ్యక్తులు సేవించారని రాష్ట్రప్రభుత్వం ప్రకటన జారీచేసింది. ఈప్యాకెట్లలో విషపూరితమైన మెథనాల్ ఉందని నిర్ధారించింది. రాష్ట్రప్రభుత్వం జిల్లా పోలీస్ చీఫ్ సమయ్‌సింగ్‌మీనాను సస్పెండ్‌చేసి ఆతని స్థానంలో రజత్ చతుర్వేదిని నియమించింది. కలెక్టర్ శ్రావణ్ జతావత్ స్థానంలో ఎంఎస్‌ప్రశాంత్‌ను నియమించారు. మధ్యనిషేధ విబాగంలో ఉన్న డిఎస్‌పి ర్యాంకు అధికారి, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, అనేకమంది ఎస్ఐలను కూడా సస్పెండ్‌చేసారు. ఈ కేసు దర్యాప్తును రాష్ట్రప్రభుత్వం సిబిసిఐడికి అప్పగించింది. నిందితులను అరెస్టుచేసారని, అధికారులపైనా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం స్టాలిన్ వెల్లడించారు. మొత్తం ఈ కేసులో కీలక వ్యక్తుల ప్రమేయంపైనా దర్యాప్తుచేస్తామని ప్రజలు కూడా ఇలాంటి వ్యక్తుల ఆచూకీ తెలియజేయాలని చెప్పారు. ఆరోగ్యమంత్రి మాసుబ్రహ్మణియమ్‌ను కాళ్లకురిచికి వెళ్లి వారికి తక్షణ వైద్యసాయం అందేటట్లు చూడాలన్నారు. అలాగే రిటైర్డ్ జడ్జి జస్టిస్ బి గోకుల్‌దాస్ అధ్యక్ష తన విచారణ కమిటీని కూడా నియమించారు. మృతుల కుటుంబాలకు పది లక్షలచొప్పున పరిహారం కూడా ప్రకటించారు. అక్రమ బ్రూవరీలు, అక్రమంగా మెథనాల్ విక్రయిస్తున్న వారిని అందరినీ అరెస్టుచేయాలని, ఈ విషపూరిత రసాయనాన్ని ధ్వంసంచేయాలని ఆదేశించారు. గత ఏడాది కూడా ఇలాగే కల్తీమద్యం సేవించి 22 మంది చనిపోయారు.

ఎఐఎడిఎంకె చీఫ్ ప్రతిపక్ష నేత ఎడప్పాడి కె పళనిసామి మాట్లాడుతూ డిఎంకె ప్రభుత్వం అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టలేకపోయిందని, అందువల్లనే సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని మండిపడ్డారు. మెథనాల్ విషపూరిత రసాయనం కాదన్నంత కాలం ఇలాగే జరుగుతుంటాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర బిజెపి చీఫ్ అన్నామలై మాట్లాడుతూ గత ఏడాది 22 మంది చనిపోయిన తర్వాత కూడా రాష్ట్రప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదని అన్నారు. రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేస్తూ ప్రభుత్వం అక్రమ, కల్తీ మద్యం అరికట్టడంలో పూర్తిస్థాయి చర్యలు చేపట్టలేపోతున్నదని అందుకే కల్తీమద్యం వినియోగం పెరిగిపోయిందని పోస్టుచేసారు. ఈపరిస్థితి ఆందోళన కలిగించే అంశం అని గవర్నర్ అన్నారు.



పశ్చిమ బెంగాల్‌లోని తీస్తాబజార్‌లో భవనాలు మునిగేలా ప్రవహిస్తున్న తీస్తానది వరద ఉధృతి

# 65 శాతం రిజర్వేషన్లు రద్దు

## పాట్నా హైకోర్టు సంచలన తీర్పు



**పాట్నా, జూన్20:** బీహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విద్య, ఉద్యోగ రంగాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను 65 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పాట్నా హైకోర్టు కొట్టివేసింది. ఈ పెంపు రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయస్థానం 65శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ గురువారం సంచలన తీర్పు వెలువరించింది. బీహార్ వ్యాప్తంగా కులగణన చేపట్టి ఆ నివేదికను నితీష్ సర్కార్ గతేడాది నవంబరులో అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. అదే సమయంలో విద్య, ఉద్యోగ రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను పెంచుతూ సవరణ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దాంతో ఎస్సీలు, ఎస్టీలు, ఇతర వెనుకబడిన వర్గాలు, అణగారిన వర్గాల రిజర్వేషన్లు 50 శాతం నుంచి 65 శాతానికి పెరిగాయి. ఇక, ఆర్థికంగా వెనుకబడినవారిని ఉద్దేశించిన 10 శాతం రిజర్వేషన్లు కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75 శాతానికి చేరాయి. ఈ పెంపుతో ఎస్సీలకు 16 నుంచి 20 శాతం, ఎస్టీలకు ఒక శాతం నుంచి రెండు శాతం, ఒబిసి, ఇబిసిలకు కలిపి 30 శాతం ఉన్న రిజర్వేషన్ 43 శాతానికి పెరిగింది. అయితే ఈ పెంపుపై కొన్ని వర్గాల నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. ఈ క్రమంలోనే హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం ఈ యేడాది మార్చిలో తీర్పును రిజర్వు చేసింది. తాజాగా 65 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ గురువారం తుది తీర్పు వెలువరించింది.

# రాజ్‌భవన్‌లో నాకు భద్రత లేదు..

## బెంగాల్ గవర్నర్ సంచలన వ్యాఖ్యలు



**కోల్‌కతా, జూన్20:** పశ్చిమబెంగాల్‌లో గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం మధ్య వివాదం రోజురోజుకీ ముదురుతోంది. రాజ్‌భవన్‌లో ప్రస్తుతమున్న కోల్‌కతా పోలీసులతో తనభద్రతకు ముప్పు ఉందని గవర్నర్ సివి ఆనంద్‌బోస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఇన్‌చార్జి అధికారి, ఆయన బృందం వల్ల నా వ్యక్తిగత భద్రతకు ముప్పు ఉంది. అలా అనడానికి నా దగ్గర ఆధారాలున్నాయి. ఈ విషయంపై ఇప్పటికే నేను సిఎం మమతాబెనర్జీకి సమాచారం ఇచ్చాను. కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు అని బోస్ ఆందోళన వ్యక్తం చేశారు. తన అధికారిక నివాసంలో ఉన్న పోలీస్‌సిబ్బంది తనపై నిఘా ఉంచారంటూ ఇప్పటికే ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. బయటి వ్యక్తుల ప్రభావం వల్ల వారు అలా చేస్తున్నారని గవర్నర్ భావిస్తున్నారు.

ఇదిలా ఉంటే రెండు రోజుల క్రితం రాజ్‌భవన్ పోలీసులపై గవర్నర్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. వారు తక్షణమే అధికారిక నివాస పరిసరాలను విడిచివెళ్లిపోవాలని ఆదేశించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన దాడుల బాధితులతో కలిసి తనను కలిసేందుకు వచ్చిన అసెంబ్లీలో విపక్ష నేత సువేందు అధికారిని పోలీసులు అడ్డుకోవడమే ఇందుకు కారణమని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

దీనిపై సువేందు కలకత్తా హైకోర్టుకు వెళ్లగా, అనుమతి ఉంటే గవర్నర్‌ను కలిసేందుకు వారిని రాజ్‌భవన్‌లోకి పంపాల్సిందేనని కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ వ్యవహారం తర్వాత పోలీసుల తీరుపై గవర్నర్ తీవ్రంగా మండిపడ్డారు. తన ఆదేశాలను వారు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

# బిజెపి గుప్పిట్లో వర్సిటీలున్నంతకాలం లీకేజిలు తప్పవు!: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,జూన్ 20:** దేశంలోని యూనివర్సిటీలన్నింటినీ బిజెపి, వాటి మాతృసంస్థల గుప్పిట్లో ఉన్నంతకాలం ఇలాగే లీకులు జరుగుతుంటాయని ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన వ్యాపం కుంభకోణం ఇపుడు దేశవ్యాప్తంగా విస్తరించిందని, బిజెపి, వాటిమాతృసంస్థల గుప్పిట్లోకి యూనివర్సిటీలన్ని వెళ్లిపోయాయని, అలా కొనసాగుతున్నంతకాలం ఈ కీలకమైన పరీక్షల్లో అవకతవకలు జరుగుతాయన్నారు. విద్యాసంస్థలను భ్రష్టుపట్టించి చెడిపేసాయని వాటి గుప్పిట్లో ఉన్నంతకాలం పేపర్ లీకులు కొనసాగుతూనే ఉంటాయని రాహుల్ పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత ఆశలకు ఈ లీకులు గండికొడుతున్నాయని ఆయన చెపుతూ బిజెపి పాలిత రాష్ట్రాలే ఈ లీకులకు కేంద్రస్థావరాలుగా మారాయన్నారు. ఈవ్యవస్థను ఇపుడు వాళ్లే దేశవ్యాప్తం చేసారని మండిపడ్డారు. వ్యాపం మధ్యప్రదేశ్‌లో జరిగిందని, ఇపుడు ప్రభుత్వం ఈ కుంభకోణాన్ని దేశవ్యాప్తం చేసిందన్నారు. పేపర్ లీకేజిలను అరికట్టలేకపోతుండటం వల్లనే యువత భవిష్యత్తు అంధకారమయం అవుతున్నదన్నారు. నీట్‌ఫలితాలు వెల్లడి అయినప్పటి నుంచి దేశం మొత్తం విద్యార్థుల నిరసనలతో దద్దరిల్లుతోందని, 1500 మంది విద్యార్థులకు ఒకేసారి గ్రేస్‌మార్కులు వచ్చాయని, లెక్కలేనంతమందికి పూర్తిమార్కులు రావడం ఎలా సాధ్యం అయిందంటూ విద్యార్థులు గగ్గోలు చేస్తున్నా కేంద్రానికి పట్టనట్లే ఉందని అన్నారు. నలుగురిని అరెస్టుచేయడంతో వారంతా పేపర్ లీకేజి అయిందని అంగీకరించినా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. దీన్నిబట్టిచూస్తే పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం కూడా రాజీపడినట్లు తెలుస్తోందన్నారు. ఇదిలా ఉంటే నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజిలకు కాంగ్రెస్ మిత్రపక్షం ఆర్జేడిలే బాధ్యులని బిజెపి మీడియా సెల్ చీఫ్ అమిత్ మాలవీయ పేర్కొన్నారు.



# రీల్స్ పిచ్చి పీక్స్..

## యువతి డేంజరస్ స్టంట్!

**పుణె, జూన్ 20:** రీల్స్ కోసం ఓ యువతి ఎత్తయిన భవనం నుంచి వేళాతుండగా.. మరో యువకుడు ఆమె చేతిని పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. టీనేజర్ల చర్యపై నెటిజన్లు మండిపడ్డారు. తక్కువ సమయంలో సోషల్ మీడియాలో ఫేమస్ ఐపోయేందుకు కొందరు ఎంచుకుంటున్న మార్గం రీల్స్. వాటికోసం సాహసాలకు తెగిస్తున్నారు. ప్రమాదరకర స్టంట్లకు పాల్పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అయినప్పటి కొందరిలో మాత్రం మార్పు కొరవడింది. తాజాగా రీల్స్ మోజులో పడిన ఇద్దరు టీనేజర్లు.. వాటి కోసం కిందడేంజరస్ స్టంట్స్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఎత్తయిన భవనం నుంచి ఓ యువతి కిందకు వేలాడుతూ ఉండడం వీడియోలో కనిపిస్తోంది. మరో యువకుడు పై నుంచి ఆమె చేతిని పట్టుకుని ఉన్నాడు. కిందనున్న హైవేపై భారీ వాహనాలు వెళుతున్నాయి. ఏ మాత్రం పట్టుజారినా యువతి ప్రాణాలు గాల్లో కలిసిపోయేవీ. ఈ తతంగాన్ని వారి స్నేహితులు కెమెరాలోలన చిత్రీకరించారు. ఈ ఘటన పుణెలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. టీనేజర్ల చర్యపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పోలీసులు వెంటనే వీరిని అదుపులో తీసుకోవాల్లి అని ఒకరు ... 'ఆలోచన ఉన్న వారు ఇలాంటి సాహసాలకు పాల్పడ్డారు. దీని ద్వారా వారు సమాజానికి ఏం చెప్పాలనుకుంటున్నారు' అని మరొకరు పోస్టు పెట్టారు. రీల్స్ కోసం డేంజరస్ స్టంట్లకు పాల్పడేవారిని అరెస్టు చేయాల్లిఅంటూ కామెంట్లతో మండిపడ్డారు.

# హజ్ యాత్రలో తీరని విషాదం..

## వడదెబ్బతో 90 మంది భారతీయులు మృతి



**న్యూఢిల్లీ, జూన్ 20:** హజ్ తీర్థయాత్ర కోసం ఈ యేడాది వెళ్లిన వారిలో ఇప్పటివరకు 90 మంది భారతీయులు మరణించారని అధికారులు తెలిపారు. వివిధ దేశాల నుంచి వచ్చిన వారిలో ఇప్పటి వరకు వెయ్యికిపైగా మృతి చెందినట్లు సమాచారం. వీటిలో అత్యధిక మరణాలు వడదెబ్బ కారణంగానే జరిగినట్లు వెల్లడించారు. పలువురు భారతీయులు అదృశ్యమైనట్లు గుర్తించారు. వారి ఆచూకీ ఇప్పటివరకు తెలియరాలేదు.

ఈ యేడాది ప్రపంచవ్యాప్తంగా 18.3 లక్షల మంది హజ్ యాత్రకు హాజరయ్యారు. హజ్‌యాత్రలో మృతి చెందిన వారిలో 300 మంది ఈజిప్టు వాసులు ఉన్నారు. మక్కాలో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్‌కు చేరడంతో వృద్ధులు వేడికి తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరయి చనిపోతున్నారు. ఈ యాత్రకు హాజరైన వారిలో 22 దేశాలకు చెందిన 16 లక్షల మంది ఉన్నారని హజ్ నిర్వాహకులు వెల్లడించారు.

వివిధ కారణాలతో చనిపోయిన యాత్రికులు మృతదేహాలను మక్కాలోని అల్ ముయిసెమ్ ఆసుపత్రిలో భద్రపరిచామని, కుటుంబసభ్యులకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. మరోవైపు అదృశ్యమైన వారిని గుర్తించేందుకు చర్యలు చేపట్టామని ఈజిప్టు ప్రభుత్వ యంత్రాంగం తెలిపింది. ఇండోనేషియా, ఇరాన్, సెనెగల్, ట్యూనిషియా, ఇరాక్, కుర్దిష్ ప్రాంతానికి చెందిన వాళ్లు కూడా మృతుల్లో ఉన్నారు.

గతేడాదితో పోలిస్తే ఈ యేడాది మూడు రెట్లు అధికంగా ప్రాణాలు కోల్పోయారు. గతేడాది 240 మరణాలునమోదు కాగా వీరిలో ఇండోనేషియాకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. అసలే ఎడారి ప్రాంతం కావడంతో ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉంటాయని యాత్రికులంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హజ్‌కి వచ్చే యాత్రికులకు సూచిస్తున్నారు. ముస్లింలు హజ్‌యాత్రను ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీవిత కాలంలో ఒకసారైనా ఈ యాత్రకు వెళ్లాలని అనుకుంటారు.

# పుతిన్‌కు కిమ్ రిటర్న్ గిఫ్ట్‌గా శునకాలు!



**ప్యాంగ్‌యాంగ్, జూన్ 20:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ రిటర్న్‌గిఫ్ట్ ఇచ్చారు. అవేమిటో తెలుసా? పంగ్సన్ అనే వేటాడే శనకాలు. ఈ విషయాన్ని ఆ దేశ మీడియా సంస్థ కెసిఎన్ఎ వెల్లడించింది. పుతిన్, కిమ్ కలిసి తెల్లటి శునకాలను చూస్తున్న విడియోను ప్రసారం చేసింది. ఇవి ఉత్తర కొరియాలోని ఉత్తర భాగంలోనే మాత్రమే కనిపిస్తుంటాయి. పుతిన్‌కు శునకాలు అంటే చాలా ఇష్టం. గతంలో కొందరు దేశాధ్యక్షుడు ఆయనకు అరుదైన కుక్కలను బహూకరించిన సందర్భాలున్నాయి. వీరిద్దరిని తిలకించేందుకు ప్యాంగ్‌యాంగ్ వీధుల్లోకి పెద్దఎత్తున జనం తరలి వచ్చారు. ఈ సందర్భంగా పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పుతిన్‌కు 21-గన్ సెల్యూట్‌ను కూడా చేశారు.

ఇక పుతిన్ కూడా కిమ్‌కు రెండో ఆరుస్ లిమోసిన్ కారును బహూకరించారు. గతంలో ఒకటి ఇచ్చిన సంగతి తెలిసిందే. వీటితోపాటు ఒక టీసెట్‌ను కూడా అందజేశారు. ఇరువురు దేశాధినేతలు ఆ కారులో కొద్దిసేపు షికారు చేశారు. కిమ్ వద్ద ఉన్న అరుదైన తెల్ల గుర్రాన్ని కూడా పుతిన్ పరిశీలించారు. ఆరుస్ కారు రెట్రోస్టైల్‌లో తయారుచేసిన సోవియట్ కాలం నాటి జిల్ లిమోసిన్. ఇది రష్యా అధ్యక్షుడి కాన్వాయ్‌లో కూడా ఉంటుంది.

కిమ్‌కు కార్లపై విపరీతమైన వ్యామోహంఉన్న విషయం తెలిసిందే. ఈ యేడాది ఫిబ్రవరిలో కూడా క్రెమ్లిన్ నుంచి ఒక లిమోసిన్‌ను ప్యాంగ్‌యాంగ్‌కు ఇచ్చారు. ఉత్తరకొరియా పాలక కుటుంబం వద్ద బెంజ్, రోల్స్‌రాయిస్ కార్ల కలెక్షన్ ఉంది.

# ఫిలిప్పీన్స్ నేవీపై చైనా దళాలు దాడి

## దక్షిణ చైనా సముద్రంలో గల్వాన్ తరహా ఘటన



**బీజింగ్, జూన్ 20:** ఫిలిప్పీన్స్ దళాల పడవలపై చైనాకు చెందిన కోస్ట్‌గార్డ్ బలగాలు దాడులు చేశాయి. వారి పడవలను కత్తులు, గొడ్డళ్లు, సుత్తులతో ధ్వంసం చేయడానికి యత్నించాయి. ఈ ఘటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. దీనిపై ఫిలిప్పీన్స్ అధికారులు స్పందిస్తూ.. తమ నౌకాదళానికి చెందిన రెండు బోట్లు సెకండ్ థామస్‌షోల్‌కు ఆహారం, ఇతర వస్తువులను తీసుకెళ్తుండగా చైనా దళాలు దాడి చేసినట్లు వెల్లడించారు. బీజింగ్ దళాలు తొలుత ఫిలిప్పీన్స్ దళాలతో వాదనకు దిగి.. అనంతరం ఆ బోట్లలోకి చొరబడ్డాయి. మనీలా పడవల్లో ఉన్న బాక్సుల్లోని ఎం4 రైఫిల్స్‌ను వారు స్వాధీనం చేసుకొన్నారు. వీటితోపాటు అక్కడే ఉన్న నేవిగేషన్ పరికరాలను కూడా సీజ్ చేశారు. ఈ ఘటనలో ఫిలిప్పీన్స్ దళాల్లోని పలువురు గాయపడ్డారు. ఒక సైనికుడి బొటనవేలు తెగిపోయింది. పడవలు ఎటు కదలకుండా చైనా దలాలు చుట్టుముట్టాయి.

ఫిలిప్పీన్స్ ఆర్మీ చీఫ్ జనరల్ రోమియో బ్రౌన్నెర్ జూనియర్ ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ ఘటనపై స్పందిస్తూ.. చైనా దళాలను సముద్రపు దొంగలతో పోల్చారు. 'చైనా కోస్ట్‌గార్డ్ వద్ద పదునైన ఆయుధాలున్నాయి. మా సైనికులు ఒట్టిచేతులతో పోరాడారు. మా ఆయుధాలు, పరికరాలను తక్షణమే తిరిగి ఇవ్వాలి. అంతేకాదు వారు కలిగించిన నష్టానికి పరిహారం చెల్లించాలి' అని డిమాండ్ చేశారు. తమ దళాల సంఖ్య తక్కువగా ఉన్నా.. ధైర్యంగా చైనాపై పోరాడాయని ఆయన కొనియాడారు. యుద్ధాలను నివారించాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు. మరోవైపు చైనా విదేశాంగశాఖ ఈ ఘర్షణపై స్పందించింది. 'చైనా కోస్ట్‌గార్డ్ దళాలు చట్టపరమైన చర్యలు తీసుకొని.. ఫిలిప్పీన్స్ పడవలో అక్రమ ఆయుధ సరఫరాను అడ్డుకొన్నాయి. ఆ దేశ సైనికులపై ప్రత్యక్ష చర్యలు తీసుకోలేదు' అని పేర్కొంది.

కోస్ట్‌గార్డ్ చట్టంలో సరికొత్త నిబంధనను డ్రాగన్ గత శనివారం అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం జల సరిహద్దులను అతిక్రమించిన విదేశీయులను బీజింగ్ బలగాలు 30 నుంచి 60 రోజులపాటు నిర్బంధించే అవకాశాన్ని కల్పించింది. ఈ చట్టం కల్పించిన అధికారాలతోనే చైనా తీర రక్షక సిబ్బంది తాజాగా దాడికి తెగబడినట్లు తెలుస్తోంది. దక్షిణ, తూర్పు చైనా సముద్రాలు తనవేనని బీజింగ్ వాదిస్తోంది. ఇప్పుడు వాటిల్లోకి వచ్చే సమీప దేశాల సిబ్బందిని బంధించేందుకు ఈ చట్టం స్వేచ్ఛ నిచ్చినట్టయింది. ఇటీవలే ఫిలిప్పీన్స్ నౌకను ఢీకొట్టడం గమనార్హం.

# కెనడా ఉగ్రజాబితాలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్!

**టోరోంటో, జూన్ 20:** శక్తివంతమైన రివల్యూషనరీ గార్డ్ కోర్ దళాన్ని ఉగ్రవాద సంస్థ జాబితాలో చేర్చింది. దీనిపై స్పందించింది. ఇరాన్‌లో రివల్యూషనరీ గార్డ్స్ కోర్ దళం అత్యంత శక్తిమంతమైంది. ఆ దేశ రక్షణ,వ్యూహాత్మక కార్యకలాపాల్లో దీని పాత్ర కీలకం. అయితే .. ఈ దళం పనితీరు కెనడా ప్రభుత్వం గుర్రుగా వుంది. తమ దేశ తీవ్రవాద సంస్థ జాబితాలో ఐఆర్‌జీసీని చేర్చింది. దీనిపై ఇరాన్ స్పందించింది. కెనడా చర్యను ఖండిస్తూ.. ఇరాన్ దళం విషయంలో అవివేకంతో ప్రవర్తిస్తోందని మండిపడింది. కెనడా తీసుకున్న ఈ నిర్ణయం ఐఆర్‌జీసీ చట్టనిబద్ధత, శక్తిపై ఎలాంటి ప్రభావం చూపదని విదేశాంగ అధికార ప్రతినిధి నాజర్ కనానీ పేర్కొన్నారు. తెలివి తక్కువ,రాజకీయ ప్రేరిపితమైన కుట్రపూరిత చర్యగా అభివర్ణించారు. ట్రూడో సర్కారు చర్యలపై స్పందించేందుకు టెహ్రాన్‌కు హక్కు ఉందని పునరుద్ఘాటించారు. ఇరాన్ ఐఆర్‌జీసీలో ఖుద్స్ ఫోర్స్ అనే విభాగం విదేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. రివల్యూషనరీ గార్డ్స్ ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తోందని గతంలో పాశ్చాత్య దేశాలు ఆరోపించాయి. దీంతో 2019లోనే అమెరికా ఐఆర్‌జీసీని ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చిన సంగతి తెలిసిందే. తాజాగా కెనడా కూడా ఇలాంటి నిర్ణయం తీసుకొంది.


**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం - కార్యాలయం: యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ అవెన్యూ, అంథేరీ ఘట్కోపర్ లింక్ రోడ్, ఛాకలా, అంథేరీ (ఈస్ట్), ముంబై-400093

INDOSTAR

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా పరిగణించడమైనది.

అందువలన **ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతోసహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే **IHFPL** చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/ అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/రుణఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | భీమవరం LNBHILAP-09230035196 | గాది కమల (రుణగ్రహీత) జగదీష్ గాది (సహ-రుణగ్రహీత) | 14-జూన్-2024 | రూ.881392/- (రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల తొంభై రెండు మాత్రమే) | పశ్చిమ గోదావరి జిల్లా, SRO గునుపూడి, గునుపూడి గ్రామం, భీమవరం మునిసిపాలిటీ, RCC ఇల్లు ఇ.సం.13-2-35లో ఎక.0.01.1/2 సెంట్లు లేదా 72.6 చ.గజాల స్థలం యొక్క విస్తీర్ణంలో R.S. సం.357/5 కలిగిన ఆస్తి మొత్తం అదంతా. **సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు:** మూచి శ్రీనుకు చెందిన స్థలం 23.00 అడుగులు, **పడమర:** సిమెంట్ రోడ్ 23.00 అడుగులు, ఉత్తరం: బొజ్జా అప్పారావుకు చెందిన స్థలం, దక్షిణం: పూతి మురళికి చెందిన స్థలం 28.00 అడుగులు. |

ప్రదేశం : భీమవరం A.P.
తేది : 21.06.2024

సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

## పారిశుధ్య కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు డిమాండ్

అరకులోయ, జూన్ 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని పాడేరు, అరకు, ముంచింగిపుట్టు ఆసుపత్రిలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు ఏఎస్ఆర్ జిల్లా కమిటి డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరావు మాట్లాడుతూ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదన్నారు. దీని వలన వారంతా పలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అతి తక్కువ వేతనాలతో పారిశుద్ధ పనులు చేస్తున్నారని, అయినప్పటికీ కాంట్రాక్టర్ మాత్రం సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా బకాయి వేతనాలను చెల్లించే విదంగా చర్యలు తీసుకోవాలని, అలాగే కార్మికులకు మౌళ్ళి వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. లేని యెడల కార్మికులు విధులు బహిష్కరణ చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రఘు, ఏరియా ఆసుపత్రి నాయకులు బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా పై విద్యార్థులకు అవగాహన



అరకులోయ, జూన్ 20, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో యోగా పై అవగాహన తరగతులు కొనసాగుతున్నాయి. నేడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని కళాశాల సేవా పథకం ఆద్వర్యంలో ప్రిన్సి పల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు యోగా శిక్షకురాలు వై విజయలక్ష్మి గత కొద్ది రోజులుగా విద్యార్థులకు యోగా పై అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో బాగంగా గురువారం ప్రాణాయామం పై అవగాహన కల్పించారు. అనులోమ విలోమ, శీతలి, సీత్కారి, కపాల బాతి, బస్రీక వంటి వివిద రకాల ప్రాయామాలు గురించి యోగ శిక్షకురాలు విజయలక్ష్మి వివరించారు. విధ్యార్థులతో ప్రాణాయామం చేయించి, ప్రాణాయామం ద్వారా ప్రాణ శక్తిని పెంపొందిచుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ పిఒలు పి నాగబాబు, ఎం అనిత కుమారి, అధ్యాపకులు బి లచ్చన్న, విధ్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాప్రమాణాల పెంచడమే ప్రధాన లక్ష్యం

### డిఇఒ బ్రహ్మాజీ ఆకస్మికతనిఖీలు-నలుగురు టీచర్లకు షోకాజ్‌లు

కొయ్యూరు, జూన్20, ప్రభాతవార్త



జిల్లాలో విద్యాప్రమాణాలను పెంచడమే ప్రధానలక్ష్యమని, జిల్లాలోని పలువి ద్యాసంస్థల పనితీరుపై సమీక్ష నిర్వహించి, నివేదిక ఇవ్వాలన్న జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు జిల్లాలోని మండలస్థాయి విద్యాశాఖాధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ తెలిపారు. గురువారం రంపచోడవరంలో ఒకప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న డిఇఒ బ్రహ్మాజీ మార్గమద్య మండలంలోని కొయ్యూరు ప్రభుత్వోన్నత, కెజిబివి తదితర పలుపాఠ శాలలను, మండలవిద్యాశాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేసారు. ఎంఇఒ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందించాల్సిన పుస్తకాలు, దతిర కిట్‌ల పంపిణీపై ఆరా తీసారు. 'నేను బడికిపోతా' కార్యక్రమాన్ని ప్రత్యేకంగా సమీక్షించారు. డ్రాపవుట్ విద్యార్థులంతా బడి బాట పట్టేలా ప్రతీఒక్క ఉపాధ్యాయుడు కృషిచేయాలని, దీనికి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆయన కోరారు.

**నలుగురు ఉపాధ్యాయులకు 'షోకాజ్' నోటీసులు :**

సమయానికి విధినిర్వహణకు హాజరుకాని కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాలకు చెందిన నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీచేసినట్టు జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ తెలిపారు. గురువారం పాఠశాలను తనిఖీచేసిన ఆయన విద్యార్థులతో మాట్లాడి, ప్రార్ధనా కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఆ సమయానికి పాఠశాలకు రాని పాఠశాలకుచెందిన నలుగురు ఉపాధ్యాయుల తీరుపై అసంతృప్తి వ్యక్తంచేసిన ఆయన షోకాజ్‌నోటీసులు జారీచేసినట్టు విలేకరులకు తెలిపారు. ఉపాధ్యాయులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, పాఠశాలలో విద్యాప్రమాణాల పెంపుకు సమయపాలనే మొదటిమెట్టని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా ఈ డిఇఒ పర్యటన కార్యక్రమంలో జిసిడిఒ సూర్య కుమారి, పలువురు ఎంఇఒలు, ఉపాధ్యాయులు గాంధీ, తిరుపతి, నాగేశ్వర్రావు, ఎంఇఒ సిబ్బంది కోటిలింగం, పడాల్, పరమేష్, విజయలక్ష్మి, జ్యోతి అలాగే డిఇఒ పిఎ విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## వెలగలపాలెం ఆర్‌బికెలో విత్తనాలపంపిణీ

కొయ్యూరు, జూన్20, ప్రభాతవార్త



గురువారం మండలంలోని వెలగలపాలెం రైతుభరోసా కేంద్రం పరిధిలోని అర్హులైన రైతులకు వరివిత్తనాలను 90శా తం రాయితీపై పంపిణీచేసారు. పంచాయి తీసర్పంచ్ ఇరువాడ రత్నకు మారి, ఆమెభర్త సత్యనారాయణ, వార్డుమెంబర్లు కొండబాబు, సత్యవతి, సింహాచలం, పంచాయి తీకార్యదర్శి, అగ్రికల్చర్ అసిస్టెంటు మాధవి, గ్రామస చివాలయ సిబ్బంది పాల్గొన్నారు సర్పంచ్ రత్నకుమారి విత్తనాల పంపిణీ అనంతరం మాట్లాడుతూ-ఖరీఫ్ సీజన్‌కై పంపిణీచేసిన ఈ వరివిత్తనాలను రైతులంతా సద్వినియోగర్చుకోవాలని, ఏమైనా లోటుపాట్లు ఉంటే తెలియజేయాలని కోరారు.

## వైసిపి లీడరు..విడిచిపెట్టమ్మా 'జిసిసి డీలరు'..!

### ఎంఎంసి మాజీచైర్మన్ రాజులమ్మకు టిడిపి నేతల 'హుకుం'

కొయ్యూరు, జూన్20, ప్రభాతవార్త



తొలుత తాను వైసిపిలీడర్‌నంటూ, ఆ తరువాతే జిసిసిడీలరంటూ ప్రగల్భాలు పలికిన చింతపల్లి ఎఎంసిమాజీచైర్మన్ జైతిరాజులమ్మ నిబంధనలను అనుసరించి జిసిసిడీలరు గిరీని విడిచిపెట్టాలని టిడిపికిచెందిన రావణాపల్లి యూనిట్‌ఇన్‌ఛార్జి లోతాసింహాచలం, బూత్‌ఇన్ ఛార్జి పాంగిభీమరాజు హుకుం జారీచేసారు. గురువారం టిడిపినేతలు స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, లేదా ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్నవారెవరైనా ప్రత్యక్షరాజకీ యాల్లో ఉండకూడదన్న నిబంధన రాజులమ్మకు తెలియనిది కాదన్నారు. మరి అన్నీ తెలిసుండికూడా రాజులమ్మ తాను తొలుత వైసిపిలీడర్‌నంటూ, ఆ తరువాతే జిసిసిడీలర్‌నంటూ ప్రకటించడం హస్యాస్ప దంగా ఉందన్నారు. పోతేపోనీ జిసిసిడీలర్ అని రాజులమ్మ లెక్కలేనట్టు మాట్లాడిన తరువాత కూడా ఆమెను అధికారులు డీలర్‌గా కొనసాగించడం వెనక ఆంతర్య మేమిటని? ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజులమ్మను అధికారులు తొలగించాలని, లేదా రాజులమ్మే స్వయంగా వైదొలిగి, రాజకీయాలు చేసుకో వాలని డిమాండ్‌చేసారు. స్థానిక నల్లగొండ ఎస్‌హెచ్‌జి కూడా ఆమెను తొలగించాలని కోరుకుంటు న్నప్పటికీ రాజులమ్మ ఇన్నాళ్లు రాజకీయ అండదండటతో కొనసాగుతుండటం విడ్డూరమన్నారు. కార్యక్రమంలో టిడిపినేతలతోపాటు పలువురు సంద్య ఎస్‌హెచ్‌జిసభ్యులు కూడా పాల్గొన్నారు.

## నేడు గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూన్ 20, ప్రభాతవార్త

21న శుక్రవారం ఉదయం 9గం.నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి నగరంపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా గణేష్ నగర్, పోర్ట్ కోలనీ, కళ నగర్, బొట్ట వానిపాలెం, స్వతంత్రనగర్, డాక్ యార్డ్ కోలనీ, వాంబే కోలనీ, శ్రీనివాస్ నగర్, అయోధ్య నగర్, ఆర్‌టిసి కోలనీ, మానం ఆంజనేయల కోలనీ, మల్లయ్యపాలెం, నగరం పాలెం మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3 తెలిపారు.

## ఏపి టిడ్కో బ్రేకర్ ప్రారంభం



పీఎం పాలెం, జూన్20, ప్రభాతవార్త

మహేంద్రనాధ్, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, విశాఖపట్నం చీమలాపల్లి సబ్ స్టేషన్ నందు కొత్త 11 కెవి ఏపి టిడ్కో బ్రేకర్‌ను ప్రారంభించారు. ప్రస్తుత వేసవి కాలం మెరుగైన విద్యుత్ సేవలు అందించుటకు ఈ బ్రేకర్ దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్-3 విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు, డిప్యూటీ ఈఈలు సిరికి అప్పన్నబాబు, ఉదయకిరణ్, ఏఈఈలు రమణమూర్తి, అప్పలనాయుడు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్త సేకరణకు రెండు రకాల డస్ట్‌బిన్‌లు పంపిణి

### కార్యక్రమంలో పాల్గొన్న దారేల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి

ముంచంగిపుట్టు, జూన్ 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామ రాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ధారేల గ్రామ పంచాయితీ గురువారం స్వచ్ఛ సంకల్పంలో కార్యక్రమంలో భాగంగా గౌ. సర్పంచ్ పాండు రంగ స్వామి రెండు రకాల డస్ట్‌బిన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండు రంగ స్వామి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా చెత్తను సేకరించి పంచయితీకీ అందించాలని చెత్తను డ్రైనేజీ, మోరీ, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాలబారిన పడతారని అన్నారు. సేకరించిన చేత్తతో కంపోస్టు తయారు చేసి ఎరువులుగా వాడుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనా రెండు రకాల డస్ట్ బిన్‌లు పంపిణి చేశారు. అకుపచ్చ డస్ట్‌బిన్‌లో తడీ చెత్తను, నీలం రంగు డస్ట్‌బిన్‌లో పొడి చెత్తను సేకరించాలని తెలిపారు. అంధారు గ్రామ పంచాయితీ ప్రజలు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలనీ స్వచ్ఛసంకల్పానికి అందరు కృషి చెయ్యాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జి.అర్జయ్య, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సామల, గిరీష్ దొర, వెల్ఫేర్ అసిస్టెంట్ గణపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజనులకు నిత్యావసర సరుకులు పంపిణీ



డుంబ్రిగుడ రూరల్, జూన్ 20, ప్రభాతవార్త

మండలంలోని పోతంగి పంచాయితీ జాకరవలస గ్రామంలో గిరిజన పేద కుటుంబాలకు గురువారం మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి ఆర్థిక సాయంతో గ్రామంలో ఉన్న నిరుపేద గిరిజనులకు నిత్యావసర సరుకులు ఆమె చేతుల మీదుగా పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన పేద కుటుంబాలకు నా వంతు సహాయంగా కాదు కావడమే లక్ష్యంగా మా సంఘం ఎంతో కృషి చేస్తుందని ఆమె అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే దిశగా సంఘం పనిచేస్తుందని అన్నారు. తన వంతు సహాయంగా ప్రతి పేదవాడికి ఆదుకునే విధంగా కృషి చేస్తున్నామని ఆమె అన్నారు.

## కిశోర బాలబాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

డుంబ్రిగుడ, జూన్ 20, ప్రభాతవార్త



మండలం పరిధిగల కొల్లాపూటు పంచాయితీలో నేచర్ సంస్థ గిరిజన వారధి ప్రాజెక్టు ఆధ్వర్యంలో కమ్యూనిటీ మొబిలైజర్ జే.సింహాచలం, కె.కస్తూరి కావ్య సమన్వయంతో బిట్రగండ, బలియాగుడ, నందివలస గ్రామాల్లో ఉన్న యువతి యువతకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆన్లైన్ మోసాలపై గురికాకుండ ఆజాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. దాంట్లో భాగంగానే కస్తూరి కావ్య మాట్లాడుతూ బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత పోషణ రుతు ప్రసవం తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బి.సుందర్, యూత్ ప్రెసిడెంట్ శంకర్, గ్రామ వాలంటీర్ బి.సావిత్రి, అంగన్వాడి కార్యకర్త జె.అప్పలమ్మ, పాల్గొన్నారు.

## వరిలో సీడ్ డ్రిల్ ద్వారా వరి విత్తే పద్ధతి

యలమంచిలి, జూన్ 20, ప్రభాతవార్త



యలమంచిలి మండలం రామరాయుడు పాలెం గ్రామంలో గురువారం సీడ్ డ్రిల్ ద్వారా విత్తనములు వేసే విధానంను శాస్త్ర వేత్తల ఆధ్వర్యంలో తోట గణేష్ పొలంలో వేశారు. దీనిలో భాగంగా ఎకరానికి 20 కేజీల విత్తనం అవసరం అవుతుంది అని అలాగే విత్తనంతో పాటు ఎరువు కూడా ఒకే సారి వేయవచ్చు అని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. దీనివలన పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది అని తెలియజేశారు. ముందస్తుగా కలుపు నివారణకు కలుపు మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వ్యవసాయ అధికారి మోహనరావుతో పాటు వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్, శిక్షణ కేంద్రం విజేత, బిసిటి హరిపురం ప్రసాద రావు, నాగేంద్ర పాల్గొన్నారు. ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వరి పంట యాజమాన్యం గురుంచి క్లుప్తముగా రైతులకు తెలిపారు.



## నీటిపారుదల శాఖ మంత్రి రామనాయుడును కలిసిన సుందరపు విజయ్ కుమార్

యలమంచిలి, జూన్20, ప్రభాతవార్త

ప్రభుత్వ మంత్రివర్గంలో నీటిపారుదల శాఖ మంత్రి రామనాయుడును యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. యలమంచిలి నియోజకవర్గ పరిధిలో సాగునీటి ప్రధాన కాలువలు వాటి గురించి రాబోయే రోజుల్లో మంచి శుభ పరిణామం జరుగుతుందని ప్రజలు కూటమి నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అనకాపల్లి ఎంపీతో యలమంచిలి టిడిపి ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు భేటీ

యలమంచిలి, జూన్20, ప్రభాతవార్త



అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌తో యలమంచిలి టిడిపి ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు గన్నవరం విమానాశ్రయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీని నాగేశ్వరరావు శాలువతో సత్కరించారు. అనంతరం యలమంచిలి నియోజకవర్గంలో పలు సమస్యలను ప్రగడ నాగేశ్వరరావు ఎంపి సీఎం రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు పరిష్కారానికి కేంద్రం నుంచి నిధులు మంజూరు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సీఎం రమేష్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఇసుక నిలవలపై మైనింగ్ అధికారులు కేసులు నమోదు

గొలుగొండ, జూన్20, ప్రభాతవార్త



గుండుపాల రెవెన్యూ వరహ నది పరిసర ప్రాంతంలో ఇసుక నిలవలపై అనకాపల్లి మైనింగ్ శాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. నాలుగు రోజుల క్రితమే మైనింగ్ అధికారులు దాడులు చేసి గుర్తించారు. అయితే ఈ ఇసుకలో మరల వేరే ప్రాంతానికి తరలిస్తున్నట్లుగా అందిన సమాచారం మేరకు గురువారం అధికారులు వచ్చి ఇసుకను సీజ్ చేసి రెవెన్యూ శాఖకు అప్పగించారు. ఈ విషయం ఆలస్యంగానే వెలుగులోకి వచ్చింది. దీనిపై రెవెన్యూ అధికారి డిటి డిప్యూటీ తాసిల్దార్ భరత్ సంప్రదించగా సీట్ చేయడం వాస్తవమేనని రెవెన్యూ కార్యదర్శి అప్పగించడం జరిగిందన్నారు. ఇసుక నిలువ ఉంచిన భూమి ఎవరిదో వివరాలు సేకరించి భూమి పత్రాలను మైనింగ్ అధికారులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేశామని అనకాపల్లి మైనింగ్ కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని తెలిపినట్లుగా సదరు రైతు కోరుప్రోలు అప్పలనాయుడు తెలిపారు. అధికారి రవికుమార్, ఎక్సైజ్ ఎస్సై రహీం, వీఆర్వో, పోలీస్ సమక్షంలో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ.. ముగ్గురికి తీవ్రగాయాలు

### ఒకరి పరిస్థితి విషమం కేజీహెచ్‌కు తరలింపు

గూడెంకొత్తవీధి, జూన్ 20 ప్రభాతవార్త



మండలంలో మొండిగడ్డ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో చింతపల్లి మండలం మూల కొత్తూరు గ్రామానికి చెందిన వంతల కొండబాబు(35) వర్తనపల్లి గ్రామానికి చెందిన వంతల సురేష్(30) అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడడంతో గమనించిన స్థానికులు హుటాహుటిన క్షతగాత్రులను జర్రెల ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. కొండబాబు అనే వ్యక్తి పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు.

## పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితులతో సమీక్షలు మొదలు



వి.ఆర్.పురం, జూన్ 20,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం, పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామాల్లోని నిర్వాసితులతో, సమీక్షలు, సమావేశాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పోలవరం ప్రాజక్ట్ ముంపు 41.15 కాంటూరు పరిధిలోని చొపల్లి గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ కారం బుచ్చమ్మ అధ్యక్షతన తహాశీల్దార్ ఆర్ అండ్ ఆర్ గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని 196. నిర్వాసిత కుటుంబాలకు గాను, ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణంతోపాటు, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులుగా భూమి కల్పించాల్సి ఉంది. ఈ మేరకు తహాశీల్దార్ మౌలానా ఫాజిల్ ఎటపాక మండలం లింగాలపల్లి, రామగోపాలపురంతో పాటుగా, గంగవరం మండలం లక్కోండ గ్రామాలను పునరావాసం కోసం గ్రామ సభలో ప్రతిపాదించారు. ఏ ప్రాంతం కోరుకుంటారో, గ్రామస్తులంతా ఒకే అభిప్రాయానికి వచ్చి వారం రోజులలోగా తమ నిర్ణయాన్ని రాతపూర్వకంగా వెల్లడించాలని కోరారు. ఈ సందర్భంగా జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం కల్పించే పునరావాసం స్థలం శాశ్వతమైనది అయినందున, తర తరాల భవిషత్‌ను దృష్టిలో పెట్టుకొని, తహశీల్దార్‌కి నివేదించుకొండని సూచించారు. గ్రామ సభలో ఆర్ అండ్ ఆర్ డిప్యూటి కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఆర్ఐ మడకం రామకృష్ణ, వి.ఆర్.ఒ గొర్రె హైమావతి, పంచాయితీ కార్యదర్శి సబ్బాటి తాతారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా లారీ సప్లయర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

గాజువాక, జూన్20, ప్రభాతవార్త



ది విశాఖ జిల్లా లారీ సప్లయర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా సింగంశెట్టి వెంకటేశ్వరరావు (లక్కీ ట్రాన్స్ పోర్ట్), కార్యదర్శిగా వి.వెంకటేశ్వరరావు (విశాఖ లారీ ట్రాన్స్ పోర్ట్) ఎన్నికయ్యారు. గురువారం గంగవరం పోర్ట్ రోడ్‌లో ఉన్న వీడిఎల్ఎస్ఎ భవనంలో ఏర్పాటు చేసిన నూతన కమిటీ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ లారీ ఓనర్లు డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. అగనంపూడి టోల్గేట్ సమస్యను నెల రోజులు పరిష్కరించబడుతుందని దానివలన లారీ ఓనర్లకు లాభదాయకంగా ఉంటుందన్నారు. విశాఖ జిల్లా లారీ సప్లయర్స్ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను నూతన కమిటీకి దృష్టికి తీసుకుని వస్తే తక్షణమే సమస్యల పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏ. శ్రీనివాస రావు, కోశాధికారి ఎన్.వి. బాబు, ఉపాధ్యక్షులు శారదా మూర్తి, కే. శ్రీనివాసు రావు, జాయింట్ కార్య దర్శి హెచ్.వి.ఆర్ మూర్తి, విశాఖ జిల్లా లారీ సప్లై అసోసియేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

## కక్ష సాధింపు చర్యలు తెదేపా ప్రభుత్వ విధానం కాదు

### అటువంటి చర్యలకు పాల్పడిన వారు ఎవరినైనా ఉపేక్షించం -బ్యానర్ విషయం తెలిసిన వెంటనే స్పందించిన -టిడిపి రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక, జూన్ 20, ప్రభాతవార్త

కక్ష సాధింపు చర్యలు తెదేపా ప్రభుత్వ విధానం కాదని, అటువంటి చర్యలకు పాల్పడిన వారు ఏ పార్టీ వారైనా ఉపేక్షించభోమని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కొత్త గాజువాక జంక్షన్లో గురువారం వైఎస్సార్ విగ్రహం చుట్టూ ఫ్లెక్సీలు కట్టి రాజశేఖర్ రెడ్డికి చాలా అవమానిస్తున్నారని ఇది తెలుగుదేశం పార్టీ వారి అన్యాయం ఎంత దారుణంగా ఉందో మీరే చూడండి అంటూ చెప్పుకుంటున్న ప్రజలు ఈ విషయం గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి వెళ్ళింది. దింతో వెంటనే స్పందించిన పల్లా శ్రీనివాసరావు 20నిమిషాల్లో మొత్తం తొలగించడం జరిగింది. దింతో పార్టీ వర్గాలు ఆయన నిబద్ధతను కొనియాడుతున్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందించాలని కూటమికి 164 సీట్లతో అఖండ విజయాన్ని రాష్ట్ర ప్రజలు అందించారని, వారికి సంక్షేమం, అభివృద్ధితో పాటు పారదర్శక పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన పల్లాకు శిష్ట కరణాలు అభినందనలు

గాజువాక, జూన్ 20, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా ఎన్నికై చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు ఆశీస్సులతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ఎన్నికై తొలిసారిగా విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా జననేత, ఉక్కు సంకల్పవీరుడు పల్లా శ్రీనివాసరావుని గురువారం ఉదయం గాజువాక శిష్టకరణ సంఘ ప్రతినిధులు, జిల్లా తెలుగుదేశం పార్టీ శిష్టకరణ సాధికారిక సమితి సభ్యులు కలసి గాజువాకలో గల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయనను కలసి అభినందనలు, శుభా కాంక్షలు తెలియపర్చడం జరిగింది. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తన విజయంలో శిష్టకరణాల, శిష్టకరణ సాధికారిక సమితి కృషి చాలా గొప్పదని త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి శిష్టకరణ కుల సభ్యుల ఇబ్బందులు బాధలు గురించి తెలుసుకొని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, ప్రతాపరావు శ్రీనివాసరావు, కరకవలస గౌరీప్రసాదరావు, నాగుమంత్రి వెంకటేశ్వరరావు, సాలూరు మోహనరావు, బెహరా రాధా కుమారి, సిఎం కవిత, మణిపాత్రుని సత్యన్నారాయణ, ఎంఎస్ ప్రసాద్, ఎల్.ఉమా, బాసూరు శ్రీనివాస రావు, బెహరా విజయ, బి.విజయకుమారి, డి.వరప్రసాద్, శివ్వం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో అన్నదమ్ముల మధ్య ఘర్షణ.. ఒకరు మృతి

పాడేరు, జూన్20, ప్రభాతవార్త

మద్యం మత్తులో పెదనాన్న చిన్నానలకు చెందిన అన్నదమ్ములు ఘర్షణ పడ్డారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే.. పాడేరు మండలం మినుములూరు పంచాయితీ కేంద్రంలో ఉన్న దాగరి సూరిబాబు, దాగరి నరసింహమూర్తిల మధ్య ఈనెల 18న రాత్రి మద్యం మత్తులో ఘర్షణ. పడ్డారు. మరుసటి రోజు బుధవారం ఉదయం సూరిబాబు(63) మృతిచెంది ఉన్నాడు. దీంతో మృతిని కుటుంబసభ్యులు నరసింహమూర్తి కొట్టడం వలనే సూరిబాబు చనిపోయాదంటూ నరసింహమూర్తి ఇంటివద్ద సూరిబాబు మృత దేహంతో కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. ఈ సమాచారం తెలుసుకున్న పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ నవీన్ కుమార్ సిబ్బందితో మినుములూరు వెళ్లి మృతదేహాన్ని పాడేరు జిల్లా ఆస్పత్రిఎన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సూరిబాబు మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. ఐతే సూరిబాబు హత్యకాదని సాధారణ మరణంగానే కనిపిస్తుందని ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జనసేనలోకి చేరిన వైసీపీ మాజీ కౌన్సిలర్

నర్సీపట్నం, జూన్ 20, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ జోగినాధునిపాలెంకు చెందిన వైసీపీ మాజీ కౌన్సిలర్ వర్రే శ్రీనివాసరావు అతని అనుచరులతో కలిసి గురువారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర వారందరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ డా.కోన నారాయణరావు, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగబల్ల శివ, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మాకవరపాలెం అధ్యక్షులు సేవాపతి శేషు, నర్సీపట్నం రూరల్ అధ్యక్షులు మోపాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## పల్లా శ్రీనివాస్‌కు శిష్టకరణాల అభినందనలు



6లో

## కక్ష సాధింపు.. టిడిపి విధానం కాదు



6లో

-అటువంటి చర్యలకు పాల్పడినవారిని ఉపేక్షించం
- మెరుగైన పాలన అందించడమే మా లక్ష్యం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

# విశాఖ స్టీల్‌ప్లాంట్ సమస్యలపై...

- ఎంపి శ్రీభరత్‌ను కలిసిన కార్మిక సంఘాల నేతలు





8లో

## అరాచక పాలనకు.. చరమగీతం పాడారు

- విశాఖ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి



8లో

## ఆరు నెలల్లో టిడ్కో ఇళ్లు అందిస్తాం

- పనులు పరిశీలించిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



9లో

## ఫైలు పెండింగ్‌లో ఉంది



8లో


- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- కొనుగోలు చేసేంత పెద్దసంస్థలు ప్రస్తుతం లేవు
- త్వరలో రూ. మూడు వేల కోట్ల ఆర్థిక సాయం మంజూరు చేసే అవకాశం

## పోర్టు ఘనతపై ప్రశంసలు

- గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో 20 వ ర్యాంకు రావడంపై చైర్మన్‌కు అభినందనలు



8లో



రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును గురువారం మర్యాదపూర్వకంగా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కలిశారు. ఈ సందర్భంగా పూలబొకేను అందజేశారు.

- ఎలమంచిలి, ప్రభాతవార్త



8లో

## అరకు ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

- పొట్ట నుంచి 8 కిలోల కణితి తొలగింపు
- డాక్టర్ రాము ఆధ్వర్యంలో...

# అక్రమమా నీ రేటెంత..!



8లో

- జోన్-2 పరిధి విశాలాక్షినగర్‌లో గ్రీన్‌బెల్ట్ కబ్జా
- ఆరిలోవ హెల్త్‌సిటీలో నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్మాణం
-జోన్-2లోని సచివాలయ పరిధి ప్రభుత్వ భూమిలో నిర్మాణం
- జోన్ -3లోని 153,115వ సచివాలయాల పరిధిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ కట్టడాలు
- కొమ్ముకాస్తున్న ప్లానింగ్ సెక్రటరీలు
-అమ్యామ్యాల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు
- జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ చర్యలు చేపట్టాల్సిందే

## భూ కుంభకోణంపై .. ఏసీబీ స్పెషల్ కోర్టులో చార్జిషీట్

- మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ



8లో



9లో

## వెల్ఫేర్ గ్రూప్ వద్ద గుడివాడ బాధితుల ఆందోళన

- కార్యాలయం ద్వారాన్ని మూసేసి సిబ్బందిని నిర్బంధించిన వైనం
- పోలీసుల జోక్యంతో తాత్కాలికంగా సద్దుమణిగిన నిరసన

## వైజాగ్‌కు మెట్రో యోగం ఉందా?

జగన్ ప్రభుత్వం చేతులెత్తేసినా... బాబు ప్రభుత్వమైనా సాధిస్తుందా?
- కేంద్రంతో ఉన్న మైత్రి అయినా సాధిస్తుందా .. పాజిటివ్ ఊహాగానాలు చేస్తున్న జనం
- పట్టాలెప్పుడు ఎక్కుతానా అని ఎదురుచూస్తు మెట్రో

8వ పేజీలో

## దక్షిణాఫ్రికా పర్యటనకు భారత మహిళల జట్టు

- ఇండియా జట్టులోకి షబ్నమ్ ఎంపిక - ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు శుభవార్త






## భూ కుంభకోణంపై ఏసీబీ స్పెషల్ కోర్టులో చార్జ్ షీట్

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

విశాఖలో 2012లో ప్రభుత్వ భూములకు బోగస్ పట్టాదారులను సృష్టించి ల్యాండ్ పూలింగ్ పేరుతో ఆ భూములను బడాబాబులకు కట్టబెట్టిన కుంభకోణంపై ఏసీబీ స్పెషల్ కోర్టులో చార్జ్ షీట్ దాఖలైంది. అప్పట్లో దీనిలో ప్రమేయం వున్న వుడా రెవిన్యూ, జివిఎంసీ, రిజిస్ట్రేషన్ల శాఖలకుచెందిన 11మంది అధికారులను బాధ్యులను చేస్తూ చట్టపరమైన చర్యలు మొదలైనట్లు టిడిపి రాష్ట్ర కార్యాదర్శి లోడగల కృష్ణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో టీడీపీత విశాఖ పార్లమెంటరీ లీగల్ సెల్ కార్యదర్శి గిరిధర్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అలాగే మధురవాడ రుషికొండ, ఎమ్వీపీ కాలనీ పాండురం గపురం ప్రాంతాల్లో ల్యాండ్ యూప్ ప్లాన్‌కు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులకు స్థలాలను వుడా అప్పనంగా ధారపోయడాన్ని కూడా కోర్టులో సవాలు చేసినట్లు తెలిపారు. దీని వెనుక అప్పట్లో మంత్రులుగా వున్న ధరా ్మన ప్రసాదరావు బోత్స సత్యనారాయణ ల పాత్ర వుందని ఆరోపించారు. లీగల్ సెల్ కార్యదర్శి గిరిధర్ మాట్లాడుతూ గజం సుమారు లక్షరూపాయలు మార్కెట్ ధర ఉన్న పాండురంగపురం సర్వే నెంబర్ 1011 లో కొన్ని ప్లాట్లను సృష్టించి కేవలం 118 రూపాయలకు రిజిస్ట్రేషన్ చేయడాన్ని కోర్టు దృష్టికి తెచ్చామన్నారు. ప్రభుత్వ భూమిని ఎక్స్ సర్వీస్ మెన్‌కి కేటాయించమని చెప్పి ఒక్కో నాముకుడికి 5ఎకరాలు చొప్పున కేటాయింపులు జరిపారని తెలిపారు. ఎమ్వీపీ కాలనీ లో ల్యాండ్ యూజ్ ప్లాన్ నున పక్కన పెట్టిప్రైవేటు పార్టీలకు అమ్మే ప్రయత్నం జరిగిందని అన్నారు.

## పోర్టు ఘనతపై ప్రశంసల జల్లు

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్‌పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు కేంద్ర పోర్టులు నౌక జల రవాణా శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ హృదయపూర్వకంగా అభినందించారు. కేంద్ర పోర్టులు నౌకా, జలవరవాణా మంత్రిత్వ శాఖ పరిధిలోని మేజర్ పోర్టుల చైర్మన్ ఇతర సంస్థల ప్రతినిధులతో కేంద్ర మంత్రి ఢిల్లీలో ముఖాముఖి నిర్వహించారు. ఈసందర్భంగా విశాఖ పోర్టు సాధించిన ఘనత పట్ల కేంద్ర మంత్రి ప్రశంసల జల్లు కురిపించారు. గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో పోర్టు 20వ స్థానం కంటైనర్ పోర్టు పర్ఫామెన్స్ ఇండెక్స్‌లో 19వ స్థానం సాధించడం చైర్‌పర్సన్ నాయకత్వ లక్షణానికి, విశాఖ పోర్టు వ్యూహాత్మక దృష్టికి అద్దం పడుతోందన్నారు. ఇతర పోర్టులు కూడా విశాఖ పోర్టులో చేపడుతున్న పనులను అనుకరించడం ద్వారా తమ పోర్టులను కూడా అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లవచ్చని సూచించారు. విశాఖపట్నం పోర్టు ప్రగతి కేంద్ర మంత్రిత్వ శాఖ తన వంతు సహకారం అందిస్తుదని కేంద్ర మంత్రి వెల్లడించారు. పోర్టు ప్రపంచ ర్యాంకింగ్ సాధించడంలో మన సిబ్బంది యొక్క కష్టించే తత్వం అంకితభావం నిబద్ధతను తెలియజేస్తున్నాయన్నారు. వ్యాపార భాగస్వాములకు అవసరమైన సేవలను ఉన్నతమైన ప్రమాణాలతో అందించడం ద్వారా విశాఖ పోర్టును అంతర్జాతీయ స్థాయిలో మంచి స్థితిలో ఉంచుదామని అన్నారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్‌పర ్సన్ దుర్గేష్‌కుమార్ దూబె కార్యదర్శి టి వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడారు

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

సిద్ధమని మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి పిలుపు ఇవ్వడంతో రాష్ట్ర ప్రజలంతా కూడా భయపడిపో యారు. మళ్లీ ఇక్కడ జగన్ వస్తాడు...జగన్ పాలన వస్తుందనే భయంతో దేశ విదేశాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఓటర్ల అంతా...పట్టుదలతో కూటమిని ఓట్లు వేసి మరీ గెలిపించారని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల ఆరా చక పాలనకు చరమగీతం పాడారని..కనీసం ప్రతిపక్ష నాయకుడిగా కూడా జగన్ పనికిరాడని రాష్ట్ర ప్ర జలు నిర్ణయించారన్నారు. ఓడినా కూడా వైసీపీ కండకావరం తగ్గలేదని, ఇంకా టీడీపీ నేతల మీద దాడులు చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. ఇక ఈ రోజు మాజీ మంత్రి కొడాలి నాని మాట్లాడుతున్నాడు సిగ్గుందా కొడాలి నాని...అసలు ఏం మాట్లాడుతూ నీకు అర్థం అవుతుందా ఎన్నికలయ్యాయి. ఇంకా రాజ్యాంగబద్ధంగా ఎమ్మెల్యేలు కూడా తమ పదవులు తీసుకోలేదు. ఇంకా మంత్రులంతా తమ తమ ఛాంబర్‌లోకి వెళు ్తన్నారు. అప్పుడే నీ కూతల మొదలుపెట్టావ్...రెండు రోజుల క్రితం నీ పేదల ముఖ్యమంత్రిగా చెప్పుకునే జగన్మోహన్‌రెడ్డి విలాసవంతమైనటువంటి బాత్రూంను...భవానాలను వారే కాదు యావత్ ప్రపంచం మొత్తం చూసింది. జాతీయ మీడియా సైతం డిబేట్లు పెట్టింది. ఆ డిబేట్లో ఏం మాట్లాడుకున్నారో వీణ్ణి ఒకసారి వెళ్లి అయినా ఓడిపోయిన నువ్వు మాట్లాడటం కాదు... పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యే జగన్మోహన్‌రెడ్డి మాట్లాడమను 450కోట్ల పైబడిన ధనం ఎందుకు ఖర్చు చేశాడు. నువ్వు ఇంకా పిచ్చి కూతలు కూస్తే నేను రోడ్డు మీద కూడా తిరగనివ్వరు..వచ్చింది కూటమి ప్రభుత్వం దోచుకుతినే వైసీపీ ప్రభుత్వం కాదు..ప్రజావేదిక కూలగొట్టి మీ నాయకుడు ప్రభుత్వాన్ని ప్రారంబించాడు జగన్ పొమ్మన్ను పర్వాలేదు అందాలని చెప్పి మా నాయకుడా పుస్తకాలు అందించాడు కూల్చే ప్రభుత్వం మీద ప్రజలకి మేలు చేకూర్చే ప్రభుత్వం మీద... ప్రజలకి మేలు చేకూర్చే ప్రభుత్వం మాది..ప్రజలంతా గమనిస్తున్నారు. నువ్వు ఇదే తీరున ఇదే నిర్వాకం కొనసాగినట్టయితే కూడా రావు అంతెందుకు కేసులో నిందితుడు ఎన్నికల ముందే నోరిపినట్లైతే... ఋషికొండ ప్యాలెస్ ఎన్నికల ముందే తెలిసినట్లుయితే ఆ 11సీట్లు కూడా మీకు వెళ్లి జా ్ఞనం నేర్చుకోండి ఏమంటారు...ఈవీఎంలు వల్ల మీరు ఓడిపోయారా అవునా...ఈ అంటే జగన్ ఈగోయిజం, వి అంటే జగన్ వెంజన్స్ ఎం అంటే మెంటల్ ఇంబ్యాలెన్స్ ఈ మూడు వల్ల ఓడిపోయారని అన్నారు. గంగర్ల సత్య, దాడి రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అరకు ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

అరకులోయ, జూన్ 20, ప్రభాతవార్త:

అరకులోయ ఏరియా ఆసుపత్రిలో గురువారం ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్, జనరల్ సర్జరీ, డాక్టర్ లగుడు రాము ఆద్వర్యంలో అరుదైన శస్త్రచికిత్స జరిగింది. ఈ మేరకు డాక్టర్ రాము విలేకరు లతో మాట్లాడుతూ మండలం లోని దిబ్బవలస గ్రామానికి చెందిన ఎస్. తిమో (45) పొట్ట నుండి 35 బై 25 బై 20 సెంటిమీటర్ల సైజులో గంతిని తొలగించినట్లు తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి ఆమె కడుపునొప్పితో బాధపడుతుందని, ఈ శస్త్రచికిత్సతో నేటి నుండి ఆమె ఇబ్బంది తొలగిపోతుందని చెప్పారు. కాగా అరకులోయలో అరుదైన శస్త్రచికిత్స నిర్వహించిన డాక్టర్ రాము బృందాన్ని అరకులోయ వాసులు అభినందించారు. శస్త్ర చికిత్సలో ఆసుపత్రి సిబ్బంది సావిత్రి, ఉష, తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ సమస్యలపై ఎంపీ శ్రీభరత్‌ను కలిసి వినతి

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావించాలి అని, స్టీల్‌ప్లాంట్ కు సొంత గనులు కేటాయింపుతో పాటు సెయిల్ లో విలీనం చేసే అవకాశం ఆయిన చర్యలు చేపట్టేలా కృషి చేయాలి అని కార్మిక సంఘాల నేతలు విశాఖ శ్రీభరత్ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల నేతలు వినతిపత్రం అయ్యారు. ఈసమావేశంలో టిఎన్‌టియు, సిఐటియు, ఐఎన్‌టియుసి, ఏఐటియుసి, యునైటెడ్ స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు విల్లా రామ్మోహన్, ఆదినారాయణ కెఎస్ఎన్ రావు, మంత్రి రాజశేఖర్, రామస్వామి కొరసాల శ్రీనివాస్, శ్రీవెంకటేశ్వరరావుతో పాటు కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

## దక్షిణాఫ్రికా పర్యటనకు భారత మహిళల జట్టు

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మల్టీఫార్మాట్ ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ కోసం భారత జట్టులో రైట్ ఆర్మ్ పేసర్ షబ్నమ్ షకీల్‌ను చేర్చుకున్నట్లు మహిళా సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీనియర్ భారత మహిళా జట్టుకు మరో క్రీడాకారిణి ఎంపికైందని ప్రకటించడం చాలా గర్వకారణం. దక్షిణాఫ్రికా మహిళల జట్టుతో ఆడే జట్టు జాబితా కింది విధంగా ఉంది.

**-మూడు వన్డే సిరీస్ కోసం భారత జట్టు:**

హర్మన్ ప్రీత్‌కౌర్ (సి), స్మృతి మంధాన (విసి) షఫాలీ వర్మ, దీప్తిశర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచాఘోష్ (డబ్ల్యుకె), ఉమాచెత్రీ (డబ్ల్యుకె), దయాలన్ హేమలత, రాధాయాదవ్, ఆశాశోభన, శ్రేయాంక పాటిల్, సైకా ఇషాక్, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతిరెడ్డి, ప్రియా పునియా, షబ్నమ్ షకీల్.

**-వన్-ఆఫ్ టెస్ట్ కోసం జట్టు:**

హర్మన్ ప్రీత్‌కౌర్ (సి),స్మృతి మంధాన (విసి) షఫాలీ వర్మ, శుభా సతీష్, జెమీమా రోడ్రిగ్స్, రిచాఘోష్ (డబ్ల్యుకె), దీప్తిశర్మ, స్నేహరానా, సైకా ఇషాక్, రాజేశ్వరి గయాక్వాడ్, పూజా వస్త్రాకర్, అరుంధతిరెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, మేఘనా సింగ్, ప్రియాపునియా, షబ్నమ్ షకీల్.

**-మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ :**

హర్మన్ ప్రీత్‌కౌర్ (సి), స్మృతి మంధాన (విసి), షఫాలీవర్మ, దయాలన్ హేమలత, ఉమాచెత్రీ (డబ్ల్యుకె), జెమీమా రోడ్రిగ్స్, సజన సజీవన్, దీప్తిశర్మ, శ్రేయాంకపాటిల్, రాధాయాదవ్, అమంజోత్‌కౌర్, ఆశాశోభన, పూజా వస్త్రాకర్, రేణుకాసింగ్ ఠాకూర్, అరుంధతిరెడ్డి, షబ్నమ్‌షకీల్.

-ఈ సందర్భంగా పురస్కరించుకుని ఏసిఏ అధ్యక్షుడు పి.శరత్‌చంద్రారెడ్డి, కార్యదర్శి ఎస్ఆర్ గోపీనాథ్ రెడ్డి ఎంపి షబ్నమ్‌ను అభినందనలు, సిరీస్ కోసం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాయలసీమ కింగ్స్ 'తిప్పర మీసం సాంగ్' విడుదల

ఆరిలోవ, జూన్ 20, ప్రభాతవార్త

ఈ నెల 30వ తేదీ నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఎ పి ఎల్ 2024) కొత్త సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బి. దశరథ్ రామిరెడ్డి యాజమాన్యంలోని డిఫెండింగ్ ఛాంపియన్ టీం రాయలసీమ కింగ్స్ కు చెందిన సాంగ్ తిప్పర మీసాన్ని విడుదల చేశారు. ప్రముఖ ఆల్‌రౌండర్ గిరినాథ్ రెడ్డి నాయకత్వంలో పాటు అనుభవజ్ఞులైన వివిధ అప్పారావు కోచ్‌గా ఉన్న ఈ జట్టు ఈ సీజన్‌లో పటిష్టంగా ఉంది. అంతేకాకుండా తెలుగు రాష్ట్రాల నుండి క్రీడా నైపుణ్యమున్న అండర్ 23 స్టార్లతో జట్టులో సరికొత్త పైగా యువ క్రికెట్ ప్రతిభతో నిండి ఉంది. ఈ జట్టు గత ఏడాది ఫైనల్లో కోస్టల్ రైడర్స్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ సీజన్ స్టార్ స్పోర్ట్స్ 1 తెలుగు, స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్ మరియు ఫ్యాన్‌కోడ్‌లో ప్రసారం చేయబడుతుంది. వైజాగ్‌లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎ సి ఎ వి డి సి ఎ స్టేడియంలో జరుగబోయే నూతన సీజన్ కోసం టీం సన్నద్ధమవుతున్నందున పవన్‌కుమార్ స్వరపరిచగా, సురేష్ బనిశెట్టి రాసిన ఈ ప్రత్యేక గీతంను జట్టు అనితరమైన అభిమానులకు అంకితం చేశారు. యువ ప్రతిభను ప్రోత్సహించే రాయలసీమ రాజుల ఆనవాయితీ, దృక్పధాన్ని ఈ గీతం ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా ఆర్ కె స్పోర్ట్స్ లిమిటెడ్ బి. నాగేశ్వరరావ్ రెడ్డి మాట్లాడుతూ మా కొత్త గీతం తిప్పర మీసం స్ని ఆవిష్కరించడం మాకెంతో గర్వకారణమని, క్రికెట్ ఆటను, క్రీడీ అభిరుచిని వేడుకలా జరుపుకునే రాయలసీమ ప్రాంతానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష మరలా నిర్వహించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గీతాకృష్ణ డిమాండ్




నర్సీపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా నీట్ పరీక్షను మరలా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం నర్సీపట్నంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గీతాకృష్ణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవకతవకలు జరిగాయన్నారు. నీట్ పరీక్షపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తగా, కేంద్రంలో మోదీ నేత అత్వంలోని ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడ టానికే నిర్ణయించుకుందన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని భాదిత విద్యార్థులకు న్యాయం విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్, డివిజన్ సభ్యులు భూషణ్, మను, మోహన్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్.జగన్‌ను కలిసిన నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, జూన్ 20, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో కుమారులతో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న ప్రస్తుత పరిణామాలను జగన్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేను బడికి పోతా కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



భీమునిపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం అమనాం పంచాయితీ పరిధిలో అమనాం, జీరుపేట, నక్కెళ్లపేటలలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా స్థానిక తెదేపా అధ్యక్షులు చుక్క ఆదిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. బ్యాగు, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్త కాలు, షూస్, బెల్ట్‌లు అందజేశారు. దీనిలో భాగంగా అమనాం జెడ్పీ హెచ్ స్కూల్లో ఉపాధ్యాయులు వంగపండు దుష్యంత్ పాటలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు, కమిటీ చైర్మన్ సభ్యులు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## గ్రామైక్య సంఘ జెండర్ కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం

భీమునిపట్నం, జూన్20,ప్రభాతవార్త



పద్మనాభం మండల సమాఖ్య ఆఫీస్ నందు పద్మనాభం మండల సమైక్య పరిధిలో ఉన్న 45 గ్రామ ఐక్య సంఘాల సభ్యులు సభ్యులు జెండర్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామస్థాయిలో జరిగే కుటుంబ హింస బాల కార్మిక వ్యవస్థ కిశోర బాలికా సంఘాలు మహిళలపై జరిగే అగైత్యాలు లైంగిక నేరాలు చిన్నపిల్లల అక్రమ రవాణా మొదలైన అంశాలపై పనిచేస్తాయి. ఈ కార్యక్రమాలలో ఏరియా కోఆర్డినేటర్ సత్యం నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జెండర్ కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలని లైన్ డిపార్ట్‌మెంట్లతో అనుసరించాలని తెలిపారు. ఏపీఎం ప్రభాకర్ మాట్లాడుతూ కిశోర్ బాలికా సంఘాలను ఏర్పాటు చేసి వారికి పరిశుభ్రత సమాజంలో జరిగే దురాగతాలను మొదలైన అంశాలు తెలియజేయాలని గ్రామస్థాయిలో గ్రామ సోషల్ యాక్షన్ కమిటీ మండల స్థాయిలో మండల సోషల్ యాక్షన్ జెండర్ కమిటీ, జెండర్ ఫోరం పనిచేస్తాయని తెలిపారు. రిసోర్స్ పర్సన్ రంగారావు ఏపీఎం మాట్లాడుతూ అన్ని విధాలుగా వెనుకబడిన వర్గం ముఖ్యంగా మహిళలే ఉంటారని వారిని ఈ జెండర్ కమిటీల ద్వారా స్త్రీ పురుష సమానత్వాన్ని కలిగించేటట్లు పనిచేయాలని తెలిపారు. మండల సమాఖ్య ఓబీలు జెండర్ సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జన సైనికులు భారీగా బైక్ ర్యాలీ

భీమునిపట్నం, జూన్ 20, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బుధవారం ఉప ముఖ్యమంత్రిగా చార్జెస్ తీసుకునీ తొలి సంతకం పెట్టిన సందర్భంగా భీమినిపట్నం మండల అధ్యక్షులు నక్కా శ్రీధర్, మండల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ తగరపువలస ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి తాళ్లవలస వరకు భారీ బైక్ ర్యాలీ తీసి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నక్కా శ్రీధర్, మండల కమిటీ సభ్యులు, జన సైనికులు భారీగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## హోం మంత్రి అనితమ్మను సత్కరించిన అమరావతి మహిళ రైతులు..




నక్కపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనితమ్మను రాజధాని ప్రాంతానికి చెందిన పోరాట జేఏసీ మహిళా రైతులు కలసి ఘనంగా సత్కరించారు. అమరావతి రాజధాని కోసం పోరాటం చేసే సమయంలో ఎంతో ధైర్యాన్ని నింపి రైతులు చేసే పోరాటానికి వెన్నుదన్నుగా నిలబడి ప్రధానంగా మహిళలు పక్షాన పోరాటం చేసిన మీలాంటి మహిళకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి నిర్ణయంతో రాష్ట్రంలో ఉన్న మహిళలకు ధైర్యం కలిగేటట్టు హోం మంత్రి పదవులు ధైర్యవంతురాలు అయిన మీకు అప్ప చెప్పడం ఎంతో సంతోషమని సత్కరించిన సమయంలో అనితమ్మతో రాజధాని మహిళ రైతు ముచ్చటించారు. సుమారు నాలుగేళ్ల పోరాటానికి ప్రతిఫలం దక్కిందని పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు అనే నినాదానికి టిడిపి ద్వారా సాధ్యమైందని రాజధాని సాధించుకోగలిగామని మహిళలు అనితమ్మ వద్ద అన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో పడిన ఇబ్బందులు 15 రోజుల్లో పక్కకు పోయాయని ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ సందర్భంగా రాజధాని మహిళ రైతులతో అనితమ్మ మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులు దీవెనలతో మీ కష్టాన్ని దేవుడు గుర్తించి దానికి పరిష్కార యోధుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,తద్వారా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వీరిద్దరికీ తోడు ధైర్యాన్ని నింపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంటి వారి దీవెనలు ఉండబట్టే సాధించుకోగలిగామని అనితమ్మ రైతులకు చెబుతూ మరింత ధైర్యాన్ని నింపారు.


## కక్షతో తప్పించారు..విధుల్లోకి తీసుకోండి ...నారా లోకేష్‌కు కళ్యాణ మిత్రుల వినతి

నక్కపల్లి, జూన్ 20, ప్రభాతవార్త



గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం టిడిపికి చెందిన వాళ్ళమని కక్షతో కళ్యాణ్ మిత్రులను విధుల నుంచి తప్పించారని అప్పట్నుంచి జీవనోపాధిలాక నానా అవస్థలు పడుతున్నామని, అమరావతి రాజధాని మంగళగిరిలో ప్రతిరోజు నిర్వహిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మాత్యులు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బాల్లో కళ్యాణ్ మిత్రులు బుధవారం కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ దృష్టికి కళ్యాణ్ మిత్రులు సత్య, భాను, నాగరత్నం, అరుణ, భార్గవులు గత పరిస్థితులన్నీ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన నారా లోకేష్ కళ్యాణ మిత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వ పరంగా ఎటువంటి సహకారం అందించాలని అనేది పూర్తిస్థాయిలో పరిశీలించి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వారికి జరిగిన అన్యాయాన్ని నారా లోకేష్ వద్ద వివరిస్తూ కన్నీరు పెట్టుకున్నారు.

## రెవెన్యూ మంత్రి అనగాన సత్య ప్రసాదును కలిసిన కొప్పిశెట్టి



నక్కపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాన సత్య ప్రసాద్‌ను రాష్ట్ర హోమ్ శాఖ మాత్యులు వంగలపూడి అనితమ్మ ఆధ్వర్యంలో నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కలసి మండలానికి సంబంధించిన పలు రెవెన్యూ విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## అక్రమమా నీ రేటెంత ..!

### జోన్-2 పరిధి విశాలాక్షినగర్‌లో గ్రీన్ బెల్టు కబ్జా -ఆరిలోవ హెల్త్ సిటీలో నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్మాణం -జోన్-2లోని 43వ సచివాలయ పరిధిలో ప్రభుత్వ భూమిలో నిర్మాణం -జోన్-3 లోని 135,115వ సచివాలయాల పరిధిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ కట్టడాలు -కొమ్ముకాస్తున్న ప్లానింగ్ సెక్రటరీలు -ఆమ్యామ్యాల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు..! -జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ చర్యలు చేపట్టాల్సిందే..

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

గ్రేటర్ విశాఖ పరిధిలో అక్రమ్, ఆ కట్టడాలను సక్రమం చేయడానికి ఓ రేటు ఉంది. ఆ రేటు కుదిరితే ఎంతటి అక్రమ నిర్మాణమైనా సక్రమం కావాల్సిందే.. ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేయడం మామూలు విషయంగా మారిపోయింది. లేటెస్ట్‌గా అక్రమార్కులు పచ్చదనాన్ని కూడా పెకలించి నిర్మాణాలు చేపడుతున్నారు. జాతీయ రహదారికి రెండు వైపులా గ్రీన్ బెల్ట్‌ను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతూ విశాఖను గ్రీన్‌గా తయారు చేస్తుంటే, కొందరు కబ్జాదారులు గ్రీన్ బెల్టును కూడా వదిలిపెట్టకుండా కబ్జా చేస్తున్నారు. తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేష జరిపించి గ్రీన్ బెల్టును జిరాయితీ భూమిగా మార్చేస్తున్నారు. అలాగే గ్రేటర్ పరిధిలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంభందిత అధికారులు, సిబ్బంది చోద్యం చూడడం వెనుక అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### గ్రీన్ బెల్టు కబ్జాపై చర్యలేవి...

విశాఖ నగరంలోని జోన్-2 పరిధిలో గ్రీన్ బెల్టును సైతం అక్రమార్కులు కబ్జా చేస్తున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని విశాలాక్షినగర్లో ఉన్న గ్రీన్ బెల్ట్ ఆక్రమణకు గురైంది. విశాలాక్షినగర్ లో నాటు కోళ్లు అమ్మే ప్రాంతంలో సుమారు రూ.3 కోట్ల విలువజేసే ప్రభుత్వ స్థలాన్ని చదునుచేసి కబ్జా చేయడంతో పాటుగా నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి అది ప్రయివేటు స్థలంగా చెప్పుకోవడం విశేషం. దీనిపై అధికారులకు పలు ఫిర్యాధులు అందడంతో రెవెన్యూ అధికారులు స్పందించి ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేసినప్పటికీ అందులో ఉన్న నిర్మాణాలను మాత్రం తొలగించలేదు. ఎప్పటికప్పుడు కబ్జాకు గురైన గ్రీన్ బెల్టు స్థలాన్ని స్వాధీనం చేసుకొంటామని అందులో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని అధికారులు చెప్పుకొస్తున్నారే తప్పా ఆచరణలో పెట్టకపోవడం విశేషమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.మూడు కోట్ల విలువైన స్థలం కబ్జాకు గురైనా అధికారులు మౌనంగా ఉండడం పలు అనుమానాలు తావిస్తోంది. గ్రీన్ బెల్టు కబ్జా వ్యవహారంలో సంబంధిత టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులకు భారీగా ముడుపులు అందాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పచ్చదనానికి పాతర వేసే విధంగా కబ్జాదారులు గ్రీన్ బెల్టు ఆక్రమించడం ఆపై జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టి సారించి యాక్షన్లోకి దిగితేనే తప్పా అక్రమార్కుల బెండు సరిచేయలేరని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్మాణం..చర్యలు శూన్యం..

ఆరిలోవ హెల్త్ సిటీలో భారీ అక్రమ నిర్మాణం జరుపుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఆసుపత్రి నిర్మాణం చేస్తున్న సంభందిత అధికారులు మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ అక్రమ నిర్మాణం వెనుక లక్షలాది రూపాయలు చేతులు మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీఆర్టీఎస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న గ్రీన్ బెల్టును కబ్జా చేసి మరీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టుతున్నట్టు విమర్శలు లేకపోలేదు. అలాగే సెట్ బ్యాక్స్ వదలకుండా ఈ భారీ నిర్మాణం జరుగుతున్నట్టు తెలుస్తుంది. స్థానిక సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీ శ్యామ్ ఈ వ్యవహారంలో చక్రం తిప్పుతున్నట్టు తెలుస్తుంది. దీనిపై ప్రభాతవార్త రెండు పర్యాయాలు కథనాలు ప్రచురించినా అధికారులు స్పందించ లేదు. చర్యలేవని ప్రశ్నిస్తే నోటీసులు ఇవ్వడం జరిగిందని, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ప్లానింగ్ సెక్రెటరీ దాటవేయడం షరా మామూలు. అధికారులు భారీగా ముడుపులు తీసుకున్నారని అందుకనే చర్యలు చేపట్టలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకొంటున్నారు..

### జోన్-2 43వ సచివాలయ పరిధిలో ప్రభుత్వ భూమిలో నిర్మాణం

మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధి జోన్-2 పరిధిలో యధేచ్చగా అక్రమ నిర్మాణాలు జరుపుకున్నారు. ముఖ్యంగా ఇక్కడి 43వ నెంబర్ సచివాలయ పరిధిలోని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ ఎదురుగా చైతన్య టెక్నో స్కూల్ వెనుకన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. అంతకంటే విచిత్రం ఏంటంటే.. ఎటువంటి డాక్యుమెంట్స్ లేకుండానే ప్లాన్ అప్రూవల్ ఇచ్చి మరీ నిర్మాణం జరిపిస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు.. దీనిపై పలు ఫిర్యాదులు అందుతున్నా ప్లాన్ ఉందని చర్యలు చేపట్టకపోవడం విశేషం.. ఎటువంటి పత్రాలు లేకుండా ప్లాన్ మంజూరు చేయించిన సదరు అధికారులపై చర్యలేవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జోన్-2 టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యాలు బయటకు తెలుస్తూనే ఉన్నాయి.

### జోన్-3లోని 135, 115వ సచివాలయాల పరిధిలో అక్రమ కట్టడాలు..

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని జోన్-3 పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరందుకొంటున్నాయి. ఇక్కడి 135 నెంబర్ సచివాలయ పరిధి మద్దిలపాలెం, రామాలయం దగ్గర ఓ వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపడుతున్నాడు. విలేకరి ముసుగు ధరించి సదరు వ్యక్తి ఈ నిర్మాణం చేస్తుండడం గమనార్హం. సాధారణ ప్రజలు నిబంధనలు కొంచెం అటు ఇటు ఇళ్ల నిర్మాణాలు చేస్తేనే హడావిడి చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు ఈయన గారి విషయంలో మౌనం ఎందుకు ప్రదర్శిస్తున్నారో..? అలాగే 115 సచివాలయం పరిధిలో ఓ రాజకీయ నాయకుడు అక్రమ నిర్మాణం జరుపుతున్నాడు. టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడానికి సదరు కార్పొరేటర్ స్థాయి నాయకుడు భారీగానే లంచాలు సమర్పించాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జోన్-2 పరిధిలో ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంభందిత టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటేశ్వరరావుగానే సిపిఒ గానీ మౌనం వహించడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## వైజాగ్‌కి మెట్రో యోగం ఉందా?

### జగన్ ప్రభుత్వం చేతులెత్తేసింది -బాబు ప్రభుత్వమైనా సాధిస్తుందా? -కేంద్రంతో ఉన్న మైత్రి అయినా సాధిస్తుందా? -పాజిటివ్ ఊహాగానాలు చేస్తున్న జనంలి -పట్టాలెప్పుడు ఎక్కుతానా అని ఎదురు చూస్తున్న మెట్రో

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మెట్రో రైలు జనం ఊహల్లోనే ఉండిపోతుందా నిజంగా పట్టలెక్కుతుందా అనే సంశయం విశాఖ జనంలో కొత్త రెక్కలు తొడుగుతుంది. జగన్ ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టు అంచనాలు, డీపీఆర్ తయారీ అంటూ కాలయాపన చేసి అటు కేంద్రం దృష్టికి కనీసం ప్రతిపాదనలు కూడ చేయకుండా కాలగర్భంలోనే కలిసిపోయింది. మళ్ళీ అధికారంలోకి వస్తుందనే ఆశ ఆ పార్టీ సభ్యులకే లేదు, ఇప్పుడు ఆ పార్టీని నమ్ముకున్న వారికీ లేదు. అయితే టీడీపి మద్దతుదారులైన వారు మాత్రం ఈ సారి మాత్రం మెట్రో రైలు వచ్చే తీరుతుందని ఆశిస్తున్నారు. దేశంలోని ప్రధాననగరాల్లో మెట్రో రైలు సేవలు క్రమంగా అందుబాటులోకి వస్తుండగా ఏపీలో అతిపెద్ద నగరంగా ఉన్న విశాఖకు మాత్రం అది ఇంకా అందని ద్రాక్షగానే ఉంది. రాష్ట్ర విభజన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో డీపీఆర్ దశ వరకు వెళ్లినా.. జగన్ ప్రభుత్వ రాకతో ప్రాధాన్యాలు తలకిందులయ్యాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుపై ఆశలు చిగురిస్తున్నాయి. ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు విశాఖపై ఎప్పుడూ సానుకూల ద్రుక్పతంతోనే ఎప్పుడూ ఉండడం తెలిసిందే. హుదూద్ తుఫాన్ సంఘటన దగ్గర నుండి విశాఖకు దగ్గరైన చంద్రబాబు నాయుడు రాష్ట్రం మొత్తం మీద దెబ్బతిని గత ఎన్నికల్లో జగన్‌ని గద్దె ఎక్కించినా విశాఖలో మాత్రం ప్రధాన స్థానాల్లో మాత్రం టిడిపికే పట్టం కట్టారు ఇక్కడి జనం. తాజా ఎన్నికల్లో కూడ రాష్ట్రం అంతా టిడిపీ కూటమికి జయకేతనం ఎగరేయడం ఒక ఎత్తైతే రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీని పల్లా శ్రీనివాసరావుకి టీడీపిలోనూ, వంశీ కృష్ణ శ్రీనివాస్‌కి జన సేన పార్టీ లోనూ విశాఖ ప్రజలే మెజార్టీ ఇచ్చి ప్రత్యేకతను చాటుకున్నారు. అందుకే చంద్రబాబు నాయుడు కూడ పల్లా శ్రీనివాసరావుకు టీడీపి రాష్ట్ర అధ్యక్షుని హోదా ఇచ్చారు. అంతటితో ఆగకుండా వంగాలపూడి అనితకు హోమ్ మినిస్టర్ పదవి ఇచ్చి ప్రత్యేకత చాటుకున్నారు. పైగా విశాఖను ప్రత్యేకంగా చూస్తానని ఆర్థిక పురోగతి నేపథ్యంలో అభివృద్ధి చేస్తానని చంద్రబాబు నాయుడు ప్రకటించారు కూడ. అధికార పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడ విశాఖపట్ల తనకున్న అవ్యాజ ఆపేక్షను ప్రకటిస్తూనే ఉన్నారు కూడ. మరో పక్క చంద్రబాబు నాయుడు విశాఖ ఉక్కు పరిరక్షణకు పావులు కదుపుతూ ప్రయివేటీకరణ జరగకుండా ఇప్పటికే సానుకూల సంకేతాలు వచ్చేలా చేస్తున్నారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ప్రధాని మూడీతో గతంలో లాంటి గ్యాప్ బదులు చేరువై కీలకంగా చంద్రబాబు మారిన నేపథ్యం ప్రస్తుతం ఉంది. ఈ పాజిటివ్ పరిస్థితుల్లో విశాఖకు మెట్రో రైలు వచ్చేలా చేసి విశాఖను అగ్ర స్థానంలో నిలిపి చంద్ర బాబు నాయుడు పెట్టుబడులు రప్పించి విశాఖను టాప్‌లో ఉంచుతారని అందరూ భావిస్తున్నారు. అలా విశాఖను టాప్‌లో ఉంచే పనిలో భాగంగా మెట్రో ప్రాజెక్టు అవసరం కేంద్రానికి వివరించి గతంలో తన్ హయాంలోనే పట్టలెక్కాల్సిన మెట్రో రైలు ఇప్పుడు కూతలు పెట్టి పరుగులు పెడుతుందని అంచనాలు వేస్తున్నారు.

## స్టీల్‌ప్లాంట్ ఫైలు పెండింగ్‌లో ఉంది..

గాజువాక, జూన్ 20, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఫైల్ పెండింగ్‌లో ఉందని తెలిపారు. ప్రైవేటీకరణ ఇప్పట్లో జరగదని.. ప్రజలు, కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని కొనుగోలు చేసేంత పెద్ద సంస్థలు ప్రస్తుతం కనిపించడం లేదని, సంస్థకు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. అతి త్వరలో రూ.3 వేల కోట్లు మంజూరు చేసే అవకాశం ఉందని తెలిపారు.

## కొత్త విక్స్ డబుల్ పవర్ కాఫ్ డ్రాప్స్ పెద్ద మాత్ర

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

పవర్‌హోస్ బ్రాండ్ అంబాసిడర్ రణవీర్ సింగ్ విక్స్‌కు సంబందించిన అతిపెద్ద వర్తా విక్స్ మాత్ర ఇప్పుడు మరింత పెద్దదైంది. ఐకానిక్ త్రిభుజాకార విక్స్ కాఫ్ డ్రాప్స్ మొట్టమొదటి డబుల్ పవర్డ్ ట్రాన్సఫర్మేషన్‌ను ఆవిష్కరించారు. సాహిల్ సేథీ కేటగిరి లీడర కన్స్యూమర్ హెల్త్‌కేర్ మాట్లాడుతై విక్స్ తో ఖిచ్‌ఖిచ్ దూరం చేసుకోండి. ఐకానిక్ బ్రాండ్ జింగిల్ ప్రతి ఒక్కరికీ సుపరిచితమే ఖిచ్ ఖిచ్ రహిత స్వరంలో మాట్లాడేందుకు భారతీయులకు సహాయపడిని వ్యామోహాన్ని తక్షణమే కలిగిస్తుంది.

## మహిళలు బాలింతల కోసం రోగనిరోధకత షెడ్యూల్ విడుదల

### -ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా



విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్ అండ్ గైనా కాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా మహిళల కోసం సమగ్ర రోగనిరోధక టీకాల షెడ్యూల్‌ను ఆవిష్కరించింది. ఇది మహిళలు పొంద వలసిన అవసరమైన టీకాల సమగ్ర జాబితాను ప్రతి టీకా సిఫార్సు ఫ్రీక్వె న్సీని తెలియజేస్తుంది ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా ఎంఎస్‌డీ ఫార్మా మహిళల ఇమ్యునైజేషన్ సంబం ధించి అవగాహన పెంచేందుకు భారత దేశ వ్యాప్తంగా మహిళల్లో టీకా నివా రింపగల వ్యాధులను నిరోధించడంలో సహాయపడటానికి సహకరిం చాయి. ఇటీవల ముంబయి లోజరిగిన ఒక కార్యక్రమంలో నటి, మహిళా ఆరోగ్య ఛాంపియన్ కాజల్ అగర్వాల్ ఇమ్యునైజేషన్ ఆవిష్కరించింది. ఆమె ఫోగ్సి అధ్యక్షురు డా.మాధురి, పటేల్, సెక్రటరీ ఫోగ్సి జనరల్ ప్రొఫెసర్ డా. హృషికేష్ పాయ్ ఫోగ్సి తక్షణ గత అధ్యక్షురాలు ఫిగో లో ప్రస్తుత ట్రస్టీ డా. రేష్మాపాయ్ ఫోగ్సి గత అధ్యక్షురాలు డా. నందితా పాల్షెట్కర్ నాయకత్వం వహిస్తున్న ఫోగ్సి ఆంకాలజీ కమిటీ ఛైర్మన్ డా.ప్రియ గణేష్‌కుమార్‌తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనం తరం టీకా నివారణ వ్యాధుల ప్రాముఖ్యత పై వక్తలు చర్చాగోష్టి నిర్వహించారు. ఫోగ్సి అధ్యక్షుడు డా. జయదీప్ తంక్ మాట్లాడుతూ మహిళల నివారణ ఆరోగ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయి ని సూచిస్తుంది ఈ సమగ్ర వనరు స్త్రీల వైద్యులు ఇద్దరికి స్పష్టమైన కార్యాచరణ మొత్తం సమాజానికి ప్రయోజనం చేకూరుస్తుందని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను అని ఫీవ వ్యక్త చేశారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం అంతర్జాతీయ యోగా దినోత్సవం

### డా.అపర్ణ కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్



విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

వేగవంతమైన జీవితంలో యోగా చాలా ముఖ్యమైనదని యోగా చేయడం వల్ల మీరు ఆరోగ్యంగా ఉండడమే కాదు అనేక వ్యాధులకు దూరంగా ఉంటారు. గత కొన్ని ఏళ్ళుగా చాలా మంది యోగా ను తమ దినచర్యలో భాగంగా చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని భారతదేశం సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలు ప్రతి సంవత్సరం జూన్ 21 నిర్వహిస్తున్నారు. యోగాకు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పుంది అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రజల్లో శారీరక మానసిక ఆరోగ్యానికి యోగా ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. యోగ ఆభారతదేశంలో వేల సంవత్స రాల క్రితం ఉద్భవించింది. థీమ్ స్వయం సమాజం కోసం యోగా ఈ థీమ్ వ్యక్తిగత సామాజిక శ్రేయస్సు పెంపొం దించడంలో యోగా యొక్క ద్వంద పాత్రను హైలెట్ చేస్తుంది. అంతర్జాతీయ అవగాహన సంపూర్ణ శ్రేయస్సు ఐక్యతను పెంపొ ందించడం మానసిక ఆరోగ్యం స్వీయ సమాజం కోసం యోగా సాంస్కృతిక వారసత్వాన్ని నిర్వహిం చడం వీటిపైన అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ప్రాముఖ్యత మనసు దృఢంగా మార్చడంలోనూ ఒత్తిడిని నివారించడంలోనూ మెదడు పనీతీరును మెరుగుపరచడంలో ఇలా ఎన్నో విధాలుగా యోగ ఉపయో గపడుతుంది. యువకులలో సైతం హార్ట్ ఫెయిల్యూర్ బారిని పడుతున్నారు. కాబట్టి సరైన వ్యాయామం విశ్రాంతితో పాటు మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే గుండెను ఆరోగ్యంగా ఉండవచ్చు గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి శీర్షాసనం భుజంగాసనం, వాలసనంలాంటి ఆసనాలు ఉపయోగపడుతాయి.

## అడల్ట్ వ్యాక్సినేషన్ కోసం సీఓఈ ప్రారంభించిన ఫైజర్



విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో పెద్ద వయసు వ్యక్తులకు వ్యాకి నేషన్ కోసం ప్రత్యేక సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్‌ని ప్రారంభించేందుకు ఫైజర్ ఇండియ కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ భాగస్వామ్యం చేసుకు న్నాయి. టీకా ద్వారా నిరోధిం చబడే వివిధ వ్యాధులకు వ్యతి రేకంగా రోగని రోధక ప్రక్రియను బలోపేతం చేయ డానికి ఉద్దేశిం చబడింది. ఈ వ్యాధులలో న్యుమోకాకల్ వ్యాధి, హెపటైటిస్ ఎ, బి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ఇన్ఫ్లుఎంజా ఉన్నాయి. హాస్పిటల్ ఎండి డా. సతీష్‌కుమార్ పెతకంశెట్టి ఈడీ డా.టి.సాయిబల రామ కృష్ణ, డైరెక్టర్ డా.ఆర్ గోపాలరాజు, ఆర్‌సిఓఓ డా.బాలాజీ గోలి, సిఓఓ జి సుకుష్‌రెడ్డి, పల్మ నాలజిస్టులు డా. కె ఎస్ ఫణీంద్ర కుమార్, డా.సిహెచ్ భరత్, డా. కెఎస్ ఫణీంద్ర కుమార్ డా.సిహెచ్ భరత్ డా.ఆర్ వి రవి కన్నబాబు, మాట్లాడుతూ కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో వ్యాధి నివారణ టీకాలు వేయడంలో ముందంజలో ఉండటానికి కృషి చేస్తున్నామన్నారు. ఫైజర్ సహకారంతో చేపట్టిన పెద్దలకు వ్యాక్సినేషన్ ను గణనీయంగా పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలను నొక్కి చెబు తుంది అని అన్నారు. వ్యాక్సిన్ సైన్స్ మెడికల్ ఇన్నోవేషన్‌లో దశాబ్దాల అనుభవం నైపుణ్యంతో ప్రజారోగ్యాన్ని ప్రోత్సహిం చడానికి టీకా ప్రక్రియను వేగవంతం చేయడానికి ఉపయోగంగా నిలుస్తాయని అన్నారు.

## విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలి : సిఐ



ఆరిలోవ, జూన్ 20, ప్రభాతవార్త

చెడు అలవాట్లుకు దూరంగా ఉండి చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, టీనేజీ వయస్సు నుండే విద్యార్థులు మంచి నడవడిక, మంచి ఆలోచనలు చేస్తూ చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆరిలోవ సీఐ జి. గోవిందరావు అన్నారు. ఈ మేరకు గురువారం ఆరిలో భారతీ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థి దశ నుండే గంజాయి పీల్చడం, సిగరెట్లు తాగడం వంటి దురలవాట్లకు పాల్పడుతున్నారని అటువంటి వారితో స్నేహం చేయరాదన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి మంచి స్నేహాలు చేస్తూ ఉన్నతమైన గోల్స్ పెట్టకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అవగాహన కార్యక్రమంలో సూచించారు. భారతీ స్కూల్ విద్యార్థులు, ఆరిలోవ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేటిఎంతో భాగస్వామ్యం చేసుకున్న శాంసంగ్

ఆరిలోవ, జూన్ 20, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ఈ రోజు శాంసంగ్ వాలెట్ పై విమాన, బస్సు సినిమా మరియు ఈవెంట్‌ల టిక్కెట్ బుకింగ్‌లను, భారతదేశపు ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ పేటిఎం బ్రాండ్‌ను కలిగి ఉన్న ఒన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ప్రారంభించింది. శాంసంగ్ వాలెట్ ద్వారా వినియోగదారుల సౌకర్యవంతమైన మరియు ఇంటిగ్రేటెడ్ బుకింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా వినియోగదారుల సౌకర్యాన్ని మెరుగుపరచడం ఈ భాగస్వామ్యం లక్ష్యం పేటిఎం ద్వారా విస్తృత శ్రేణి సేవలకు ప్రాప్యతను ఇది సులభతరం చేస్తుందన్నారు. ఈ భాగస్వామ్యంతో, గెలాక్సీ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఇప్పుడు విమానాలు, బస్సు బుకింగ్‌లు, సినిమా టిక్కెట్‌ల కొనుగోళ్లు మరియు ఈవెంట్ బుకింగ్‌తో సహా పేటిఎం యొక్క సూట్ సేవలకు సౌకర్యవంతమైన యాక్సెస్‌ను కలిగి ఉంటారు, ఇవన్నీ శాంసంగ్ వాలెట్‌లో విలీనం చేయబడ్డాయి. శాంసంగ్ ఇండియా మరియు పేటిఎం త్వరలో కొత్తగా ప్రారంభించనున్న సేవలలో మొదటి బుకింగ్‌లపై రూ.1150 వరకు అద్భుతమైన తగ్గింపు ఆఫర్‌లను పరిచయం చేయనున్నాయి.

## వినియోగదారులకు అందుబాటులో స్కోడా

ఆరిలోవ, జూన్ 20, ప్రభాతవార్త

ప్రీమియం కార్లలో స్కోడా ఇప్పటికే ఎన్నో మోడల్స్ భారతీ యల్ని ఆకట్టుకున్నాయని సంస్థ బ్రాండ్ డైరెక్టర్ పీటర్ బనేబా ఓ ప్రకటనలో తెలిపారు. బ్రాండ్ను మరింత అందు బాటులోకి తెచ్చే కార్యక్ర మాలను స్కోడా ఎప్పటికప్పుడు చేస్తూనే ఉంటుందని, దానికి కొనసాగింపుగా, కుషాక్, స్లావయాలను అధిక విలువతో ప్రకటించిందన్నారు. కుషాక్, స్లావి యాకు నిర్దేశించిన సరికొత్త ధరలు పరిమిత కాలానికే అందు బాటులో ఉంటా యన్నారు. విస్తృత వైన వినియోగదారులకు బ్రాండ్ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఈ సరికొత్త కాంపాక్ట్ ఎసయూవీ లాంచ్ చేయడం ద్వారా వినియోగదారుల బేస్ను మరింత పెంచుకునే అవకాశముందన్నారు.


స్వతంత్ర వార్త

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

మాడుగుల, చోడవరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 24-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి

దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా

సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెంబర్ 9848306312


## విజయనగరం-రాయగడ-కోరాపుట్ సెక్షన్‌ను తనిఖీ చేసిన జీఎం

విశాఖపట్నం,జూన్20 ప్రభాతవార్త



ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ గురువారం విజయ గరం-రాయగడ- కోరాపుట్ సెక్షన్‌లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యాచరణ సామర్థ్యంపై దృష్టి సారించి వివర ణాత్మక తనిఖీని నిర్వహించారు. డివిజనల్ రైల్వే మేనే జర్ సౌరభ్ ప్రసాద్, చీఫ్ ట్రాక్ ఇంజ నీర్ కె.దనుంజయ రావు, ఛీఫ్ ఫ్రైట్ ట్రాన్స్ పోర్టు మేనేజర్ దిబ్బం జన్ రాయ్ ఇతర సీనియర్ అధికారు లతో కలిసి ఈ ప్రాంతంలో కొనసాగుతున్న వివిధ ప్రాజెక్టు లను సమీక్షించడం లక్ష్యంగా జరిగింది. తనిఖీ సందర్భంగా ఫంక్వాల్ రాయగడ ప్రాంతంలో ట్రాఫిక్ సౌకర్యాల పనుల పురోగతిని అంచనా వేశారు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ట్రాఫిక్ నిర్వహణ కార్యక్రమాలు, అతుకులు లేని రైలు కార్యకలాపాలు మెరుగైన చలనశీలతపై వివరణాత్మక సమీక్షలు నిర్వహించారు. కొనసాగుతున్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జనరల్ మేనేజర విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ, దమజోడితో సహా పలు స్టేషన్‌లకు కూడా తనిఖీ చేశారు.అక్కడ ప్రయాణీకుల సౌకర్యాలు, వన్‌స్టేషన్ వన్ ప్రోడక్ట్ స్టాల్స్, విశ్రాంతి గృహాలు సిబ్బంది లాబీలు, వెయిటింగ్ హాల్స్ ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, తదితర వాటిని తనిఖీ చేశారు. ఫిడ్‌బ్యాక్‌ను సేకరించి స్టేషన్‌ల భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళి కలను సమీక్షించారు. వీటితో పాటు జనరల్ మేనేజర్ రెట్టింపు పనులు, పంపులు, వంతెనలు, సొరం గాలు భద్రతా చర్యలు పురోగతిపై దృష్టి సారించి విభాగం విండో ట్రైలింగ్ తనిఖీని నిర్వహించారు.

## అత్యాధునిక టెక్నాలజీతో జె.స్టూడియో నాలుగో బ్రాంచ్ ప్రారంభం

విశాఖపట్నం,జూన్20 ప్రభాతవార్త



బ్యూటీ సేవలలో అత్యాధునిక సేవలతో పేరుగాంచిన జే.స్టూడియో నాలుగో బ్రాం చ్‌ను సిరిపురం విఐపీ రోడ్‌లో గురువారం ప్రారంభించారు. ఈ బ్రాంచ్‌ని ప్రముఖ సినీ తార వానీ రోజ్, ప్రముఖ మోడల్‌మా నస చౌదరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సినీ తార హానీ రోజ్ మాట్లాడుతూ ప్రఖ్యాతిగాం చిన జె.స్టూడియో ప్రారంభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అధునాతనంగా అడ్వాన్స్ టెక్నాలజీతో కాస్మ టాలజీ సేవలు ఇస్తున్నారని కొత్త బ్రాంచ్ ప్రారంభసందర్భంగా ఎన్నో ఆఫర్లు ఇస్తున్నారని చెప్పారు. దీనిని అందరు వినియోగించుకోవాలని కోరారు. తను నటించిన సినిమా మలయాళం తెలుగులో విడుదల కాబోతుందని తెలుగులో కూడా బ్రాండ్స్‌ని ఏర్పాటు చేశామని నాలుగో బ్రాంచ్ చాలా అత్యాదునిక టెక్నాలజీతో ఏర్పాటు చేశామని దీనిలో కాస్మటాలజీ బ్రైడల్ మేకప్, హెయిర్ ఆయుర్వేద సేవల ఇస్తున్నామని తెలిపారు. జే.స్టూడియో అధినేత జ్యోతి,రవి తదితరులు పాల్గొన్నారు.

## మల్లీశ్వరస్వామి వారి కల్యాణం



జగదాంబ, జూన్ 20, ప్రభాతవార్త

శ్రీబాలా త్రిపుర సుందరిదేవి సహిత శ్రీ మల్లే శ్వర స్వామి వారి ఆలయం 33వ వార్షికోత్సవం సందర్భంగా కమిటి సారథ్యంలో ఆలయ అర్చకులు శైవాగమ సాంప్రదాయంలో వేదొక్తంగా మం గళధ్వని వేదమంత్రాల మధ్య వేడుకగా వార్షిక కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా పల్లకితో తిరువీధి మహోత్సవాన్ని నిర్వహించి అనంతరం శ్రీవిఘ్నేశ్వర పూజను ఆచరించి తదుపరి భక్తు సమక్షంలో కళ్యానోత్సవాన్ని జరిపారు.ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజ శేఖర్ కళ్యానోత్సవానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఆలయ ప్రధాన ధర్మకర్త ఎం.కృష్ణంరాజు, ధర్మకర్తలు కెవి సత్యనా రాయణ, ఎం.అప్పారావు.ఎ.వెంకటరమణ కార్యవర్గ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కేసులు

ఆనందపురం, జూన్ 20, ప్రభాతవార్త



రోడ్డు రవాణా శాఖ అధికారులు విస్తృ త్తంగా తనిఖీలు చేసి పలు వాహనాలపై కేసులు నమోదు చేశారు. బోయిపాలెం సింహాచలం కొమ్మాది ప్రాంతాలలో పాఠ శాలలు కళాశాలలు బస్సులను ఆటోలను తనిఖీ చేశారు. ఈమేరకు ఒక ఆటోను సీజ్ చేసి రెండు బస్సులు రెండు ఆటోల పై కేసులు నమోదు చేశారు. ఈనెల 17నుంచినిర్వహిస్తున్న తనిఖీల్లో ఇప్పటి వరకు 27వాహనాలపై కేసులను నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. తనిఖీలలో రవాణాశాఖ అధికారులు ప్రవీణ్‌కుమార్, గణేష్ రెడ్డి, మాధవి, మన్మోహన్‌రాజారావు సుమన్‌కుమార్ పాల్గొన్నారు.



## వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ఆరిలోవ, జూన్ 20, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల లీలా సుందరయ్యనగర్‌లో గురువారం సాయిబాబా ఆలయం 14వ వార్షికోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, లీలా సుందర్యనగర్ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, మద్దిల రాజశేఖర్, గాడి సత్యం తదితరులు పాల్గొన్నారు.


## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని ప్రకటన చేయించాలి

### స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి - నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

విశాఖపట్నం,జూన్20 ప్రభాతవార్త



స్టీల్ ప్లాంగ ప్రైవేటీకరణ నిలిపివేస్తూ కేంద్రప్రభుత్వంతో రాష్ట్రప్రభుత్వం ప్రకటన చేయించాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ప్రధాన కర్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ డిమాండ్ చేసారు. గురువారం జగదాంబ సిఐటీయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరులసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తోపాటు పబ్లిక్ సెక్టార్ కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, కో కన్వీనర్ కె.కుమార్ మంగళం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలోనూ విశాఖలోనూ గత 1225రోజులుగా కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతున్నారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని ప్లాంట్ పూర్తిగా పరిరక్షిస్తామని చంద్రబాబునాయుడు పవన్‌కళ్యాణ్ ,భరత్, పల్లా శ్రీనివాస్, గాజవాక వద్ద గల మీటింగ్‌లో తెలిపారరని గుర్తు చేశారు. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్దతుతోనే కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం నడుస్తుందని తెలిపారు. తక్షణమే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వంతో ప్రకటనచేయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చీపురుపల్లి, కింతాడ, గర్భాంలో ఉన్న గనుల లీజ్‌ను తక్షణం పునరుద్దరించాలని ప్లాంట్ ఉత్పత్తికి అవసరమైన అన్ని ముడిసరుకులను సరఫరా చేయాలని ఆయన కోరారు.



## నావల్ సిబ్బంది ఆధ్వర్యంలో యోగా

విశాఖపట్నం,జూన్20 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగాను పురస్కరించుకొని భారత నావికాదళానికి చెందిన తూర్పు నౌకాదళం స్వయం సమాజం కోసం యోగా అనే థీమ్‌తో నిర్వహించనున్నారు. సముద్రం ఒడ్డున ఉన్న నౌకాదళ సిబ్బంది తమ నైపుణ్యం, వృత్తిపరమైన వ్యక్తిగత చతురత, సామార స్యాన్ని మెరుగుపరచడానికి యోగాను అభ్యసిస్తున్నారు. భారతీయ నావికాదళం యొక్క వెల్‌నెస్ ప్రోగ్రామ్‌లో యోగా అంతర్భాగంగా ఉంది. దీని కోసం సిబ్బందిలో శారీరక మానసిక శ్రేయస్సును అవలంభించుకోవడానికి ఉపయోగపడుతుంది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

జోన్2 డివిజన్ 11 కెవి వుడా ఫీడర్ 33/11 కెవి నిర్వహణ పనుల నిమిత్తం బ్లాక్ 55 11కెవి ఓసన్‌గ్రీన్స్ 33/11 కెవి వడ్లపూడి 55ప్రాంతాల్లో ఈనెల 21వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వుడా పిహెచ్5, పిహెచ్-2,పిహెచ్-7, సైమన్ నగర్, ఫకీర్ తకీ యా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆపరేషన్స్ జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.కె.నాయుడు తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆర్నెల్లలో అందిస్తాం: టిడ్కో ఇళ్లను పరిశీలించిన గంటా

భీమునిపట్నం, జూన్ 20, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన టిడ్కో ఇళ్లను ఆర్నెల్లలో పూర్తి చేసి లబ్ధి దారులకు అందిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. పేదల ఇళ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుందని ఆయన తెలిపారు. 6వ వార్డు పి.ఎం.పాలెం లాస్ట్ బస్టాప్ దగ్గర నిర్మాణ దశలో వదిలేసిన టిడ్కో ఇళ్లను గురు వారం పరిశీలించారు. అర్బన్ ప్రాంతంలో మురికివాడలు పెరగకుండా టిడిపి ప్రభుత్వం రూపొందించిన టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వదిలేసిందని విమర్శించారు. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ఇళ్లను హాల్, బెడ్ రూం, కిచెన్, బాత్రూంలు ఉండేలా డిజైన్ చేశామన్నారు. పేదవాడి సొంతింటి కలను నిజం చేసేలా చేపట్టిన టిడ్కో ఇళ్ల నిర్మాణా లకు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల అర్హతల విషయంలో నెలకొన్న సమ స్యలను కూడా పరిష్కారం చేస్తామన్నారు. నిర్మాణానికి నోచుకోని హుద్ హుద్ ఇళ్లను పూర్తి చేయడంపై కూడా దృష్టి సారిస్తామని చెప్పారు. బక్కన్నపాలెంలో 6 ఎకరాల్లో 8 బ్లాకుల్లో 365 చదరపు అడుగుల విస్తీర్ణం గల 384 టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్టు వివరించారు. 254 మందికి రూ.5.41 కోట్ల రుణాలు కూడా అందించడం జరిగిందన్నారు. భీమిలి నియోజకవర్గానికి 3,380 టిడ్కో ఇళ్లు మంజూ రయ్యాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పు 13 లక్షల కోట్లకు చేరిందని, రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అప్పుల కుప్పగా మార్చేశారని దుయ్యబట్టారు. ప్రతి శాఖలో జరిగిన అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, 4 వేలకు పెన్షన్ పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్యం పెంపు ఫైళ్లపై సంతకం చేసి అన్న మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం తమదని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్ బాబు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్, బీజేపీ భీమిలి ఇన్‌చార్జ్ రామానాయుడు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది నిర్బంధం..బాధితుల ఆందోళన

విశాఖక్రైమ్, జూన్ 20, ప్రభాతవార్త



వైసీపీ నేత మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయ ప్రసాద్‌కి చెందిన వెల్ఫేరు గ్రూప్ తమకు చెల్లించాల్సిన బకాయిలను ఇచ్చేవరకూ వూరుకోమని బాధి తులు రెండో రోజు కూడా ఆందోళన కొనసాగించారు. యాజమాన్యం తమను పట్టించుకోక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితులు ఏకంగా కార్యాలయం ప్రధాన ద్వారాన్ని వస్త్రాలతో కట్టేసి మూసేశారు. సిబ్బంది విజ్ఞప్తి చేయడంతో రాత్రి ఏడున్నర ప్రాంతంలో తలు పులు తీసి వారిని బయటకు పంపించారు. బుధవారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు కార్యాలయం వద్ద అందోళన కొనసాగించిన గుడివాడ బాధితులు పోలీసులు జోక్యంతో విరమించి గురువారం ఉదయం తిరిగి ప్రారంభించారు. సిబ్బంది తమ వద్ద చెట్లు లేవని చెప్ప డంతో ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేశారు. తమ బకాయిలను చెల్లించేందవరకూ విశాఖ నుంచి కదిలేది లేదని పోలీసులకు తలనొప్పిగా మారింది. విజయ్‌ప్రసాద్ గానీ ఆయన తరుపున డైరెక్టర్లు వచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తామంతా గుడివాడ ప్రాంతం నుంచి ప్రతినెలరైలులో వచ్చి వెల్లడం తప్ప మేము కట్టిన డబ్బులకు మాకు న్యాయం చేయాలని కోరుతు న్నామని బాధితుల తరుపున బాలాజీ కోరారు. సంస్థ వారు పట్టిం చుకోవడం లేదని పాలసీలు కట్టిన మాకు ఇప్పటి వరకు 70 లక్షల వరకు చెల్లించాలని తీరా ఇప్పుడు మీరు కట్టిన అసలు సొమ్ము మాత్రమే చెల్లిస్తా మని వడ్డీ ఏమి ఇవ్వలే మని చెబు తున్నారన్నారు. చెక్కులు నెల తర్వాత వస్తా యని చెప్పడమేమి టంటూ వస్తాయన చెప్పడమేమిటంటూ మండిపడ్డారు.


వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **Kheraluwala Zahra** W/O Aliasgar Mandlawala R/O 5-177/1/21, Mubarak Villa, Mubarak Colony, Yendada, Vizag, Changing My Name From Kheraluwala Zahra To Zahra Aliasgar Mandlawala W/O Aliasgar Mandlawala Henceforth Being Called As **Zahra Aliasgar Mandlawala** For All Purposes.
(Ro.No.11916)

★ I, **SYED SHAHKILUDDIN** S/O MEERSHAHALI R/O 50-102-3/4, TPT COLONY, SEETHAMMADHARA, VIZAG, changing my name from SYED SHAHKILUDDIN to SYED SHAKEELUDDIN S/O MEERSHAHALI henceforth being called as **SYED SHAKEELUDDIN** for all purposes.
(Ro.No.11926)

★ I, **RAHAMATUNNISHA BEGUM** W/O SYED SHAKEELUDDIN R/O 50-102-3/4, TPT COLONY, SEETHAMMA DHARA, VIZAG, changing my name from RAHAMATUNNISHA BEGUM to RAHMATUNNISA BEGUM W/O SYED SHAKEELUDDIN henceforth being called as **RAHMATUNNISA BEGUM** for all purposes.
(Ro.No.11927)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



इंडियन बैंक ఇండియన్ బ్యాంక్

**విశాఖపట్నం శాఖ**

30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు / హామీదారులు: 1.** మెస్సర్స్ ఎన్‌ఎస్‌డి సిస్టర్స్ ఇంజనీరింగ్ ప్రోజెక్ట్స్, **మేనేజింగ్ పార్ట్‌నర్ : నోట్ల లలిత రాణి,** ఫ్లాట్ నెం.501, 4వ ఫ్లోర్, ఎల్‌జి ఎమరాల్డ్, జవహర్ నగర్ రోడ్డు, శ్రీహరిపురం, విశాఖపట్నం – 530026 **(ఋణగ్రహీత). 2. శ్రీమతి నోట్ల లలిత రాణి,** భర్త : నాగభూషణం, ఫ్లాట్ నెం.501, 4వ ఫ్లోర్, ఎల్‌జి ఎమరాల్డ్, జవహర్ నగర్ రోడ్డు, శ్రీహరిపురం, విశాఖపట్నం – 530026 **(మేనేజింగ్ పార్ట్‌నర్ & హామీదారు). 3. శ్రీ ఎల్లేటి సత్యనారాయణ,** తండ్రి : తమ్మయ్య, 59-7-17/2, తెలుకుల వీధి, మల్కాపురం, విశాఖపట్నం – 530011 **(పార్ట్‌నర్ & హామీదారు). 4. శ్రీమతి బర్ల నందిని,** భర్త : నవీన్ కుమార్, ఫ్లాట్ నెం.501, 4వ ఫ్లోర్, ఎల్‌జి ఎమరాల్డ్, జవహర్ నగర్ రోడ్డు, శ్రీహరిపురం, విశాఖపట్నం – 530026 **(హామీదారు & తనఖాదారు). 5. కుమారి నోట్ల శ్రావణి,** తండ్రి : నాగభూషణం, ఫ్లాట్ నెం.501, 4వ ఫ్లోర్, ఎల్‌జి ఎమరాల్డ్, జవహర్ నగర్ రోడ్డు, శ్రీహరిపురం, విశాఖపట్నం – 530026 **(హామీదారు & తనఖాదారు).** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.2,12,40,255/-** (అక్షరాల రెండు కోట్ల పన్నెండు లక్షల నలభై వేల రెండు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-03-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.19-06-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.17.06.2024** నాటికి **రూ.2,20,76,213/-** (అక్షరాల రెండు కోట్ల ఇరవై లక్షల డెబ్బై ఆరు వేల రెండు వందల పదమూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖా ఆస్తులు – షెడ్యూలు**

**ఐటమ్ నెం.1:** విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ సబ్ డిస్ట్రిక్ట్, అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, పెదగంట్యాడ మండలం, పెద గంట్యాడ గ్రామం, ఎస్.నెం.161/2, ఫ్లాట్ నెం.55,56,57 లోని 933 చ॥గ॥ల విస్తీర్ణం దక్షిణం వైపు భాగంలో 466.50 చ॥గ॥లు లేదా 390.156 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** వై. రాజ్యలక్ష్మి మరియు ఇతరులకు చెందిన ఫ్లాట్ నెం.52, 53 భాగం, **పడమర :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ఫ్లాట్ నెం.58, **ఉత్తరం :** విపిన్ వేణుగోపాల్ పిళ్ళై గారి మిగిలిన భాగం. **కొలతలు : తూర్పు:** 59.9 అ॥లు లేదా 18.26 మీ॥లు, **పడమర :** 59.9 అ॥లు లేదా 18.26 మీ॥లు, **దక్షిణం :** 70 అ॥లు లేదా 21.34 మీ॥లు, **ఉత్తరం :** 70 అ॥లు లేదా 21.34 మీ॥లు.

తేది : 19-06-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## చంద్రబాబుని కలిసిన విసనగిరి



చీపురుపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛానందజేసి చంద్రబాబునాయుడు ఆశీసులు తీసుకున్నారు.

## రాయితీపై వరి విత్తనాలు రైతులు వినియోగించుకోవాలి

దత్తిరాజేరు, జూన్ 20, ప్రభాతవార్త



ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వరివిత్త నాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి, టీడీపీ మహిళ అధ్యక్షురాలు మంగమ్మ అన్నారు. గురువారం మానాపురం రైతు భరోసా కేంద్రం వద్ద వరి విత్త నాలను రైతులకు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరైతు విత్తనాలు అందేవిధంగా అధికారులు పని చేయాలని తెలిపారు. దాసరిపేట సర్పంచ్ సత్యం, టీడీపీ నాయకులు గాడి అప్పలనాయుడు, ఉప సర్పంచ్ ఆది నారాయణ రైతులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల పట్ల ప్రేమతో మెలగాలి..



కొత్తూరు, జూన్ 20, ప్రభాతవార్త

శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మంగళపాలెం ట్రస్టు వద్ద శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి నుంచి సుమారు వెయ్యి మంది దివ్యాంగులతో యోగా అసనాల తో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొత్తవలస సి.ఐ కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగులను ప్రతి ఒక్కరూ మానవత దృక్పధంతో సేవ చేయాలని తెలిపారు. దివ్యాంగులకు టీషర్ట్స్, కేప్స్ పంపిణీ చేశారు. అంధులకు పెన్షన్, వృద్దులకు రరేషన్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్, ట్రస్టు వైస్ చైర్మన్ డాక్టర్ పణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విద్యగా పేరు మార్పుపై దళిత సంఘాలు హర్షం

గరివిడి, జూన్ 20, ప్రభాతవార్త



జగనన్న విదేశీ విద్య పథకంను డాక్టర్ అంబేద్కర్ విదేశీ విద్యగా పేరు మార్చడం పట్ల జిల్లా జై బీం ఎస్.సి, ఎస్.టి కులాల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ గౌరవం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచారని ఈ సందర్భంగా సంఘ నాయకులు సూర్యనారాయణ, గుంటుబారికి లక్ష్మణ్, ఈశ్వరరావు, అప్పన్న అన్నారు. చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.







## నాగబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపిన వబ్బిన



శృంగరపుకోట, జూన్ 20, ప్రభాతవార్త

విజయవాడలోని డిప్యూటీ సీఎం పదవి కళ్యాణ్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబును ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్య నారాయణ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ స్థితి గతులను వబ్బిన సత్యనారాయణ నాగబాబుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ భరత్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధ్యక్షులు నాయుడు



శృంగవరపుకోట, జూన్ 20, ప్రభాతవార్త

జరిగిన ఎన్నికల్లో భాగంగా దేశంలోనే పార్లమెంటు వ్యవస్థలో రెండవ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖ ఎంపిగా గెలుపొందిన భరత్‌కు ఎస.కోట నియోజకవర్గం సంబందించి ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు విశాఖలో ఎంపి భరత్ నివాసంలో గురువారం కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు ఎంపి భరత్‌ను కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎంపి భరత్ హామీ ఇచ్చారని జి.ఎస్.నాయుడు తెలిపారు. పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.







## మంత్రి కొండపల్లిని కలిసిన బీజేపీ నాయకులు



చీపురుపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ని గురువారం చీపురుపల్లి నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు మన్నెపురి శ్రీనివాసరావు, సరిది దుర్గాప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గజపతినగరం అసెంబ్లీ కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్, చీపురుపల్లి అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావులను అభినందించారు. అలాగే ప్రభుత్వ కార్యాక్రమాల్లో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.

## సెంచూరియన్‌ను సందర్శించిన కేంద్ర బృందం.. టిష్యూ కల్చర్ ప్లాంట్ సందర్శన, ప్రశంసలు

నెల్లిమర్ల, జూన్ 20, ప్రభాతవార్త



భారత శాస్త్ర సాంకేతిక బృందం ప్రతినిధులు సెంచూరియన్ విశ్వవిద్యాలయంలోని టిష్యూ కల్చర్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ బృందానికి నేతృత్వం వహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కవి కిషోర్ మాట్లాడుతూ టిష్యూ కల్చర్ వల్ల రైతులకు ఎక్కువ ప్రయోజనం ఉంటుందని అన్నారు .ఏడాదికి రెండు లక్షన అరటిమొక్కలను ఉత్పత్తి చేయడమే కాకుండా 20లక్షల మొక్కలను ఉత్పత్తి చేస్తే అటు రైతులకు ప్రయోజనంతో పాటు, ఇటు విశ్వవిద్యాలయానికి ఆదాయం సమకూరుతుందని అన్నారు.ఈ సందర్భంగా టిష్యూ కల్చర్ లో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి డీన్ డాక్టర్ పుష్పలత వివరించరు. అన్ని పద్దతులు పాటిస్తున్నారో లేదా అని ఆరా తీశారు. అనంతరం వైస్ చాన్సలర్ ప్రొపెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి బృందంతో ముచ్చటించారు. ఈ సందర్భంగా డీన్ పుష్పలత మాట్లాడుతూ డిపార్ట్‌మెంటు ఆఫ్ బయోటెక్నాలజీ నుంచి సర్టిఫికేషన్ లబించడం సెంచూరియన్‌కు గొప్ప మైలు రాయ వంటిదని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి డీన్ డాక్టర్ పుష్పలత నాయకత్వం వహించగా, అధ్యాపకులు డాక్టర్ సుమన్,డాక్టర్ అనిత, డాక్టర్ త్రివేణి, ఎంఎస్ దీప్తి, సిబ్బంది సహకరించరు. ఈ బృందంలో ప్రొఫెసర్ కవికిషోర్‌తో పాటు ఐటిఒఆర్ ప్రిన్సిపాల్ సైంటిస్టు డాక్టర్ సుజాత, న్యూడిల్లీకి చెందిన డిబిటి ఎన్‌సిఎస్ టిసిపి శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ శ్రీవాత్సవ తదతరులు ఉన్నారు.







## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి : సబ్ ఇన్‌స్పెక్టర్ పిటివి కుమార్




నెల్లిమర్ల, జూన్ 20, ప్రభాతవార్త

: విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగానికి, రవాణాకు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో (సెబ్)నెల్లిమర్ల స్టేషన్ ఇనస్పెక్టర్ పిటివి కుమార్ సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగానికి అలవాటు పడితే జీవితం నాశనమవుతుందని అన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం, కొనుగోళ్లు, అమ్మకాలు తదితర విషయాల్లో జోక్యం చేసుకుంటే చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ,అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ పిఓలు లెంక సంధ్య, ఎన్.అప్పారావు, సెబ్ సబ్ ఇనస్పెక్టట్ కె.కళ్యాణి, సిబ్బంది, పాల్గొన్నారు.




## రామతీర్థం అభివృద్ధికి కొత్త మంత్రి మండలి తోడ్పడాలి : సేవా పరిషత్ వ్యవస్థాపకుడు జ్యోతిప్రసాదు

నెల్లిమర్ల, జూన్ 20, ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణలతో పాటు మంత్రి మండలి కృషి చేయాలని రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకుడు వివిఎస్ఆర్ ప్రసాద్ (జ్యోతి ప్రసాద్) కోరారు. ఆయన గురువారం నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో నూతనంగా ఎంఎల్ఎలుగా గెలిచిన వారికి, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి,కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడులకు ఈపోస్ట్ ద్వారా శుభాకాంక్షలు పంపినట్లు తెలిపారు. నవ్యాంధ్ర భద్రాద్రి రామతీర్ధంలో శ్రీరామనవమి నడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో సీతారాముల కల్యాణోత్సవం జరిపించి రాష్ట్ర శ్రేయస్సుకు తోపడాలని ఆయన ఆకాంక్షించారు. రామతీర్థం ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని, ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ప్రసాద్ కోరారు. అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.మధు సుదర్శన్‌కుమార్ చేతుల మీదుగా ఈపోస్ట్ దృవీకరణ రసీదును అందుకున్నట్లు తెలిపారు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎవిఆర్ కృష్ణ పాల్గొన్నారని తెలిపారు.




## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొండపల్లి శ్రీనివాస్



గజపతినగరం, జూన్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్,ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి అయిన గజపతినగరం ఎంఎల్ఎ కొండపల్లి శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతిలోని తనకు కేటాయించిన బ్లాక్‌లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య రిజిష్టర్‌లో సంతకం చేసి బాద్యతలు సీ ్వకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన తండ్రి కొండపల్లి కొండలరావు, కుటుంబీకులు,ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు,జిల్లాకు చెందిన పలువురు ఎంఎల్ఎలు, అధికారులు పాల్గొన్నారు.




## మంత్రులిద్దరికి అభినందనలు

### జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి :జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, జూన్ 20, ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లా నుంచి ఎన్నికై మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఎం.ఎస్.ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాశాఖ మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా గుమ్మడి సంధ్యారాణి గురువారం బాద్యతలు స్వీకరించిన సందర్భంగా జడ్పీ చైర్మన్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. మంత్రులిద్దరూ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ తరపున మంత్రులకు సంపూర్ణ సహకారం అందిస్తామని, వారు కూడా జిల్లా ప్రజాపరిషత్ అభివృద్ధికి తమవంతు సహయ, సహకారాలు అందించాలని ఆ ప్రకటనలో కోరారు. జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పదాన నడిపించేందుకు ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రజాప్రతినిధులంతా ఐక్యంగా కృషి చేయాల్సి అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.




## నడుపూరులో పాము కాటుతో మహిళ మృతి



గుర్ల, జూన్ 20, ప్రభాతవార్త

నడుపూరు గ్రామానికి చెందిన కర్రోతు కళావతి (39) పాము కాటుతో గురువారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాల మేరకు భర్త అక్కునాయుడు ఫిర్యాదు ప్రకారం గురువారం ఉదయం గ్రామ సమీపంలో ఉన్న పొలాలలో పశువులకు గడ్డి కోయుటకు వెళ్ళి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని విష సర్పం ఆమె కుడికాలు కాటు వేసింది ఆమె గట్టిగా కేకలు వేయగా పొలం సమీపంలో ఉన్న వారి కుటుంబ సభ్యులు చూసి ఆమె భర్తకు విషయం తెలిపారు. వైద్య పరీక్షలు నిమిత్తం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతురాలు భర్త తెలిపారు. గుర్ల ఎస్.ఐ బాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీకాకుళం వార్త



# బీసీ సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి సమస్యలు

ఇచ్ఛాపురం, జూన్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత దృష్టికి ఇచ్ఛాపురం నియోజకవర్గ సమస్యలు తీసుకుని వెళ్లినట్లు రాష్ట్ర బిసి రెడ్డిక సాధికారిక సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి చెప్పారు. మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాష్ట్ర రెడ్డిక సాధికార సమితి డైరెక్టర్ పరపతి అసిరయ్యరెడ్డి, డైరెక్టర్ బసవ రాజేశ్వర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. రెడ్డిక కులానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో బడికి పోదాంపై సమావేశం

కంచిలి, జూన్ 20, ప్రభాతవార్త




కంచిలి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బడికి పోదాం అనే కార్యక్రమంపై స్థానిక ఎంపీడీఓ అధ్యక్షతన మండలంలో గల సిఆర్ఎంటిలు, విద్యా సంక్షేమ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ1, ఎంఈఓ 2, తహశీల్దార్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా బడికి పోదాం కార్యక్రమం నుద్దేశించి ఎంపీడీఓ, ఎంఈఓ 1, 2, తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడిఈడు పిల్లలను గుర్తించి సమీపంలో గల బడిలో చేర్పించే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని, అంతే గాక ప్రతి ఆవాస ప్రాంతంలో స్థానిక విద్యార్థులచే గ్రామంలో ర్యాలీలు నిర్వహించాలని, బడిఈడు గల ఏ ఒక్క విద్యార్థి బడిబయట ఉండటానికి వీలు లేదని సూచించడం జరిగింది. ప్రతి సిఆర్ఎంటి, డబ్ల్యుఈఏలు ఆదేశాలను తూచా తప్పక పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ నీరజ, ఎంఈఓ1 ఎస్.శివరాంప్రసాద్, ఎంఈఓ 2 కె.చిట్టిబాబు, తహశీల్దార్ ఎం.వి.కె.ఎస్. రవి, మండలంలో గల సిఆర్ఎంటిలు, వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ అసోసియేట్స్ పాల్గొన్నారు.

# 3,4,5 తరగతులు ఈ పాఠశాలల్లోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలి

కోటబొమ్మాళి, జూన్ 20, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల ఎంపీపీ పాఠశాలలో గతంలో వలే 3, 4, 5 తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్‌కు గురువారం కోరారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి పాఠశాలకు వచ్చిన రమేష్‌కు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. గతంలో ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు తరగతులు నిర్వహించేవారమని, గత ప్రభుత్వం జీఓ నెంబర్ 117 ద్వారా మా పాఠశాలలో చదువుతున్న 3, 4, 5 తరగతుల విద్యార్థులకు జిల్లా పరిషత్ పాఠశాలకు పంపించి అందులో విలీనం చేయడం జరిగిందని దీంతో విద్యార్థుల ఇళ్లు జిల్లా పరిషత్ పాఠశాలకు దూరంగా ఉండడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లినప్పుడు నిత్యం రద్దీగా ఉండే మెయిన్‌రోడ్డు దాటి వెళ్లాల్సి వస్తోందని, దీంతో రోడ్డు దాటినప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆ పాఠశాల ఉపాధ్యాయులు రమేష్‌కు వివరించారు. ఈ విషయం రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకు వెళ్లి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు. అంతకు ముందు విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పుస్తకాలు, స్కూల్ బ్యాగులను రమేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంగి రమణ, మజ్జి కృష్ణారావు, తంగుడు సునీల్, ఎన్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

సంతబొమ్మాళి, జూన్ 20, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ మేరకు సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. దాసురాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భీమారావు, మాజీ సర ్పంచ్ కొర్లయ్య, నూకయ్య, వార్డు మెంబర్ బాలరాజు, చైర్మన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో రైతులకు విత్తనాలు పంపిణీ

సంతబొమ్మాళి, జూన్ 20, ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి రైతు భరోసా కేంద్రం వద్ద రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న వరి విత్తనాలను గురువారం రైతులకు అందించారు. గ్రామ పంచాయతీ తెదేపా నేతల ఆధ్వర్యంలో రైతులకు ఈ విత్తనాలు పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కూచెట్టి కాంతారావు, పంచాయతీ తెదేపా అధ్యక్షులు చల్ల జగ్గారావు, అల్లు రమేష్, శిమ్మ వైకుంఠరావు ఆధ్వర్యంలో విత్తనాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న వరి విత్తనాలు ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంపిణీ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది రైతులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారులపై వీధి కుక్కలు దాడి... పలువురు చిన్నారులకు గాయాలు

రాజాం, జూన్ 20, ప్రభాతవార్త



రాజాం పట్టణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. బయటికి వెళ్లాలంటేనే వృద్ధులు, బడిఈడు పిల్లలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బయటకి రావాల్సి వస్తుంది. గురువారం స్థానిక కాలేపువీధిలో ఆడుకుంటున్న చిన్నారులపై వీధికుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో పలువురు గాయాలపాలయ్యారు. నిత్యం ఇదే పరిస్థితి నెలకొంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల నివారణకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత : సివిల్ కోర్టు జడ్జి ప్రసన్న లత

సంతబొమ్మాళి, జూన్ 20, ప్రభాతవార్త



వాతావరణంలో కాలుష్యం జరగకుండా పర్యావరణం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కోటబొమ్మాళి జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత అన్నారు. సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జడ్జి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. వాతావరణం కాలుష్యం జరగకుండా ప్రతి ఒక్కరు తమ వంతుగా పాటుపడాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉండవచ్చుని అన్నారు. మండల న్యాయసంఘం ద్వారా ఉచిత న్యాయ సలహాలు అందిస్తామని అన్నారు. అంతకు ముందు బోరుభద్రలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జడ్జి ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రటరీ చింతాడ చిన్నారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో జేమ్స్ ఆసుపత్రి వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఎల్.సంధ్యారాణి, పి.స్వాతి, న్యాయవాదులు సంఘ అధ్యక్షుడు ఎల్.శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి, స్థానిక సర్పంచ్ బి.లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా కేంద్రాలకు పూర్వపు వైభవం తీసుకురావాలి

## మంత్రి అచ్చెన్నాయుడును కోరిన నిర్వాహకులు

కోటబొమ్మాళి, జూన్ 20, ప్రభాతవార్త



గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వల్ల మీ సేవా కేంద్రాలకు పనులు లేకుండా పోయాయని, దీంతో మేము రోడ్డున పడ్డామని మళ్లీ మీ సేవా కేంద్రాలకు పూర్వపు వైభవం తీసుకు రావాలని గురువారం రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో మండల మీసేవా నిర్వాహకులు కలిసి తమ సమస్యలు వివరించారు. టీడీపీ హయాంలో మీ సేవా కేంద్రాలను ఏర్పాటుచేసి పలు ప్రభుత్వ సేవలు ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు అందించి అటు ప్రజలకు, ఇటు మీసేవా నిర్వాహకులకు మేలు జరిగిందని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థ తీసుకు వచ్చి మీసేవా కేంద్రాలను నిర్వీర్యం చేసి అటు సచివాలయం ద్వారా ప్రజలకు సేవలు అందించలేక ఇటు మా బ్రతుకులు రోడ్డున పడేశారని మంత్రి వద్ద విన్నవించుకున్నారు. తమ ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకుని మీసేవా కేంద్రాలకు పూర్వపు వైభవం తీసుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాజశేఖర్, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.










# ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

కోటబొమ్మాళి, జూన్ 20, ప్రభాతవార్త




మండలంలో గల హరిశ్చంద్రపురం గ్రామంలో శ్రీకోదండరామాలయం 5వ వార్షిక మహోత్సవం సందర్భంగా గురువారం శ్రీకోదండరామ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పూజారి సత్యనారాయణ, గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సుమారు 20 జంటలతో సీతారాముల వారి కళ్యాణం ఘనంగా జరిపించారు. 5వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 5 గంటలకు స్వామి వార్లకు పంచామృత అభిషేకం, అర్చనలు, భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు సుమారు 5వేల మంది భక్తులకు నారాయణసేవ (అన్నప్రసాదం) ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు గ్రామ ప్రజలు, భక్తుల ప్రవాహం మధ్య డప్పులు, మేళతాళాలతో గ్రామంలో వీధివీధిన స్వాముల వారికి తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుంచి 10 గంటల వరకు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన భజన బృందాలచే చేసిన భజన కార్యక్రమం భక్తులకు ఆకట్టుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశారు.

# దళిత మహిళలపై దాడి

సంతబొమ్మాళి, జూన్ 20, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నరసాపురం పంచాయతీ పరిధిలో మూల నరసాపురం గ్రామానికి చెందిన దళిత మహిళలపై దాడి చేసిన సంఘటన గురువారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దళిత మహిళ ఎడ్ల ఈశ్వరి గురువారం ఉదయం కిరాణా షాప్‌కు వెళ్లగా అదే గ్రామానికి చెందిన ఆవాల సంతు, ఆవాల గోపి ఇచ్ఛాపురం ఆనంద రావు, చిన్ని శ్రీను, బి.మహాలక్ష్మి, బి.సుబ్బారావులు కలిసి కులం పేరుతో దూషించి దాడి చేశారు. ఆ దాడిని అడ్డుకోవడానికి వచ్చిన మరో దళిత మహిళ జామి భారతిపై బండరాయితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వీరికి కోటబొమ్మాళి సామాజిక ఆసుపత్రిలో చికిత్స అందజేశారు. ఈ సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంతబొమ్మాళి పోలీసులు తెలిపారు. దళితులు మాపై దాడిచేశారంటూ మహాలక్ష్మి తదితరులు రిటర్న్ కంప్లైంట్‌ను సంతబొమ్మాళి పోలీసులకు అందజేశారు. ఇరు వర్గాల ఫిర్యాదుపై దర్యాప్తు చేసి చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు.










# చిన్నతరహా వ్యవహారాలశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కొండపల్లి

విజయనగరం, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర చిన్న, మధ్య సూక్ష్మ పరిశ్రమల, సెర్ప్, ఎన్నారై సంబంధాలశాఖ మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్ రాష్ట్ర సచివాలంలోని ఐదవ భవనంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. కుటుంబ సమేతంగా సచివాలయం చేరుకున్న మంత్రి వేద పండితులు ఆశీర్వదనాల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు చేపట్టి తొలుత శాఖపరమైన ఫైల్స్‌పై సంతకాలు చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో తనకు ఇచ్చిన బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో నిర్వమిస్తానని మంత్రి అన్నారు. ఇరవై ఆదర్శ మండలాలకు పది లక్షల రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేస్తూ, ఎస్.సి, ఎస్.టి ఎస్‌హెచ్‌జిలకు అందుబాటులో ఉన్న నిధులతో రూ.250 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ రెండు ఫైల్స్‌పై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తొలి సంతకాలు చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ శశి భూషణకుమార్, పరిశ్రమశాఖ కార్యదర్శి డాక్టర్ ఎస్.యువరాజ్, విజయనగరం ఎ.ంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితిగజపతిరాజు ఎమ్మెల్సీ వర్మ, సంబందిత అధికారులు, ఉద్యోగులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.





# సూపర్-8లో ఇంగ్లండ్ విక్టరీ







### 8 వికెట్ల తేడాతో ఘన విజయం

### టి 20లో ఆతిథ్య విండీస్‌కు గట్టి షాక్

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 సూపర్-8 స్టేజ్ 2లో తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయంతో శుభారంభం చేసింది. ఆతిథ్య వెస్టిండీస్‌ను కోలుకోలేని దెబ్బతీసింది. విండీస్ నిర్దేశించిన 181 పరుగుల భారీ లక్ష్యాన్ని 2 వికెట్లు కోల్పోయి 17.3 ఓవర్లలోనే ఊదిపారేసిన ఇంగ్లండ్ జట్టు గ్రాండ్ విక్టరీ కొట్టింది. సెయింట్ లూసియా వేదికగా వెస్టిండీస్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ సూపర్-8లో తొలి విజయాన్ని నమోదు చేసింది. 181 పరుగుల భారీ లక్ష్య ఛేదనను డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ ఘనంగా ఆరంభించింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ ఆరంభం నుండే బౌండరీలతో విరుచుకుపడ్డాడు.

మరోవైపు బట్లర్ భారీ షాట్లకు పోకుండా కాసేపు సాల్ట్‌కు సహకారం అందించాడు. 7.4 ఓవర్ల వద్ద బట్లర్ ఎల్‌బీడబ్ల్యూగా ఔటయ్యాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 67 పరుగులు జోడించారు. సాల్ట్ 47 బంతుల్లో 87 పరుగులు, 7 ఫోర్లు, 5 సిక్స్‌లతో ధనాధనమనిపించాడు. అలాగే జాని బెయిర్ స్టో 26 బంతుల్లో 48 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో నాటౌట్‌గా మెరుపు ఇన్నింగ్స్‌తో అదరగొట్టారు. బట్లర్ 22 బంతుల్లో 25 పరుగులు, 2 ఫోర్లు చేశాడు. ఇక వన్‌డౌన్‌లో వచ్చిన మొయిన్ అలీ 10 బంతుల్లో 13 పరుగులు, 2 ఫోర్లు కొట్టి ఫర్వాలేదనిపించినా, విండీస్ బౌలర్ చేతిలో అతడు పెవిలియన్ చేరాడు. అప్పటికి ఇంగ్లండ్ 10.1 ఓవర్లకు 84/2తో ఉంది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన బెయిర్ స్టో, సాల్ట్‌తో కలిసి స్కోరు బోర్డునుపరుగులు పెట్టించాడు బెయిర్ స్టో, సాల్ట్‌కు సహకారం అందిస్తూ బౌండరీల మోత మోగించాడు. అటు 16 ఓవర్లలో సాల్ట్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. రోమిరాయో షెపర్డ్ వేసిన ఆ ఓవర్లో సాల్ 4, 6, 4, 6, 6, 4 తో 30 పరుగులు పిండుకున్నాడు. దీంతో సమీకరణం 24 బంతుల్లో 10 పరుగులుగా మారింది. ఒక్క ఓవర్‌తోనే మ్యాచ్ స్వరూపం మారిపోయింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్, రస్సెల్ చెరో ఒక వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. జాన్సన్ ఛార్లెస్ 34 బంతుల్లో 38 పరుగులు. 4 ఫోర్లు, 1 సిక్స్, రోవ్‌మాన్ పావెల్ 17 బంతుల్లో 36 పరుగులు, 5 సిక్స్‌లు, నిక్లోస్ పూరన్ 32 బంతుల్లో 36 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్, బ్రాండన్ కింగ్ 13 బంతుల్లో 23 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, షర్ఫెన్ రూథర్‌ఫర్డ్ 15 బంతుల్లో 28 పరుగులు, 1 ఫోర్లు, 2 సిక్సులు చేసి రాణించడంతో 4 వికెట్ల నష్టానికి 20 ఓవర్లలో 180 పరుగులు చేసింది. అయితే విండీస్‌కు దక్కిన ఆరంభం చూస్తే, స్కోర్ 200 దాటేలా కనిపించింది. విండీస్ 10 ఓవర్లకు 82/0తో పటిష్టంగా నిలిచింది. కానీ ఆ తర్వాత ఇంగ్లండ్ పుంజుకుంది. కట్టుదిట్టంగా బంతులేస్తూ విండీస్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, మొయిన్ అలీ, లియామ్ లివింగ్ స్టోన్ తలో వికెట్ దక్కించుకున్నారు.



# భారత్ టెస్ట్ సిరీస్, టి20లు ఖరారు

### మూడు దేశాలతో మ్యాచ్‌లు

### అక్టోబరు 12న హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో ఢీ

### టీమిండియా హోమ్ సీజన్ షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** వివిధ దేశాలతో స్వదేశంలో టీమిండియా ఆడే మ్యాచ్‌లు ఖరారయ్యాయి. ప్రస్తుత 2024-25 సంవత్సరానికి సంబంధించి టీమిండియా స్వదేశంలో 3 దేశాలతో మ్యాచ్‌లు ఆడనుంది. వీటిల్లో బంగ్లాదేశ్‌తో అక్టోబరు 12న మూడో టీ 20 హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. ఈ మేరకు వీటికి సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు గురువారం విడుదల చేసింది. ఈ అంతర్జాతీయ హోమ్ సీజన్ ఈ ఏడాది సెప్టెంబరు నుండి ప్రారంభం కానుంది. ఈ సీజనులో బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లతో టీమిండియా తలపడనుంది. బంగ్లాదేశ్‌తో 2 టెస్టులు, 3 టీ 20లు ఆడనుంది.

తొలి టెస్టు సెప్టెంబరు 19 నుండి 23 వరకూ చెన్నైలో, రెండో టెస్టు 27వ తేదీ నుండి అక్టోబరు 1వ తేదీ వరకూ కాన్పుర్‌లో, తొలి టీ 20 అక్టోబరు 6న ధర్మశాలలో, రెంటో టీ 20 9న ఢిల్లీలో, మూడో టీ 20 అక్టోబరు 12వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్నాయి. అలాగే న్యూజిలాండ్ సిరీస్ కింద 3 టెస్టులు జరుగుతాయి. తొలి టెస్టు అక్టోబరు 16 నుండి 20 వరకూ బెంగుళూరులో, రెండో టెస్టు 24 నుండి 28 వరకూ పుణెలో, మూడో టెస్టు నవంబరు 1వ తేదీ నుండి 5వ తేదీ వరకూ ముంబయిలో నిర్వహిస్తారు. ఇక ఇంగ్లండ్ సిరీస్‌లో భాగంగా 5 టీ 20లు, 3 వన్డేలు జరగనున్నాయి. తొలి టీ20 2025 జనవరి 22న చెన్నైలో, రెండో టీ 20 25న కోల్‌కతాలో, మూడో టీ 20 28న రాజ్‌కోట్‌లో, నాలుగో టీ 20 31న పుణెలో, ఐదో టీ 20 ఫిబ్రవరి 2న ముంబయిలో జరుగుతాయి. ఇక తొలి వన్డే ఫిబ్రరి 6న నాగపూర్‌లో, రెండో వన్డే 9న కటక్‌లో, మూడో వన్డే 12న అహ్మదాబాద్‌లో జరుగనున్నాయి. ఈ షెడ్యూల్‌లో అన్ని టెస్ట్ మ్యాచ్‌లు ఉదయం 9.30 గంటలకు, వన్డేలు మధ్యాహ్నం 1.30 గంటలకు, టీ 20లు రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయి.

# యూరో కప్‌లో రోనాల్డో తొలి విజయం

**ఢిల్లీ:** యూరో కప్-2024లో ఉత్కంఠ భరింతగా సాగిన మ్యాచ్‌లో దిగ్గజ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రోనాల్డో జట్టు బోణీ కొట్టింది. గ్రూప్-ఎఫ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ జట్టు చెక్ రిపబ్లిక్‌పై 2-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. అద్యాంతం ఆసక్తికరంగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలి అర్ధ భాగంలో ఇరు జట్లు ఒక్క గోల్ కూడా



సాదించలేదు. ద్వితీయార్థంలో తొలుత చెక్ రిపబ్లిక్‌కు చెందిన లుకాస్ ప్రొవోద్ 62 నిముషాలు, ఆ తర్వాత పోర్చుగల్‌కు చెందిన రాబిన్ హ్రైనాక్ 69 నిముషాల సమయంలో గోల్స్ చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. అయితే నిర్ణీత సమయం ముగిశాక 92వ నిముషంలో ఫ్రాన్సిస్కో అద్భుతమైన గోల్ చేయడంతో పోర్చుగల్ 2-1 తేడాతో విజయం సాధించింది. కాగా చెక్ రిపబ్లిక్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగడం ద్వారా పోర్చుగల్ స్టార్ ఆటగాడు క్రిస్టియానో రోనాల్డో చరిత్ర సృష్టించాడు. రోనాల్డో ఆరు యూరో కప్‌లు ఆడిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. రోనాల్డో 2004, 2008, 2012, 2016, 2020, 2024 ఎడిషన్లలో పాల్గొన్నాడు. రోనాల్డో తర్వాత క్రొయేషియా ఆటగాడు లూకా మోడ్రిక్, పోర్చుగల్ ఆటగాడు పెపె అత్యధికంగా ఐదు యూరో కప్‌లు ఆడాడు.



# స్విమ్మింగ్ రేస్‌లో స్మిత్ ప్రపంచ రికార్డు

**ఢిల్లీ:** అమెరిక్ స్విమ్మర్ రేగన్ స్మిత్ ప్రపంచ రికార్డు సృష్టించింది. యూఎస్ ఒలింపిక్స్ ట్రయల్స్‌లో భాగంగా జరిగిన ఈవెంట్‌లో 22 ఏండ్ల మహిళా స్విమ్మర్ రేగన్ 57.13 సెకన్లలోనే గమ్యాన్ని చేరుకుంది. తద్వారా ఏడాది క్రితం ఆస్ట్రేలియా స్విమ్మర్ కైలీ మెక్‌కియోన్ నెలకొల్పిన 57.33 సెకన్ల ప్రపంచ రికార్డు కనుమరుగైంది.

# జింబాబ్వే టూర్‌కు యువ ఆటగాళ్లు



**ఢిల్లీ:** త్వరలో జరగబోయే జింబాబ్వే టూర్‌కు టీమిండియా జట్టులో యువ ఆటగాళ్లకు స్థానం కల్పించింది. వీరిలో అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, మయాంక్ యాదవ్, హర్షిత్ రాణా, నితీష్‌రెడ్డి, విజయ్‌కుమార్ వైషాక్, యశ్ దయాల్, వెంకటేశ్ అయ్యర్ ఈ జట్టులో ఉన్నారు.

ఈ జింబాబ్వే టూర్‌లో భాగంగా భారత్ మొత్తం 5 టీ 20 మ్యాచ్‌లు ఆడుతుంది. జూలై 6వ తేదీ నుండి 14వ తేదీ వరకూ ఈ సిరీస్ జరుగుతుంది. మొత్తం 5 టీ20లు హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో నిర్వహించనున్నారు.

ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ లేదా రాహుల్‌లో ఒకరు కెప్టెన్సీ చేసే అవకాశం ఉంది. 8 ఏళ్ల తర్వాత జింబాబ్వేలో భారత్ పర్యటించడం ఇదే తొలిసారి. చివరి సారిగా 2016లో సిరీస్ ఆడింది. ఇందులో భారత్ 2-0 తేడాతో సిరీస్‌ను గెలిచింది. ప్రస్తుతం జరుగుతున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత టీమిండియాలోని సీనియర్ ప్లేయర్లు విశ్రాంతి తీసుకోనున్న నేపథ్యంలో జింబాబ్వేతో జరిగే మ్యాచ్‌లో ఈ యూత్‌తో కూడిన టీమిండియా పాల్గొననుంది. వీరంతా ఇటీవల జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో అదరగొట్టారు.

దీంతో ఈ యువ క్రికెటర్లకు సెలక్టర్లు జాతీయ జట్టులో స్థానం కల్పిస్తున్నారు. కాగా టీమిండియా ప్రస్తుతం టీ 20 వరల్డ్ కప్ ఆడుతూ బిజీగా ఉంది. ఈ మెగా లీగ్ తర్వాత భారత్ క్రికెట్ జట్టు జింబాబ్వేలో అడుగు పెట్టనుంది.

# సుజ్లాన్ షేరు అప్పర్ సర్క్యూట్‌లో లాక్..

**ముంబై, జూన్ 20:** రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో చాలా మంది ఇన్వెస్టర్ల ప్రియమైన స్టాక్ సుజ్లాన్. చాలా కాలంగా ఈ కంపెనీ షేర్లలో ర్యాలీ కొనసాగుతోంది. తాజాగా గురువారం కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌కి చేయడం మరోసారి మార్కెట్లో అందరి దృష్టి కంపెనీ షేర్లపై పడింది. కొంత కాలం తర్వాత కంపెనీ షేరు ధర రూ.50 మార్క్‌ను అధిగమించింది. ఈ పెరుగుదలలో కంపెనీ మార్కెట్ విలువ రూ.70వేల కోట్లకు చేరుకుంది. 2024 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు స్టాక్ దాదాపు 35శాతం పెరుగుదలను నమోదు చేసింది. అలాగే గత నెలలో స్టాక్ తన ఇన్వెస్టర్లకు 18శాతం రాబడిని అందించింది. మేలో మ్యూచువల్ ఫండ్ సంస్థలు సుజ్లాన్ కంపెనీకి చెందిన కోటి కంటే ఎక్కువ ఈక్విటీ షేర్లను కొనుగోలు చేశాయి. ఆసక్తికరంగా స్టాక్ పెట్టుబడిదారులకు రెండంకెల రాబడిని అందించింది. మే




2024 నాటికి కంపెనీలో మ్యూచువల్ ఫండ్స్ రూ.2,172 కోట్ల విలువైన కంపెనీలో వాటాను కలిగఇవ ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీని పెంచడానికి కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలతో దలాల్ స్ట్రీట్‌లోని హాట్ ఇన్వెస్ట్‌మెంట్ థీమ్‌లలో పునరుత్పాదక ఇంధన కంపెనీలు ఆకర్షణీయంగా మారాయి. 2030 నాటికి 500 జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని సాధించాలనే ప్రభుత్వ లక్ష్యం ఈ పరిశ్రమ పట్ల మార్కెట్‌ను సానుకూలంగా మార్చింది. భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగం రూ.20.8 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనుందని కొన్ని నివేదికలు తెలిపాయి.

సుజ్లాన్ ఎనర్జీ షేర్లు ఇంట్రాడేలో 5శాతం అప్పర్ సర్క్యూట్ ధర రూ.51.34కి చేరి లాక్ అయ్యాయి.

# ప్రధాని మోడీ 3.0 బడ్జెట్ ప్లాన్!

**న్యూఢిల్లీ, జూన్ 20:** ఇటీవల కేంద్రంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వం 2024-25 బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఇప్పుడు ప్రజలందరి దృష్టి త్వరలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్ మీదనే ఉన్నాయి. కాబట్టి త్వరలో నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 2024-25 బడ్జెట్ పేద ప్రజలకు, వేతన జీవులకు ఊరట కల్పించనున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. సంవత్సరానికి రూ.15 లక్షల నుంచి రూ.17 లక్షల మధ్య సంపాదించే వ్యక్తులకు ఆదాయ పన్ను రేట్లను తగ్గించనున్నట్లు సమాచారం. మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించడానికి కేంద్రం ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. కొత్త పన్ను విధానంలో రూ.3 లక్షల వరకు ఎలాంటి టాక్స్ ఉండదని తెలుస్తోంది. రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు 5 శాతం పన్ను ఉంటుందని తెలిసింది. అయితే ఈ పన్ను మినహాయింపు రూ.5 లక్షల వరకు ఉంటే



బాగుంటుందని, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వచ్చే నెలలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. రాబోయే బడ్జెట్ మోడీ 3.0 ప్రభుత్వ ఆర్థిక ఎజెండాను వివరిస్తుంది. సంకీర్ణ ప్రభుత్వ కట్టుబాట్లకు తగిన విధంగా వనరులను పొందుతూనే సీతారామన్ ద్రవ్యోల్బణం పెరగకుండా వృద్ధిని ప్రేరేపించాల్సిన అవసరం ఉంది. ఈ ఎజెండా భారతదేశాన్ని 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడం, 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ సవాళ్లను పరిష్కరించడం, ఉద్యోగాల కల్పన, మూలధన వ్యయాలను నిలబెట్టుకోవడం, ఆర్థిక ఏకీకరణను కొనసాగించడానికి ఆదాయ వృద్ధిని పెంచడం రాబోయే బడ్జెట్‌లో కీలక అంశాలుగా ఉన్నాయి. మొత్తం మీద ఓ వైపు ప్రజలకు అనుకూలమైన విధి విధానాలను రూపొందించడమే కాకుండా, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా అడుగులు వేయనున్నారు.

# ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు సెబి గ్రీన్ సిగ్నల్..




**న్యూఢిల్లీ, జూన్ 20:** విద్యుత్తు ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు సెబి ఆమోదం తెలిపింది. డిసెంబర్‌లో ఈ కంపెనీ పబ్లిక్ ఇష్యూ కోసం ప్రాథమిక పత్రాలు సమర్పించింది. సెబి నుంచి ఐపిఒ కోసం అనుమతి పొందిన తొలి ఈవీ స్టార్టప్ ఇదే కావడం విశేషం. ఐపిఒ ద్వారా మొత్తం రూ.7,250 కోట్లు సమీకరించాలని ఓలా ఎలక్ట్రిక్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. కొత్త షేర్ల జారీ ద్వారా రూ.5,500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద 9,52 కోట్ల షేర్లను విక్రయించనుంది. ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను, సంస్థ ప్రారంభంలో పెట్టుబడులు పెటివ్టన ఆల్ఫావేవ్, ఆల్పైన్, మ్యాట్రిక్‌నస 47.89 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించను న్నారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, పరిశోధన-అభివృద్ధి సహా కంపెనీ విస్తరణ, సాధారణ కార్పొరేట్ అవసరాలకు

# ఏఐ కంపెనీని స్థాపించిన చాట్‌జిపిటి కోఫౌండర్

**న్యూఢిల్లీ, జూన్ 20:** ఓపెన్‌ఏఐ ఆధ్వర్యంలోని చాట్‌జిపిటి సహ వ్యవస్థాపకుడు, మాజీ చీఫ్ సైంటిస్ట్ ఇల్యూ సబ్‌స్కేవర్ కొత్త ఏఐ కంపెనీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'జనరేటివ్ ఏఐకు భవిష్యత్తులో భారీ డిమాండ్ ఉంటుంది. కొన్ని పెద్ద కంపెనీలే ఈ రంగంలో ఆధిపత్యం చలాయిస్తున్నాయి. నేను స్థాపించిన కొత్త కంపెనీ 'సేఫ్ సూపర్ ఇంటెలిజెన్స్' సురక్షితమైన ఏఐ వాతావరణాన్ని సృష్టిస్తుంది. అమెరికాలోని పాలో ఆల్టో, టెల్ అవీవ్‌ల్లో సంస్థ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. మా వ్యాపారనమూనా సేఫ్టీ, సెక్యూరిటీ, పురోగతి వంటి కీలక అంశాలపై ఆధారపడుతుంది' అన్నారు. గత యేడాది నవంబర్‌లో ఓపెన్‌ఏఐ సిఇఒ సామ్ ఆల్ట్‌మాన్‌తో పాటు సట్స్‌కేవర్‌ను కూడా ఉద్యోగం నుంచి తొలగించారు. సామ్ ను తొలగిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత ఆయన మైక్రోసాఫ్ట్‌తో చర్చలు జరిపారు. కానీ నాటకీయ పరిణామాల తర్వాత తిరిగి ఓపెన్‌ఏఐలోని కొనసాగుతున్నట్లు ప్రకటనలు వెలువడ్డాయి. కానీ సామ్‌తో పాటు ఉద్యోగం నుంచి తొలగించబడిన సట్స్‌కేవర్‌ను తిరిగి బోర్డులో చేర్చుకోలేదు. దాంతో ఆయన కొత్త కంపెనీ పనులు ప్రారంభించారు. ఇటీవల అందుకు సంబంధించిన ప్రకటన చేశారు. సట్‌స్కేవర్‌తో పాటు మాజీ ఓపెన్‌ఏఐ సైంటిస్ట్ డేనియల్ లెవీ, 'క్యూ' కంపెనీ సహ వ్యవస్థాపకుడు, ఆపిల్‌లో మాజీ ఏఐ లీడ్‌గా వ్యవహరించిన డేనియల్ గ్రాస్ సేఫ్ సూపర్ ఇంటెలిజెన్స్ కో-ఫౌండర్‌లుగా చేరారు.



# లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జూన్ 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల పరుగు కొనసాగుతోంది. తీవ్ర ఒడుదుడుకులు ఉన్నప్పటికీ వరుసగా ఆరో రోజూ సెన్సెక్స్ లాభాలను దక్కించుకుంది. క్రితం సెషన్‌లో గరిష్టాల నుంచి వెనక్కి వచ్చిన నిఫ్టీ గురువారం మళ్లీ పుంజుకుంది. ఉదయం సూచీలు ఉత్సాహంగానే ప్రారంభమైనప్పటికీ, దేశీయంగా, అంతర్జాతీయంగా మార్కెట్‌పై ప్రభావం చూపే పరిమాణాలు పెద్దగా లేకపోవడంతో ఆ తర్వాత ట్రేడింగ్‌ను స్తబ్దుగా సాగించాయి. చివరికి సెన్సెక్స్ 141.34 పాయింట్లు పెరిగి 77,478.93 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51 పాయింట్లు పెరిగి 23,567 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.64 వద్ద ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, ఆటోమొబైల్, ఫార్మా రంగాల్లో అమ్మకాలు జరగ్గా, మెటల్, కేపిటల్ గూడ్స్, రియాల్టీ, చమురు రంగ షేర్లలో కొనుగోళ్లు జరిగాయి. నిఫ్టీలో గ్రాసిమ్‌ఇండియా, హిండాల్కో, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, భారత్ పెట్రోలియం వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హీరోమోటార్స్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# వాణిజ్యం

## ఆటోమొబైల్ పరిశ్రమ రూ.10.22 లక్షల కోట్లు

**ముంబై, జూన్ 20:** ఆర్థిక సంవత్సరం 2024లో భారత ఆటోమొబైల్ పరిశ్రమ 19శాతం వృద్ధి చెంది రూ.10.22 లక్షల కోట్లకు చేరుకుందని ఒక నివేదిక తెలిపింది. కన్సల్టింగ్ సంస్థ ప్రైమస్ పార్ట్‌నర్స్ డేటా ప్రకారం, యువి (యుటిలిటీ), ఎస్‌యువి (స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్) సెగ్మెంట్‌లో బలమైన వృద్ధి కారణంగా ఎఫ్‌వై 24లో వాహన పరిశ్రమ ఆదాయం పెరిగింది. ఈ రెండు విభాగాల్లో గత యేడాదితో పోలిస్తే వాల్యూమ్ 23శాతం, ధర 16 శాతం పెరగ్గా, మొత్తం విలువ 39శాతం పెరిగిందని నివేదిక పేర్కొంది. చాలా మంది వినియోగదారుల హైబ్రిడ్, ఆటోమేటిక్‌కు మారడం, సన్‌రూఫ్‌కు ఆదరణ, ఎలక్ట్రిక్ వాహనాలకు మారడం వల్ల ఈ సెగ్మెంట్‌లో ధర పెరిగింది. యువి, ఎస్‌యువి విభాగాలు చాలా మంది భారతీయ వినియోగదారులకు మొదటి ప్రాధాన్య ఎంపికగా మారుతున్నాయి.



ఇవే సెగ్మెంట్లలో అధిక, ఖరీదైన మోడళ్లను కూడా ఇష్టపడుతున్నారు. దీంతో డిమాండ్ మేరకు వాహనాల సగటు ధర పెరుగుతోందని నివేదిక పేర్కొంది. మరోవైపు ప్యాసింజర్ వెహికల్ విభాగంలో స్వల్పంగా ధర పెరుగుదల కారణంగా పరిమాణంలో 9శాతం క్షీణత కనిపించింది. ఫలితంగా మొత్తం విలువలో 4శాతం తగ్గింది. నివేదిక ప్రకారం, ద్విచక్ర వాహనాల విభాగంలో, భారతదేశం పరిమాణంలో 10శాతం, విలువలో 13శాతం పెరిగింది. త్రీ వీలర్ సెగ్మెంట్ పరిమాణంలో 16శాతం, విలువలో 24శాతం పెరిగింది. వాణిజ్య వాహనాల విభాగం పరిమాణంలో 3శాతం, విలువలో 7శాతం పెరిగింది. రిజిస్టర్డ్ వాహనాల విషయంలో చైనా, అమెరికా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉండగా, విలువ పరంగా జపాన్, జర్మనీ వంటి దేశాల కంటే వెనుకబడి ఉందని నివేదిక పేర్కొంది. అలాగే అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో వాహనాల సగటు ధర ఎక్కువగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.